వాసవి
సాహిత్యంపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ
: fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
8-3-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 35 పేజీలు: 10+4 వెల: 6.50

కర్ణాటక సినీరంగానికి పరిశ్రమ హోదా 5లో

అమెరికాలోని 4 రాష్ట్రాల్లో తుపాను విలయం

ప్రైవేటు వర్సిటీల చట్ట సవరణ

# బిల్లుకు గ్రీన్ సిగ్నల్


శుక్రవారం జరిగిన మంత్రి మండలి సమావేశంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ఇక పౌరసేవలు

రాజమండ్రి అగ్రి కాలేజికి ఉచితంగా భూమి కేటాయింపు

కుప్పం నియోజకవర్గంలో డిజిటల్ హెల్త్‌నెర్వ్ సెంటర్

మంత్రి మండలి నిర్ణయాలు

**విజయవాడ, మార్చి 7 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశంజరిగింది. సచివాలయంలో జరిగిన ఈ మంత్రివర్గ భేటీకి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, ఇతర శాఖల మంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. కీలక బిల్లులు, ప్రతిపాదనల గురించి ఈ కేబినెట్ భేటీలో చర్చించారు. అజెండాలోని 14అంశాలకు ఆమోదముద్ర వేసింది. మంత్రివర్గ సమావేశం ముఖ్యంగా పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ది శాఖలో డీపీవోలకు నేరుగా రిపోర్టు చేసేలా కేడర్‌లో మార్పు చేర్పుల నిర్ణయానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. కేడర్ రేషనలైజేషన్ పై ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించింది. పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ పౌరసేవలు నేరుగా ప్రజలకు అందేలా చూసేలా కేడర్‌లో మార్పు చేర్పులకు నిర్ణయం తీసు కున్నారు. డీపీవోలు నేరుగా రిపోర్టు చేసేలా కేడర్ లో మార్పులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పౌర సేవలు నేరుగా ప్రజలకు అందేలా చూసేలా కేడర్ లో మార్పులకు నిర్ణయించారు. ప్రైవేటు వర్సిటీల చట్టసవరణ బిల్లుపై ఉన్నత విద్యాశాఖ ప్రతిపాదనలకూ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కుప్పం నియోజకవర్గంలో డిజిటల్ నెర్వ్ సెంటర్ ఏర్పాటు ప్రతిపాదనలను ఆమోదించింది. 372 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు వైద్యారోగ్యశాఖ ప్రతిపాదనకు అనుమతిచ్చింది. సీతంపేటలో ఎంఎస్‌ఎంఈ పార్కుకు ఉచిత భూకేటాయింపునకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. రాజమండ్రిలో వ్యవసాయ కళాశాలకు ఉచిత భూకేటాయింపు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. రాజమండ్రి పాత రైల్వే హ్యావలాక్ బ్రిడ్జి అభివృద్ధికి 116 ఎకరాల కేటాయించేందుకు నిర్ణయించింది. మద్యం దుకాణాల్లో సొండి కులాలకు 4 షాపుల కేటాయింపునకు ఆమోదం తెలిపింది. 2024-29టూరిజం ల్యాండ్ అలాట్ మెంట్ పాలసీ ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నలిచ్చింది.ఏపీ ప్రైవేటు యూనివర్సిటీల చట్ట >>2


మంత్రులు నారా లోకేష్,గొట్టిపాటి రవికుమార్‌ల సమక్షంలో టాటా పవర్ రెన్యువబుల్ ఎనర్జీ లిమిటెడ్ ఒప్పందంపై శుక్రవారం సంతకాలు చేస్తున్న ఆ సంస్థ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు

పునరుత్పాదక ఇంధన రంగంలో

# రూ.49వేల కోట్ల పెట్టుబడులు

2లో

టాటా సంస్థతో ప్రభుత్వం కీలక ఒప్పందం

వచ్చే ఐదేళ్లలో 10లక్షల కోట్లు లక్ష్యం: మంత్రులు లోకేష్, గొట్టిపాటి

అంగన్‌వాడీల రిటైర్మెంట్

## 62కు పెంపు

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్త ప్రతినిధి:** అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లకు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. వారి రిటైర్మెంట్ వయస్సును 62 సంవత్సరాలకు పెంచుతూ జీవో జారీ చేసింది. అలాగే రిటైర్మెంట్ తరువాత గ్రాట్యుటీని కూడా పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అంగన్వాడీ హెల్పర్లకు 1 లక్ష రూపాయలు, వర్కర్లకు 40 వేల గ్రాట్యుటీ చెల్లించాలని నిర్ణయించింది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రంలో 1లక్ష 20 వేల మందికి లబ్ధి చేకూరనుంది. ఈ మేరకు శుక్రవారం జీఓ నెంబర్ 8ని మహిళా శిశు సంక్షేమశాఖ కార్యదర్శి సూర్యకుమారి జారీ చేశారు. అంగన్వాడీ వర్కర్లకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తోంది. దీనిలో భాగంగా అంగన్వాడీల వయస్సు, గ్రాడ్యుటీని పెంచుతూ సర్కార్ నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి గతంలోనే అనధికారికంగా ప్రకటించినప్పటికీ అధికారికంగా ఉత్తర్వుల ద్వారా శుభవార్త చెప్పింది. అంగన్వాడీల రిటైర్మెంట్ వయస్సును పెంచుతూ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. రిటైర్మెంట్ తర్వాత వచ్చే గ్రాడ్యుటీని కూడా పెంచుతూ >>2

# రంగయ్య మృతిపై అనుమానాలు

వివేకా హత్యకేసుపై లోతైన దర్యాప్తు అవసరం

కేసులోని సాక్షుల మరణాలపై విస్తృతంగా చర్చించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** వివేకా హత్య కేసులో వరుసగా సాక్షుల మరణాలపై అప్రమత్తం కావాలని సీఎం చంద్రబాబునాయుడు ఆదేశించారు.కీలక సాక్షి వాచ్‌మెన్ రంగయ్య మృతి పట్ల అనేక అనుమానాలున్నాయన్నారు.ఈ కేసు విచారణలో లోతైన దర్యాప్తు అవసరంకేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. కేబినెట్ అజెండా అంశాల తర్వాత రంగన్నతో పాటు సాక్షుల మరణాలపై మంత్రులు, సీఎం దాదాపు గంటపాటు చర్చించారు. భేటీలో పాల్గొన్న డీజీపీ రంగన్నది అనుమానాస్పద మృతేనని పోలీసుల విచారణలోనూ నిర్ధారణ అయిందని వెల్లడించారు. ఈ సందర్భంగా సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. సొంత ప్రయోజనాల కోసం రాజకీయలను జగన్ నేరపూరితంగా మార్చేశారని వ్యవస్థీకృత నేరాలు చేయడంలో ఆరితేరిన వారిని అదుపు చేయాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం అమరావతిలో కేబినెట్ సమావేశమైంది. ఈ కేబినెట్ భేటీ దాదాపు రెండు గంటల పాటు సాగింది. అయితే ఈ భేటీ అనంతరం మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక సాక్షుల్లో ఒకరైన రంగన్న మృతిపై సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ సమావేశంలో వైఎస్ వివేకా హత్య కేసులో సాక్షులు ఒక్కొక్కరుగా చనిపోతున్న అంశంపై గంటపాటు చర్చ సాగింది. ఆ క్రమంలో రంగయ్య మృతి వెనుక ఉన్న సందేహాలను మంత్రులకు డీజీపీ హరీష్ కుమార్ గుప్తా వివరించారు. వైఎస్ వివేకా హత్యను తొలుత గుండెపోటుగా చిత్రీకరించినట్లే.. వైసీపీకి చెందిన మీడియాలో వాచ్‌మెన్ రంగయ్యను పోలీసులే చంపారంటూ తొలుత ప్రసారం కావడంపై కేబినెట్‌లోని పలువురు మంత్రులు సందేహం వ్యక్తం చేశారు. ఆ వెంటనే సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పందిస్తూ.. వైఎస్ జగన్ కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండా లంటూ తాను పదే పదే చెబుతూ వస్తున్నానని వాళ్లకు వివరించారు. రంగన్నను హత్య చేసి అది కూడా ప్రభుత్వానికి ఆపాదించాలనే కుట్ర ఇందులో దాగి వుందని మంత్రివర్గంలో వ్యక్తమైంది. అలాగే ఈ హత్య కేసులో కీలక సాక్షిగా ఉన్న దస్తగిరికి వచ్చిన బెదిరింపులపై సైతం ఈ చర్చ జరిగింది. ఈ హత్య కేసులో ఉన్న అను మానాలతో కేసును ఎలా ముందుకు తీసుకెళ్లాలనే అంశంపై చర్చించారు. సాక్షులు అనుమానాస్పద రీతిలో మృతి చెందడం దురదృష్టకరమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. ఇక ఈ కేసు సీబీఐ పరిధిలో ఉందని, ఈ నేపథ్యంలో సాక్షులను రక్షించాల్సిన బాధ్యత మనపై ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

2019,మార్చి 15వ తేదీ తెల్లవారుజామున మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి తన నివాసంలో దారుణ హత్యకు గురయ్యారు. మరికొద్ది నెలల్లో ఎన్నికలు జరగనుండడంతో ఈ హత్య కేసు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించింది. ఈ హత్య జరిగన సమయంలో వైఎస్ జగన్ ప్రతిపక్ష నేతగా ఉన్నారు. దీంతో ఈ హత్యను నాటి చంద్రబాబు ప్రభుత్వమే చేయించిందని అనుమానం వ్యక్తం చేసారు.ఈ హత్య కేసును సీబీఐకి అప్పగించాలంటూ నాటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలా అయితేనే ఈ హత్య వెనుక ఉన్న పాత్రదారులు, సూత్రదారులు బయటకు వస్తారన్నారు. అందుకోసం వైఎస్ జగన్ న్యాయస్థానాన్ని సైతం ఆయన ఆశ్రయించారు. ఇంతలో ఎన్నికలు వచ్చాయి.

ఈ ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించింది. దాంతో వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆ వెంటనే వైఎస్ వివేకా హత్య కేసును సీబీఐకి అప్పగించాలన్న తన పిటిషన్‌ను కోర్టు నుంచి వెనక్కి తీసుకున్నారు. అలాగే తన తండ్రి హత్య కేసులో దోషులను చట్టానికి పట్టించాలంటూ సోదరుడు సీఎం వైఎస్ జగన్‌ను వైఎస్ వివేకా కుమార్తె కోరింది. ఆ సమయంలో సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన సమాధానంతో ఆమె ఒకింత షాక్‌కు గురైంది. ఆ క్రమంలో ఆమెతోపాటు తన తల్లి, వైఎస్ వివేకా భార్య సౌభాగ్యమ్మ కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో వైఎస్ వివేకా హత్య కేసు సీబీఐ చేతిలోకి వెళ్లింది. అయితే ఈ హత్య కేసులో ప్రధాన సాక్షులుగా ఉన్న ఆరుగురు వ్యక్తులు అనుమానాస్పదరీతిలో మరణించారు.ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు >>2

టిడిపి ఎమ్మెల్యే అరవిందబాబుపై అధిష్ఠానం ఆగ్రహం

**విజయవాడ మార్చి7,ప్రభాతవార్త ప్రతినిధి:** పల్నాడుజిల్లా నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు వ్యవహారంపై తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం అసహనం వ్యక్తం చేసింది.ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో నిన్న ఎంఎల్‌ఏ చదలవాడ హంగామా సృష్టించారు.ఆయన వైఖరిపై టీడీపీ వర్గాల్లోను,అధికార యంత్రాంగంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది.ఈ నేపథ్యంలో చదలవాడ వ్యవహరించిన తీరు సరికాదని పార్టీ అధిష్ఠానం ఆగ్రహం వ్యక్తం చేసింది.స్వయంగా పార్టీ అధినేత.సీఎం చంద్రబాబు ఈ వ్యవహారం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. దీంతో ఈ ఘటనపై వివరణ ఇవ్వాలని కేంద్ర కార్యాలయం ఆదేశించింది. అరవిందబాబు ఎక్సైజ్ కమిషనరేట్‌లో గురువారం సాయంత్రం 3గంటల పాటు గందరగోళ పరిస్ధితులు సృష్టించారు. ఎక్సైజ్ కమిషనర్ నిషాంత్‌కుమార్ లేని సమయంలో ఆయన ఛాంబర్‌లోకి ప్రవేశించి రభస చేశారు. తొలుత యాంటీ రూమ్‌లోపలికి వెళ్లి దిండ్లు తెచ్చుకున్నారు. ఛాంబర్‌లో కొంతసుపు సోఫాపై కూర్చున్న ఆయన ఆ తర్వాత >>2

మాజీ మంత్రి పేర్ని నానికి

## హైకోర్టులో ఊరట

**విజయవాడ, మార్చి 7 ప్రభాతవార్త ప్రతినిధి:** వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నానికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. రేషన్ బియ్యం మాయం వ్యవహారానికి సంబంధించిన కేసులో కోర్టు ఆయనకు శుక్రవారం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. రేషన్ బియ్యం మిస్సింగ్ కేసులో నాని ఏ6గా ఉన్నారు. ఈ కేసులో ఏ1గా ఉన్న పేర్ని నాని భార్య పేర్ని జయసుధకు ఇప్పటికే బెయిల్ మంజూరైన విషయం తెలిసిందే. బందరు మండలం పొట్లపాలెం లో మాజీ మంత్రి పేర్ని నాని తన సతీ మణి జయసుధ పేరుతో గోడౌన్స్ నిర్మించారు. అధికార దుర్వినియోగానికి పాల్పడి పేదలకు పంచాల్సిన రేషన్ బియ్యంను పక్కదారి పట్టించారని నానిపై కేసు నమోదైంది. ఆయన భార్య జయసుధ పేరిట నిర్మించిన గోదాముల్లో పౌరసరఫరాల శాఖ నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని అక్ర మంగా తరలించి సొమ్ము చేసుకున్నారు. గోదాము మేనేజర్ బేతపూడి మానస్ తేజను ముందు పెట్టి ఈ కుట్ర అమలు చేశారు. అధికారుల పరిశీలనలో 3708 బస్తాలు తగ్గినట్టు తేలింది. గోదాములు పేర్ని నాని భార్య జయసుధ పేరుతో ఉండటంతో పోలీసులు ఆమెను ఏ1గా చేర్చారు. ఏ2గా మానస్ తేజ్, ఏ3గా కోటిరెడ్డి, ఏ4గా మంగా రావు, ఏ5గా బాలాంజనేయులు ఉన్నారు.

వివేకా హత్య కేసు

# ప్రధాన సాక్షి రంగయ్య అనుమానాస్పద మృతి

దర్యాప్తునకు ప్రత్యేక బృందం

మీడియాతో ఎస్.పి అశోక్ కుమార్



**పులివెందుల,మార్చి 7,ప్రభాతవార్త:** మాజీ మంత్రి వై.ఎస్.వివేకానంద రెడ్డి హత్య కేసులో ప్రధాన సాక్షిగా ఉన్న వాచ్‌మెన్ రంగయ్య అనే వ్యక్తి అస్వస్థతతో చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం రిమ్స్‌లో మరణించడం జరిగిందని, బుధవారం మధ్యాహ్నం సమయంలో అస్వస్థతకు గురి కావడంతో పులివెందుల ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లడం జరిగిందని అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని వైఎస్ఆర్ కడప జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ మీడియాకు తెలిపారు.మీడియాతో ఆయన మాట్లాడుతూ వాచ్‌మెన్ రంగయ్య మృతిపై ఆయన భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశామని ఎస్.పి తెలిపారు. వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ప్రధాన సాక్షి మరణించడం హైప్రొఫెషనల్ మర్డర్‌గా మేము భావిస్తున్నామనీ రంగయ్య మరణం వెనుక ఎవరి ప్రమేయం ఉన్నదా అన్న అనుమానంతో అన్ని కోణాల్లో దర్యాప్తు చేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. మాజీ మంత్రి వివేకా హత్య కేసులో భాగంగా 2014 సం. నుండి 2024 మధ్య హత్య కేసు లోని 6 మంది ప్రధానమైన సాక్షులు చనిపోవడం జరిగింది. 2019లో శ్రీనివాస రెడ్డి, శంకర్ రెడ్డి, 2022లో గంగాధరరెడ్డి, 2024 సెప్టెంబర్ లో వై.ఎస్ అభిషేక్ రెడ్డి, డ్రైవర్ నారాయణ ఇప్పుడు రంగయ్య మరణించడం జరిగిందన్నారు. గతం లో నుంచి వై.ఎస్.వివేకా హత్య >>2


శుక్రవారం రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రం అందజేస్తున్న నాగబాబు, పాల్గొన్న మంత్రులు నారా లోకేష్, నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, విష్ణుకుమార్ రాజు తదితరులు

## నాగబాబు నామినేషన్ దాఖలు

ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ సీటుకు పోటీ

**విజయవాడ మార్చి 7,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ శాసనసభసభ్యుల కోటాలో ప్రకటించబడిన ఐదు శాసనమండలి సభ్యుల (ఎంఎల్‌సీ) ఎన్నికకు కూటమి తొలి అభ్యర్థిగా కొణిదెల నాగబాబు శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. రాష్ట్ర శాసనసభ భవనంలో రిటర్నింగ్ అధికారి, రాష్ట్ర శాసనమండలి ఉపకార్యదర్శి ఆర్.వనితా రాణికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఎం.ఎల్.సి. అభ్యర్థిగానామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన ఆయనతోపాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి నారాలోకేష్, రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, విష్ణుకుమార్‌రాజు హాజరయ్యారు. కొణిదెల నాగబాబు తన నామినేషన్ పత్రంతోపాటు బిఫార్మ్, అఫడవిట్, సెక్యూరిటీ డిపాజిట్ తదితర పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. రిటర్నింగ్ అధికారి ఆర్.వనితారాణి >>2

# సంపాదనలో రాణిస్తున్న మహిళలు

మహిళాపారిశ్రామికవేత్తల అంతర్జాతీయ సమావేశంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ, మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలు ఇప్పుడు సంపాదనలో పురుషుల కంటే మెరుగ్గా రాణిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా. పారిశ్రామికంగా. రాజకీయంగా రాణించేందుకు తమ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. భవిష్యత్తు అంతా మహిళా శక్తిపై ఆధారపడి ఉందన్నారు.విజయవాడలో శుక్రవారం రాత్రి మహిళా పారిశ్రామికవేత్తల అంతర్జాతీయ సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. "న్యూ జెనరేషన్ టెక్కేడ్ ఫర్ సస్టైనబుల్ ఎంటర్‌ప్రైజెస్ ప్రో స్పెరిటీ ఫర్‌ఆల్" అనే అంశంపై జరిగిన ఈ అంతర్జాతీయ సమావేశంలో చంద్రబాబునాయుడు కీలకోపన్యాసం చేస్తూ మహిళలు నేతృత్వంలోని సంస్థలకు మద్దతు ఇవ్వడం, నైపుణ్యాభివృద్ధిని పెంచడం మరియు సాంకేతికత,ఆవిష్కరణల ద్వారా ఆర్థిక వృద్ధిని సాధించడం అనే దిశలో సమగ్ర దార్శనికతను ఆయన వివరించారు. సమావేశంలో ప్రదర్శించబడిన వివిధ ప్రాజెక్టు లను తాను చూసానన్నారు.అవి అత్యంత స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని ప్రశంసించారు. అన్ని అంశాల్లో మహిళలు ముందుంజన ఉన్నారని ముఖ్యమంత్రి నాయుడు అన్నారు.మహిళా సాధికారిత ఆర్థిక రంగాన్ని అత్యంత శక్తివం తంగా ప్రభావాన్ని చేస్తోందన్నారు. "మహిళలు ఇప్పుడు సంపాదనలో పురుషుల కంటే మెరుగ్గా రాణిస్తున్నారనే అంశాన్ని మనం గుర్తించి వారి అపారమైన సామర్థ్యాన్ని ప్రోత్సాహించాలన్నారు. శ్రామికరంగం బలీయం కావడం అవశ్య కంగా అన్నారు. ఈ రంగంలో మహిళలు లేకుండా, పురోగతి అసాధ్యం" అని పేర్కొన్నారు. మహిళల ఉపాధిపై భారతదేశం యొక్క ప్రగతిశీల వైఖరిని ఆయన హైలైట్ చేశారు, దేశం అనేక ఇతర దేశాల కంటే ఎక్కువగా కలుపుకొని ఉందని ఆయన పేర్కొన్నారు. పీరియాడిక్ లేబర్ ఫోర్స్ 2023-24ని ఉటంకిస్తూ, మహిళల శ్రామిక శక్తి భాగస్వామ్యం గణనీయంగా పెరిగిందని ఆయన పంచుకున్నారు.టీడీపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం మహిళా సాధికారతకు కట్టుబడి ఉంది తన వ్యక్తిగత అనుభవాలను >>2

## డ్రోన్లతో గంజాయి నియంత్రణ

హోం మంత్రి అనిత

**విజయవాడ, మార్చి 7 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మాదకద్రవ్యాలు, గంజాయి సాగు నియంత్రణకు డ్రోన్ సాంకేతికతను వినియోగిస్తున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. గత 9 నెలల్లో 70 వేల కిలోల గంజాయి ధ్వంసం చేశామన్నారు. డ్రోన్‌ల సాయంతో సాగు ప్రాంతాలను గుర్తించి ధ్వంసం చేస్తున్నాం. అయితే ఒడిశా నుంచి భారీగా వస్తోంది. దీన్ని నియంత్రించేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో ఇటీవల విశాఖలో భేటీ >>2

## నాగార్జున బిఇడి ప్రశ్నపత్రం లీక్

విచారణకు ఆదేశించిన మంత్రి లోకేష్

**గుంటూరు,మార్చి 7,ప్రభాతవార్త :** ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో గురువారం నుంచి ప్రారంభమైన బిఈడి మొదటి సెమిస్టర్ పరీక్షలు తొలిరోజు సజావుగా జరగగా రెండోరోజు పేపర్ లీకేజి అంశం సంచలనం సృష్టించింది.శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభానికి అర్థగంట ముందుగానే ఈరోజు జరగాల్సిన ప్రాస్పెక్టివ్ ఇన్ చైల్డ్ డెవలప్‌మెంట్ అనే పరీక్ష అర్థగంట ముందుగానే వాట్సప్ గ్రూపులో చక్కర్లు కొట్టినట్లు తెలిసింది.దీంతో పరీక్షలు రాసే విద్యార్థులు పరీక్షకు వెళ్ళేకముందే ప్రశ్నాపత్రం లీక్ అవ్వడంతో ఆందోళన చెందారు.ఈ విషయాన్ని సంబంధిత పరీక్షా కేంద్రాల నిర్వాకులకు తెలియజేయడా వారు యూనివర్సిటీ నుంచి తమకు ఎటువంటి సమాచారం అందలేదని ప్రస్తుతం పరీక్ష రాయాలని ఆదేశించినట్లు సమాచారం,ఈ క్రమంలో పేపర్ లీకేజి విషయం పలు మీడియాల్లో వైరల్‌గా నిలిచింది. ప్రశ్నాపత్రం లీకేజి అంశంపై పిజి అండ్ ప్రొఫెషనల్ కోర్సుల పరీక్షల కోఆర్డినేటర్ ఎం.సుబ్బారావును వివరణ కోరేందుకు ఫోన్ ద్వారా సంప్రదించగా ఫోన్‌కు స్పందన రాలేదు.

**విద్యాశాఖ మంత్రి సీరియస్:** నాగార్జున యూనివర్సిటీ బిఈడి ప్రశ్నాపత్రం లీకేజి విషయంపై రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్ స్పందించారు. పేపర్ లీకేజి విషయం తన దృష్టికి వచ్చిందని వెంటనే >>2



శుక్రవారం దాద్ర-నాగర్‌హావేలిలో ఓ ఆస్పత్రిని ప్రారంభించి విగ్రహం వద్ద అభివాదం చేస్తున్న నప్రధాని మోడీ

# రూ.49వేల కోట్ల పెట్టుబడులు

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశ పునరుత్పాదక ఇంధన రంగంలో పేరెన్నికగన్న టాటా పవర్ అనుబంధ సంస్థ టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల అభివృద్ధికి సహకారం, కొత్త అవకాశాలను అన్వేషణకు ఎపి ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో టాటా రెన్యువబుల్ ఎనర్జీ, ఎపి ప్రభుత్వ ప్రతినిధులు ఎంఓయుపై సంతకాలు చేశారు. ఇది రాష్ట్ర పునరుత్పాదక ఇంధన లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలో కీలకమైన అడుగు. ఈ ఒప్పందం ప్రకారం టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా 7 గిగావాట్ల (7వేల మెగావాట్లు) పునరుత్పాదక ఇంధన అభివృద్ధి అవకాశాలను అన్వేషిస్తాయి. సౌర, పవన, హైబ్రిడ్ ప్రాజెక్టులు రాష్ట్రానికి రానున్నాయి. ఈ ఒప్పందం ద్వారా సుమారు 49వేల కోట్ల రూపాయల మేర పెట్టుబడులు వస్తాయి. దీంతో రాష్ట్రంలో అతిపెద్ద పునరుత్పాదక ఇంధన పెట్టుబడుల్లో టాటా రెన్యువబుల్ ఎనర్జీ అగ్రస్థానంలో నిలవనుంది. ఈ ఒప్పందం ఆంధ్రప్రదేశ్ క్లీన్ ఎనర్జీ లక్ష్యాలకు దోహదపడటమే కాకుండా ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహాన్ని అందిస్తుంది. యువతలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందిస్తూ వారి జీవనోపాధికి మద్దతు ఇస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా టాటా రెన్యువబుల్‌కు ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తుంది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ లక్ష్యాలను చేరుకునేందుకు ట్రాన్స్‌ఫర్మేషన్‌ను వేగవంతం చేయాలన్న సిఎం చంద్రబాబు నాయుడు దార్శనికతకు అనుగుణంగా ఈ ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో ఇదొక ఒక మైలురాయిగా నిలుస్తుంది. రాష్ట్రంలో రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో 10 లక్షల కోట్ల పెట్టుబడులు, 160 గిగావాట్ల పునరుత్పాదక శక్తి సామర్థ్యంతో రెన్యూవబుల్ ప్రాజెక్టులు ఏర్పాటు కావాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఆంధ్రప్రదేశ్ లో రెన్యువబుల్ ఎనర్జీ రంగాన్ని ముందుకు తీసుకెళ్లడంలో టాటా రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ భాగస్వామ్యం కావడాన్ని స్వాగతిస్తున్నాం. టాటా గ్రూప్, ఎపి ప్రభుత్వం నడుమ దీర్ఘకాలిక సంబంధాన్ని ఈ ఒప్పందం బలోపేతం చేస్తుంది. పెట్టుబడులు, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా రాష్ట్రానికి దీర్ఘకాలిక ఆర్థిక, పర్యావరణ ప్రయోజనాలను ఎంఓయు దోహదపడుతుంది. క్లీన్ ఎనర్జీ విస్తరణను వేగవంతం చేయాలన్నదే మా లక్ష్యం. రాష్ట్రంలో రానున్న అయిదేళ్లలో క్లీన్ ఎనర్జీ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 7.5లక్షల ఉద్యోగాలు లభిస్తాయి. స్థలం గుర్తింపు, మౌలిక సదుపాయాల కల్పనలో టాటా రెన్యువబుల్ సంస్థకు పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ మద్దతునిస్తుంది. ఈ ఒప్పందం ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది. భారతదేశం క్లీన్ ఎనర్జీ మిషన్‌కు మద్దతు ఇవ్వడంలో టాటా రెన్యువబుల్ ఎనర్జీ సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని మంత్రి లోకేష్ చెప్పారు. టాటా రెన్యువబుల్ ఎనర్జీ లిమిటెడ్ సిఇఓ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ దీపేష్ నందా మాట్లాడుతూ పునరుత్పాదక ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావడం మాకు సంతోషంగా ఉంది. ఎపి ప్రభుత్వ క్లీన్ ఎనర్జీ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలో మా నైపుణ్యం, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించేందుకు ఈ ఒప్పందం మద్దతునిస్తుంది. 7గిగావాట్ల వరకు స్వచ్ఛ ఇంధన ప్రాజెక్టులను అభివృద్ధి చేయడం వల్ల పునరుత్పాదక ఇంధన కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ స్థానం మరింత బలోపేతమవుతుంది. భారతదేశ పునరుత్పాదక ఇంధనరంగంలో స్థిరమైన లక్ష్యాలకు దోహదపడుతుంది. రాష్ట్ర సామాజికఆర్థిక వృద్ధికి, బలమైన ఆర్థిక వ్యవస్థకు సహాయకారిగా నిలుస్తుందని దీపేష్ నందా చెప్పారు. ఈ కార్యక్రమంలో టాటా రెన్యువబుల్ ఎనర్జీ సిఎఫ్ఓ అమిత్ మిమానీ, గ్రూప్ హెడ్ (ప్లానింగ్ రెన్యువబుల్స్) తాహేర్ లోకానంద్ వాలా, లీడ్ (స్ట్రాటజీ) గరిమా చౌదరి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, చీఫ్ సెక్రటరీ విజయానంద్, నిర్డ్‌క్యాప్ ఎండి కమలాకర్ బాబు, జనరల్ మేనేజర్ (విండ్ సోలార్) కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రామానాయుడు విశ్రాంతి తీసుకునేలా రూలింగ్ ఇవ్వండి: మంత్రి లోకేష్

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. జ్వరంతో ఉండి, చేతికి కాన్యులా పెట్టుకుని మంత్రి నిమ్మల సభకు హాజరయ్యారు. ఆయనను గమనించి ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పనిచేస్తానంటే సస్పెండ్ చేయిస్తా లోకేష్ చమత్కరించారు. గోరకల్లు రిజర్వాయర్ రక్షణ గోడ నిర్మాణంపై శాసనసభలో మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం ఇచ్చారు. అనంతరం సభలో ఈ సంఘటన చోటు చేసుకుంది. చేతికి కాన్యులా పెట్టుకుని అసెంబ్లీ సమావేశాలకు మంత్రి హాజరు అవడంతో విశ్రాంతి తీసుకోవాలంటూ మంత్రి లోకేశ్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, బీజేపీ సభ్యుడు విష్ణుకుమార్ రాజు కోరారు. ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు కేవలం పనిపైనే కాకుండా కాస్త ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని ఇరిగేషన్ మంత్రి లోకేష్ సలహా ఇచ్చారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి నిమ్మల జ్వరంతో బాధపడుతున్న విషయాన్ని లోకేష్ ప్రస్తావిస్తూ రామానాయుడు విశ్రాంతి తీసుకునేలా రూలింగ్ ఇవ్వాలని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజును కోరడంతో శాసనసభలో నవ్వుల పువ్వులు విరిశాయి.

### చంద్రబాబుపై నమ్మకంతో రాష్ట్రానికి పెట్టుబడులు: మంత్రి పయ్యావుల కేశవ్

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ విధ్వంసమైందని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం చేసిన అప్పులు, బకాయిలు భయంకరమైన రీతిలో ఉన్నాయన్న ఆయన ట్రెజరీకి ఆర్బీఐ తాళం వేసే పరిస్థితిని కల్పించి పోయిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుప్పకూలే పరిస్థితిని గత ప్రభుత్వం తెచ్చిందని అప్పు కట్టలేని, తీసుకోలేని పరిస్థితిలోకి రాష్ట్రం వెళ్లిందని సాక్షాత్తూ నీతి ఆయోగ్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఆర్థిక పరిస్థితిని తిరిగి గాడిన పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సాధారణ బడ్జెట్ పై చర్చలో భాగంగా శాసన మండలి సభ్యులు అడిగిన ప్రశ్నలు, సందేహాలను నివృత్తి చేస్తూ మంత్రి ప్రసంగించారు. ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశారని, విధ్వంసం చేశారని అనడం కూడా తక్కువేనని అంతకు మించిన పదం వాడాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రానికి వచ్చే ఆదాయమంతా ఉద్యోగుల జీతభత్యాలకు, అప్పులకు వడ్డీలు చెల్లించేందుకే సరిపోతోందని ఇంకా సంక్షేమం, అభివృద్ధి పథకాలకు సరిపోదనే వాస్తవాన్ని తెలుసుకోవాలని మంత్రి అన్నారు. తాము చేసిన అప్పులను సంపద సృష్టి కోసం ఖర్చు పెడతామన్న మంత్రి, తాము అవలంబించే విధానాల వల్ల ప్రభుత్వ ఆదాయం పెరుగుతోందన్నారు.

# బిల్లుకు గ్రీన్ సిగ్నల్

>> సవరణ బిల్లు 2025పై ఉన్నత విద్యాశాఖ ప్రతిపాదనలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మరోవైపు కుప్పం నియోజకవర్గంలో రూ.5 కోట్లతో డిజిటల్ హెల్త్ నెర్వ్ సెంటర్ ఏర్పాటుపై వైద్యారోగ్యశాఖ ప్రతి పాదనలకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. సెంట్రల్ పూల్‌లో 372 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల కోసం కేబినెట్‌కు వైద్యారోగ్యశాఖ ప్రతిపాదనలు సమర్పించగా వాటికి ఆమోదముద్ర వేసింది. పార్వతీపురం మన్యంజిల్లా సీతం పేటలో ఎంఎస్ఎంఈ పార్క్ నిర్మాణంకోసం ఉచితంగా 27 ఎకరాల భూమి కేటాయించే ప్రతి పాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మరోవైపు రాజమహేంద్రవరంలో వ్యవసాయ కళాశాల నిర్మాణానికి ఉచితంగా 10 ఎకరాల భూమి కేటా యింపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గీతకులాలకు కేటాయించిన 335 మద్యం దుకాణాల్లో నాలుగు దుకాణాల్ని సొండి కులాల వారికి కేటాయిస్తూ చేసిన సవరణను ఆమోదించింది కేబినెట్ 2024-29 ఏపీ టూరిజం ల్యాండ్ అలాట్మెంట్ పాలసీ ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పౌరసేవలు నేరుగా ప్రజలకు అందేలా చూసేలా కేడర్‌లో మార్పులకు నిర్ణయం. ప్రైవేటు వర్సిటీల చట్టసవరణ బిల్లుపై ఉన్నత విద్యాశాఖ ప్రతిపాదనలకు ఆమోదం కుప్పం నియోజకవర్గంలో డిజిటల్ నెర్వ్ సెంటర్ ఏర్పాటు ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. సీతంపేటలో ఎంఎస్ఎంఈ పార్కుకు ఉచిత భూకేటాయిం పునకు ఆమోదం రాజమండ్రిలో వ్యవసాయ కళాశాలకు ఉచిత భూకేటాయింపు ప్రతిపాదనకు ఆమోదం రాజమండ్రి పాత రైల్వే హ్యావలాక్ బ్రిడ్జి అభివృద్ధికి 116 ఎకరాల కేటాయింపునకు ఆమోదం, మద్యం దుకాణాల్లో సొండి కులాలకు 4 షాపుల కేటాయింపునకు ఆమోదం, 2024-29 టూరిజం ల్యాండ్ అలాట్‌మెంట్ పాలసీ ప్రతిపాదనలకు ఆమోదం డీపీవోల కేడర్ క్రమ బద్ధీకరణపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మద్యం దుకాణాల్లో సొండి కులాలకు 4 దుకాణాలు కేటాయించాలన్న నిర్ణయానికి కూడా ఆమోదం లభించింది.

# నాగార్జున బిఇడి ప్రశ్నపత్రం లీక్

>> ఆ పరీక్ష రద్దుచేస్తామని ప్రకటించారు. అలాగే పరీక్షల నిర్వహణలో లోపాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విశ్వవిద్యాలయ పరిధిలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి లీకేజి విషయాల్లో పాత్రదారులపై తగిన చర్యలు తీసుకుంటామని ఆయన సోషల్ మీడియా సాక్షిగా స్పష్టం చేశారు.

**బిఈడి పరీక్షల్లో ఎప్పుడూ కంగారే :** నాగార్జున యూనివర్సిటీ బిఈడి పరీక్షలు ఎప్పుడూ ఇటువంటి ఘటనలే జరుగుతుంటాయి. ప్రస్తుతం జరిగిన పరీక్ష వైరల్‌గా మారగా గతంలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించట్లేదని అంశం తెరపైకి వచ్చింది. అంతకుముందు కళాశాల్లో విద్యార్థులు నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేశారని, పరీక్షలు రాసేందుకు విద్యార్థులు నుంచి బంగారు గొలుసు లాక్కున్నట్లు వార్తలు వచ్చాయి. పరీక్షల నిర్వహణలో అధికారులు ఎప్పటికప్పుడు పటిష్ట చర్యలు తీసుకుంటున్న కళాశాలల యాజమాన్యాల ఇతర నిరా ్వహకులు నిర్లక్ష్యం వల్లే ఇటువంటి సంఘటనలు పునరావృతం అవుతున్నట్లు వర్సిటీ వర్గాలు పేర్కొంటున్నాయి. విశ్వవి ద్యాలయ పరిధిలో పరీక్షలు నిర్వహణ ప్రశా ్నర్థకంగా మారింది. ముఖ ్యంగా బిఈడి పరీక్షలు ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించ లేకపోతున్నామనే ఆందోళన వర్ ్సటీ వర్గాల్లో నెలకొంది. పరీక్ష వాయిదా వేసేది రదు ్దచేసే విష యం అధికారులు అధికారికంగా ప్రకటించక పోవడం గమనార ్హం.

# టిడిపి ఎమ్మెల్యే అరవిందబాబుపై అధిష్ఠానం ఆగ్రహం

>> నేలపై పడుకొని తాను చెప్పినట్లుగా ఆదేశాలివ్వాలంటూ భీష్మించారు. ఎక్సైజ్ ఉన్నతాధికారులు పదేపదే ఆయనకు సర్దిచెప్పేందుకు ప్రయత్నించినా వినలేదు. దీంతో ప్రభుత్వ పార్టీ పెద్దల దృష్టికి ఈ విషయం వెళ్లింది. ఆయన్ను ఎక్సైజ్ కమిషనరేట్ నుంచి వెనక్కి రావాలని చెప్పేందుకు తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఒకరిద్దరు ఎమ్మెల్యేలు, మంత్రులు ఫోన్ చేసినా అరవిందబాబు స్పందించలేదు. గురువారం మధ్యాహ్నం 3 నుంచి 6 గంటల వరకూ ఈ హడావుడి, రభస చోటుచేసుకుంది. నరసరావుపేటలోని ఏపీఎస్‌బీసీఎల్‌కు చెందిన ఐఎంఎల్ డిపోలో పనిచేస్తున్న 10 మంది పొరుగు సేవల ఉద్యోగులకు తొలగించి వారి స్థానంలో తాను చెప్పిన వారిని నియమించాలంటూ ఎక్సైజ్ కమిషనర్ నిషాంత్‌కుమార్‌కు మధ్యాహ్నం 1 గంట సమయంలో వినతిపత్రమిచ్చారు. తాను మళ్లీ గంటలో వస్తానని అప్పటికంతా కొత్త వారికి నియామక ఉత్తర్వులు సిద్ధం చేయాలని ఆదేశించారు. వినతిని వస్తానని అప్పటికంతా కొత్త వారికి నియామక ఉత్తర్వులు సిద్ధం చేయాలని ఆదేశించారు. వినతిని పరిశీలిస్తామని కమిషనర్ చెప్పినా లెక్కచేయకుండా బయటకు వెళ్లిపోయారు. ఆ తర్వాత మధ్యాహ్నం 3 గంటల సమయంలో కమిషనరేట్‌కు వచ్చారు. ఆ సమయంలో కమిషనర్ అందుబాటులో లేరు. సిబ్బంది అదే విషయాన్ని అరవిందబాబుకు చెప్పినా ఆయన వినకుండా చాంబర్ లోపలికి వెళ్లి రచ్చరచ్చ చేశారు. చివరికి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలంటూ నరసరావుపేట డిపో మేనేజర్‌కు ఎక్సైజ్ కమిషనర్ ఆదేశాలు పంపించడంతో శాంతించి ఛాంబర్ నుంచి అరవిందబాబు బయటకు కదిలారు. ఈ పరిణామాల నడుమ విషయం తెలుసుకున్న సీఎం చంద్రబాబు అరవిందబాబుపై నేరుగా ఫోన్ చేసి మండిపడినట్లు సమాచారం.

## డ్రోన్లతో గంజాయి నియంత్రణ

>> అయ్యాం. పొరుగు రాష్ట్రాల డీజీపీలో త్వరలో సమన్వయ సమావేశం నిర్వహిస్తాం. గంజాయి సాగుకు ప్రత్యామ్నాయంగా ఫలసాయాన్నిచ్చే 46 లక్షల మొక్కులను మన్యం ప్రాంతంలో పెంపకానికి అందించాం. గంజాయి పండించినా , నిల్వ చేసినా, కొన్నా, రవాణా చేసినా నేరమే. వారిపై నార్కోటిక్స్ చట్టం కింద కేసులు పెడతాం. ఆస్తులు జప్తు చేస్తాం. కొన్ని చోట్ల మాదక ద్రవ్యాలకు బదులు కొన్నిరకాల మందులను ఇంజక్షన్ ద్వారా తీసుకుంటున్నట్లు సమాచారం వచ్చింది. కడప చుట్టుపక్కల అలాం టి 150 హాట్‌స్పాట్లను గుర్తించాం డ్రగ్స్ నియంత్రణకు విద్యాసంస్థల్లో ఈగల్ టీమ్స్ ఏర్పాటుచేసి విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తున్నాం. గంజాయి సాగుపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపడంతో 90 శాతం తగ్గిపోయింది.

# నాగబాబు నామినేషన్ దాఖలు

>> ఆ నామినేషన్ పత్రాలను పూర్తిగా పరిశీలించిన పిదప భారత సంవిధానపు 173 (ఎ) పరచ్ఛేదము ప్రకారం ఆయనచే ప్రతిజ్ఞ చేయించారు. సహాయ రిటర్నింగ్ అధికారులు మరియు ఆంధ్రప్రదేశ్ శాసన సభ సహాయ కార్యదర్శులు ఆర్. శ్రీనివాసరావు, ఎం. ఈశ్వరరావు నామినేషన్ తదితర పత్రాల పరిశీనలో రిటర్నింగ్ అధికారి సహకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు, అలాగే నామినేషన్‌ను బలపరిచిన లోకేష్, మనోహర్‌కు నాగబాబు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యేల కోటాలో నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికలకు కూటమిలో భాగంగా జనసేన అభ్యర్థిగా నాగబాబు పేరును పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ ఖరారు చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న నాగబాబును ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ వేయాలని సమాచారం అందించారు. ఇందులో భాగంగా నిన్న నాగబాబుతో నామినేషన్ పత్రాలపై సంతకాలు చేయించుకున్నారు. నాగబాబును రాజ్యసభకు పంపిస్తారంటూ వార్తలు వచ్చాయి. విజయసాయి రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన స్థానంలో నాగబాబును పంపించాలని అనుకున్నప్పటికీ ఆ స్థానాన్ని ఖాళీ చేయించింది బీజేపీ కాబట్టి ఆ స్థానాన్ని కమలం పార్టీకి వదలాలి అనే సూచనలు కూడా వచ్చాయి.

అలాగే నాగబాబును కేబినెట్‌లో తీసుకోవాలని కూడా నిర్ణయించనప్పటికీ దీనిపై సోషల్ మీడియాలో నెగిటివ్ కామెంట్స్ రావడంతో ఆ నిర్ణయాన్ని విరమిం చుకున్నారు. చివరకు ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడిన అనంతరం ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నిల్లో జనసేన అభ్యర్థిగా నాగబాబు పేరును పవన్ కళ్యాణ్ ఖరారు చేశారు.



శుక్రవారం న్యూఢిల్లీలో సివిల్ సర్వీసు అధికారుల సమావేశంలో రాష్ట్రపతి ముర్ము

# సంపాదనలో రాణిస్తున్న మహిళలు

>> గుర్తుచేసుకుంటూ, ఆయన ఇలా పంచుకున్నారు, నా తల్లి వంటలో ఇబ్బంది పడుతుండటం నేను చూశాను, ఇది గృహాలకు ఉచిత గ్యాస్ కనెక్షన్‌లను అందించే దీపం పథకాన్ని ప్రారంభించడానికి నన్ను ప్రేరేపించింది. దీపం 2.0 కింద, మహిళలపై భారాన్ని మరింత తగ్గించడానికి మేము ఇప్పుడు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్‌లను అందిస్తున్నాము.” మహిళలపై ప్రత్యేక దృష్టి సారించి, అణగారిన వర్గాల కోసం లక్ష్యంగా ఉన్న విధానాలను ఆయన మరింత పంచుకున్నారు సూక్ష్మ, చిన్నమధ్యతరహా సంస్థలనను తాము ప్రోత్సహి స్తున్నామన్నారు.

ఈ రంగంలో పెట్టుబడులు మహిళల నేతృత్వంలోని సంస్థల వైపు మళ్ళించబడతాయని వెల్లడించారు. బ్యాంకు లింకేజీలు, స్వయం సహాయక బృందాలను బలోపేతం చేయడం ద్వారా మహిళలను సాధికారపరచడానికి మేము కట్టుబడి ఉన్నాము. ఈ ప్రయత్నాలకు మరింత మద్దతు ఇవ్వడానికి మేము ప్రముఖ బ్యాంకులతో ఒప్పందాలు కుదుర్చుకుంటాము” అని ఆయన జోడించారు. నూతన పారిశ్రామిక ఆవిష్కరణలతో మహిళా నేతృత్వంలోని వ్యవస్థాపక సంస్థలు ప్రారంభించడం మంచి పరిణామన్నారు. వ్యాపార ఆలోచన ఉన్న ఏ స్త్రీకైనా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ చొరవ ద్వారా నిర్మాణాత్మక మద్దతు లభిస్తుందన్నారు. ఆశాజనకమైన ఆలోచనలకు అండగా ఉంటుందన్నారు, పారిశ్రామిక రంగంలో మహిళా విజయం కోసం పెంపొందుతాయని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. నిజమైన పురోగతి కార్యచరణ నుండి వస్తుందని అన్నారు. “రాబోయే రోజుల్లో నేను కేవలం మాట్లాడను, కానీ చర్యల ద్వారా ఫలితాలను చూపిస్తాను“ అని ఆయన అన్నారు. అందుబాటులో ఉన్న వనరులను పెంచుకోవడానికి మహిళలను ప్రోత్సహిస్తూ, ఆర్థిక అద్భుతాలను సృష్టించడంలో నూతన ఆవిష్కరణలను పెంచుతామన్నారు. “మీరు మీ వద్ద ఉన్న వాటిని ఉపయోగించుకోగలిగితే, మనం అద్భుతాలను సృష్టించగలం“ అని ఆయన అన్నారు. కృతిమ మేధోశక్తి భవిష్యత్తును రూపొందించడం ముఖ్యమంత్రి మహిళలు ఎఐను అందుబాటులోకి తీసుకోవాలన్నారు. ఏఐ ఆధారిత వంటను ఊహించుకోండి, ఇక్కడ మీరు ఆఫీసు నుండి తిరిగి వచ్చేటప్పుడు మీ భోజనాన్ని రిమోట్‌గా ప్రోగ్రామ్ చేయవచ్చు మీరు ఇంటికి చేరుకునే సమయానికి మీ ఆహారం సిద్ధంగా ఉంటుంది. ఇటువంటి ఆవిష్కరణలు జీవితాలను మార్చగలవు, ముఖ్యంగా ఇంటి పనుల భారాన్ని తరచుగా మోస్తున్న మహిళల కోసం“ అని ఆయన అన్నారు.

# రంగయ్య మృతిపై అనుమానాలు

>> పైవిధంగా స్పందించారు. రాజకీయ ముసుగులో కరడుగట్టిన నేరస్థులు రాష్ట్రంలో ఉన్నారని సీఎం చంద్రబాబు అన్నారు. రాజకీయాలను పూర్తిగా నేరమయం చేసేలా సోఫిస్టికేటెడ్ క్రిమినలైజేషన్‌కు పాల్పడుతున్నారని వ్యాఖ్యానించారు. ప్రజలను ఏమార్చేందుకు సమాజాన్ని తప్పుదోవ పట్టించేందుకు టీవీ, పత్రిక ఏర్పాటు చేసుకుని జగన్ చేస్తున్న అరాచకాన్ని తిప్పికొట్టాలని సీఎం సూచించారు. వివేకా హత్య కేసు విషయంలో నాటి నుంచి నేటి వరకూ జరిగిన పరిణామాలపై మంత్రులతో సీఎం చర్చించారు. వివేకా హత్య జరిగిన పరిణామాలను మరోమారు వివరించి ఏ రోజు జగన్ ఎలా వ్యవహరించారో ఉదాహరణలతో సహా సహచరులకు గుర్తు చేశారు.

ముందు గుండెపోటు అని చెప్పి, తర్వాత గొడ్డలి వేటని, ఆ తర్వాత తనపై ఆరోపణలు చేసిన విషయాన్ని చంద్రబాబు గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సీబీఐ దర్యాప్తు కోరి, అధికారంలోకి వచ్చాక సీబీఐ దర్యాప్తు వద్దనటం లాంటి పోకడలను ప్రస్తావించారు. చివరికి బాధితురాలైన చెల్లెలినే నిందితురాలిగా చూపించే ప్రయత్నం జగన్ చేశారని అన్నారు. అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు దీన్ని తిప్పి కొట్టాలని రాజకీయాల్లో ఉన్న జగన్ లాంటి నేరస్థుల పట్ల ప్రభుత్వంలో ఉన్నా, పార్టీలో ఉన్న నేతలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## వారం - వర్జ్యం

తేది : 8-03-2025, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
శుక్ల నవమి ఉ.8.17
ఆరుద్ర రా.11.28
వర్జ్యం ఉ.11.41-మ.1.19
దు.ఉ.6.30-8.06
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. అనుకోని విధంగా ఆహ్వానాలు అందుతాయి.

**వృషభం :** దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకొంటారు. పూర్వపు మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మిథునం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆకస్మికంగా ధన, వస్తులాభాలు పొందుతారు.

**కర్కాటకం :** అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. మిత్రులనుండి సాయం అందిస్తారు. ప్రయాణాలు.

**సింహం:** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**కన్య :** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు. కీలక నిర్ణయాలలో తొందరపాటు వద్దు.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ప్రయాణాలు.

**వృశ్చికం:** దూర ప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది. పనులు నిదానంగా సాగుతాయి.

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు.

**మకరం:** రుణాలు తీరి ఊరట చెందుతారు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**కుంభం:** విలాస వస్తువులు, ఆభరణాలు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**మీనం :** దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. పనులలో విజయం సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అతివలను చులకన చేస్తే మనుగడకే ముప్పు

## మహిళా దినోత్సవంలో మంత్రులు అనిత, సవిత

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** అతివలను చులకనగా భావించే ఏ వ్యవస్థ మనుగడలో ఉండదని రాష్ట్ర అంతరంగికశాఖా మంత్రి వంగలపూడి వనిత, బిసి సంక్షేమశాఖా మంత్రి సవిత వ్యాఖ్యానించారు. సమకాలీన సామాజిక వ్యవస్థలో మహిళా శక్తి అత్యంత సమర్ధంగా సాక్షాత్కారించాలన్నారు. ప్రతి అంశాన్ని ఆత్మస్థయిర్యంతో, ఆలోచనతో విశ్లేషించాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎన్. టి. ఆర్ జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలలో భాగంగా శుక్రవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అదృశ్య అవరోధాలను ఛేదించడం మహిళల నాయకత్వం - సవాళ్లు, పురోగమనం అనే అంశంపై ఘనంగా రాష్ట్రస్థాయి విస్తృత సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర హోం శాఖా మంత్రి అనిత అనిత, బీసీ సంక్షేమశాఖ మంత్రి ఎస్. సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అనితమాట్లాడుతూ. ప్రతి ఒక్క మహిళకి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళను విమర్శించటంలో అత్యంత నీచ స్థాయికి దిగజారుతున్న వ్యక్తులు ఇప్పటి సమాజంలో ఎక్కువగా ఉన్నారన్నారు, ఆయా రంగాల్లో మహిళల ఎదుగుదలకు అవరోధాలను కలిగించే క్రమంలో వారి వ్యక్తిత్వంపై సున్నిత వ్యాఖ్యలు చేస్తారన్నారు. ఇంతకన్నా సిగ్గుమాలిన తనం ఉండదన్నారు. సమాజ నిర్మాణానికి పునాదులు మహిళలని గుర్తించాలన్నారు. శ్రామిక మహిళ నుంచి ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో ఉండే ప్రతి మహిళ వరకు నిక్కచ్చి, నిబద్ధతతో ఉంటారన్నారు. వారందరిని గొప్పగానే చెప్పాలి, తాను ఇక్కడ ఓ మంత్రిగా కూర్చోవడానికి తమ పాయకరావు పేట నియోజకవర్గ అండగా నిలిచారన్నారు. వారందరికి ధన్యవాదాలంటూ మా నాన్నగారు ఇన్స్పిరేషన్, తరువాత నేను చనిపోయే వరకు నా ప్రత్యేక దైవం చంద్రబాబు గారు., అనేక అవమానాలు, ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చాము, మాకు రిజర్వేషన్లు అక్కరలేదు.. మేము అనుకుంటే ఎక్కడి వరకు అయిన వెళ్తాం, నేను కూడా ఎక్కడి వెళ్ళిన మగపిల్ల లా ముందుకు వెళ్తున్నాను అంటారు. ఈ భేదం మనకి తల్లి దగ్గరి నుంచీ వస్తుంది. మగ వారిని, ఆడవారిని కొంచం లింగ భేదంగా పెంచుతుంటారు. ఎప్పుడు అయ్యితే తల్లి తన కుమారుడికి నువ్వు మగ పిల్లల వాడివి జాగ్రత్త అని చెప్పే రోజు రావాలన్నారు. మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ. మా నాన్నగారు నాకు ఇన్స్పిరేషన్, మాది మొదటి నుంచి రాజకీయ కుటుంబం, ఎన్టీఆర్ గారిని చూస్తూ పెరిగాను, రాజకీయంగా అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నాను, అనేక కేసులు , అవమానాలు పడుతూ ముందుకు ఈ స్థాయికి వచ్చాను. ఈ సందర్భంగా ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన పోలీస్ కమీషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ. పి. ఎస్. ప్రత్యేకంగా అభినందిస్తున్నా అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్క మహిళా కి శుభాకంక్షలు అన్నారు. అనంతరం కార్యక్రమానికి వచ్చిన అతిధులకు నగర పోలీస్ కమీషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు మెమంటోలను అందించారు. చిరు సత్కారం చేసారు సిద్ధార్థ కౌశల్. కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ ప్రొఫెసర్ సరస్వతి రాజు అయ్యర్ వాసవ్య మహిళా మండలికి చెందిన డా. చెన్నూపాటి కీర్తి ప్రముఖ గైనకాలజిస్ట్ డా. ఆవిరినేని శశి బాల ఐద్వా స్టేట్ సెక్రటరీ డి. రమాదేవి అవేరా కో ఫౌండర్ చాందిని చందన ఏఫ్రానిక్స్ డైరెక్టర్ స్ఫూర్తి ఈస్ట్ డి. సి. పి. గౌతమీ షాలిని, అడ్మిన్ డి. సి. పి. కె. జి. వి. సరిత డి. సి. పి. ఎ. బి. టి. ఎస్. ఉదయా రాణి. షరీనా బేగం ట్రైనీ ఐ. పి. ఎస్. మనీషా యాంకర్ గాయత్రి భార్గవి పాల్గొన్నారు. ఈ సదస్సులో వారంతా మహిళలు నాయకత్వ స్థాయికి ఎదగడంలో ఎదుర్కొనే సవాళ్లు, అవరోధాలు మరియు వివక్షలను అధిగమించే మార్గాల గురించి కూలంకుషంగా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం మహిళల నాయకత్వ సామర్థ్యాలను వెలికి తీయడం, వారి ముందున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనే మార్గాలను




అదృశ్య అవరోధాలను ఛేదించడం మహిళల నాయకత్వం - సవాళ్లు, పురోగమనం అనే అంశంపై సదస్సులో మంత్రులు అనిత,సవిత,వివిధ రంగాల మహిళా ప్రముఖులు

## అంగన్‌వాడీల రిటైర్మెంట్ 62కు పెంపు

>> నిర్ణయం తీసుకుంది. దీనికి ముందు మృతి చెందిన అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల అంతిమసంస్కారాల కోసం రూ.15 వేల చొప్పున చెల్లించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ప్రభుత్వం నిర్ణయంతో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అనుమానాస్పద మృతి

>> కేసులో సాక్షులు మరణించినపుడు ప్రతిసారి పోలీసుల వల్ల, సి.బి.ఐవల్లనే చనిపోయారంటూ అసత్య ప్రచారం చేస్తున్నారని, దీన్ని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని, దీని వెనుక ఎవరున్నారు, ఎందుకిలా చేస్తున్నారన్న కోణంలోనూ ఈ ప్రధానమైన కేసును కప్పిపుచ్చే ప్రయత్నాలు ఏమైనా చేస్తున్నారా అనే అంశాలపై దర్యాప్తు చేయడం జరుగుతుందన్నారు. దర్యాప్తునకు ప్రత్యేకమైన బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కేసును శాస్త్రీయంగా, డాక్యుమెంట్‌లను క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పూర్తిచేయడం జరుగుతుందన్నారు. వివేకా హత్య కేసులో సాక్షులెవరికైనా తమ ప్రాణాలకు ముప్పు ఉందని భావిస్తే తమకు ఫిర్యాదు చేస్తే పరిశీలించి అవసరమైతే రక్షణ కల్పిస్తామని ఎస్.పి తెలిపారు.



# నాసిరకం మద్యం విక్రయిస్తే దుకాణాల లైసెన్స్ రద్దు : మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,మార్చి 7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎవరైనా నాసిరకం మద్యం విక్రయించినట్లు తేలితే దుకాణం లైసెన్సులు రద్దు చేస్తామని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. నాసిరకం మద్యం అమ్మితూ పట్టుబడితే తొలిసారి రూ. 5 లక్షలు జరిమానా విధిస్తామని, రెండో సారి పట్టుబడితే లైసెన్సులు రద్దు చేస్తామని అన్నారు. ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులపై తనిఖీలు చేసి 15 షాపుల లైసెన్సులు రద్దు చేసినట్లు శాసన మండలిలో సభ్యుల ప్రశ్నలకు మంత్రి కొల్లు సమాధానం చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో బెల్టు షాపులు లేకుండా చేయడం సహా, మద్యం షాపుల్లో నాణ్యమైన బ్రాండ్ మద్యం విక్రయించేలా చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన 29 నాసిరకం బ్రాండ్లను గుర్తించి అమ్మకాలు నిలిపివేసినట్లు వివరించారు. గత ప్రభుత్వంలో కల్తీ మద్యం సేవించి జంగారెడ్డిగూడెంలో 42 మంది మృతి చెందారని, మద్యపాన నిషేధం చేస్తానని హామీ ఇచ్చిన జగన్ విస్మరించగా రాబోయే 25 ఏళ్ల కాలానికి మద్యం ఆదాయాన్ని చూపి అప్పులు తెచ్చిన ఘనత జగన్ దేనని దుయ్యబట్టారు పాత బ్రాండ్లే అమ్ముతున్నారని విపక్ష నేత బొత్స సహా వైఎస్సార్సీపీ సభ్యులు ఆరోపణలకు మరో మంత్రి అచ్చెన్నాయుడు ధీటుగా జవాబిచ్చారు. ఎన్నికల్లో గెలుస్తామో లేదోనని సొంత డిస్టలరీల నుంచి తయారు చేసిన బ్రాండ్లను రాబోయే 8 నెలలకు సరిపడా స్టాకును ఎన్నికల ముందే తెచ్చి పెట్టారని, ఆ స్టాకు ఉండటం వల్లే వాటిని ఏం చేయాలో తెలియక విక్రయిస్తున్నామని వెల్లడించారు. లిక్కర్, ఇసుక, గనులు, భూముల మీద వైఎస్సార్సీపీ నేతలు సభలో ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదని, వీటి గురించి శాసన మండలిలో ప్రశ్నలు వేసి గౌరవం తగ్గించుకోవద్దని మంత్రి సూచించారు. ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేసి మద్యం ధరలను నియంత్రిస్తామన్నారు. గతంలో మద్యం రేట్లు 150 శాతం రేట్లు పెంచి బెల్టు షాపుల ద్వారా విక్రయించారని మంత్రి తెలిపారు. నాసిరకం మద్యం తాగి ప్రజలు లివర్, బ్రెయిన్ చెడిపోవడం వల్ల ప్రాణాలు కోల్పోయారని అన్నారు. గతంలో తెలంగాణ నుంచి ఏపీకి అక్రమ మద్యం రవాణా ఉండగా ప్రస్తుతం పూర్తిగా నివారించామని,

ఫలితంగా తెలంగాణలో అమ్మకాలు 3.28 తగ్గగా, ఏపీలో 14.43 శాతం మద్యం అమ్మకాలు పెరిగాయని అన్నారు. ఆకస్మికంగా ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ నాసిరకం మద్యాన్ని పూర్తిగా నివారించామని మంత్రి కొల్లు వివరించారు.



## దుర్గమ్మ సేవలో నీతి ఆయోగ్ సభ్యుడు

### - వేదోక్తంగా నిత్యపూజాదికాలు, సేవలు

**ఇంద్రకీలాద్రి, మార్చి 7, ప్రభాత'వార్త' :** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మను నీతిఆయోగ్ సభ్యుడు డా వినయ్‌కుమార్ సరస్వత్ శుక్ర వారం దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ వారి జ్ఞాపిక ప్రసాదం, శేషవస్త్రాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మ వారి ఆలయంలో శుక్రవారం నిత్యపూజాదికాలు, సేవలు వేదోక్తంగా నిర్వహించగా విశేషంగా భక్తులు పాల్గొన్నారు. లక్షకుంకుమపూజ, చండీహోమం, శ్రీచక్రనవ ణార్చన, శాంతి కళ్యాణం తదితర సేవలలో ఉభయ దాతలు పాల్గొన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో కళావేదికపై శుక్రవారం విజయవాడలోని శ్రీ వాగ్దేవి కూచిపూడి నృత్యాలయకు చెందిన ఆచార్యులు సప్ప శివకుమార్ నేతృత్వంలో శిష్యబృందం మనోహరంగా నృత్యనీరాజనాలు సమర్పించారు. అఖిలాండేశ్వరి, మూషి కవాహన, అయిగిరినందిని, మహాదేవ శివ శంభో, తదితర కీర్తనలకనుగుణంగా 25 మంది కళాకారిణులు అందించిన నృత్యనీరాజనానికి ఆహుతులు హర్షామోదాలు తెలిపారు. అనంతరం కళాకారులకు శ్రీ దుర్గమ్మ దర్శనం కల్పించి ప్రసాదాలు అందజేశారు.

## చైర్మన్ డిపితో భక్తులను మోసంచేసిన ఛీటర్ అరెస్ట్

**తిరుమల,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** సులభంగా డబ్బుసంపాదించాలనే పథకంలో ఘరానా మోసగాడు ఏకంగా టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు ఫోటోలు వాట్సాప్ డిపిగా పెట్టుకుని భక్తులను మోసంచేస్తున్న ఫరూక్ అనే ప్రసాద్(35)ను తిరుమల పోలీసులు అరెస్టు చేశారు. అంతేగాక చైర్మన్ పిఆర్‌ఓ పేరుతో చలామణి అయ్యి భక్తులకు సేవాటిక్కెట్లు, దర్శన టిక్కెట్లు తీసిస్తానని పలువురుని మోసం చేశాడు. దీనిపై ఇప్పటికే తిరుమల 2టౌన్ పోలీసులు క్రైమ్ నంబర్ 18/25 సెక్షన్ 318(4), 319(2), 66డి ఐటి యాక్టు ప్రకారం కేసు నమోదు చేశారు. నెల్లూరుజిల్లా కోవూరుకు చెందిన చంద్రగిరి వాసి ఫరూక్ అనే ప్రసాద్ (35)తిరుమల సమాచారం పేరుతో వాట్సాప్ గ్రూప్ నడుపుడుతున్నాడు. ఇందులో 600మందిని సభ్యుల్ని చేర్చి తిరుమలలో శ్రీవారి దర్శనం చేయిస్తానని,చైర్మన్ పిఆర్‌ఓ పేరుతో పలువురిని నమ్మించాడు. 80వేల రూపాయలు తీసుకుని మోసం చేశాడు. అంతేగాక రెండు బ్యాంకు అకౌంట్లు నిర్వహిస్తూ, 6 సిమ్‌కార్డులను వాడాడు. అందిన ఫిర్యాదుతో గురువారం ఘథరానా మోసగాడు ప్రసాద్‌ను అరెస్టుచేసినట్లు 2టౌన్ సిఐ రాముడు తెలిపారు. భక్తులు టిటిడి అధికారిక వెబ్‌సైట్ "టిటిదేవస్థానమ్స్. ఎపి.జిఓవి.ఇన్ ను సందర్శించి దర్శనం, చేసుకోవాలన్నారు.

## శాసనమండలి ప్రశ్నోత్తరాలు టిడిపి వైఎస్సార్సీ మధ్య తీవ్ర విమర్శలు

**సచివాలయం,మార్చి 7,ప్రభాతవార్త :** శాసనమండలి ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో భాగంగా టిడిపి వైకాపా సభ్యుల మధ్య తీవ్ర వాదోపవాదాలు నెలకొన్నాయి. శుక్రవారం శాసనమండలి చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యులు తీవ్ర వాదోప వాదనలకు దిగారు. ముందుగా వైకాపా శాసనమండలి సభ్యురాలు వరుదు కళా ్యణి మాట్లాడుతూ గతంలో మద్యం విక్రయాలపై తీవ్ర విమర్శలు చేసి ఇప్పుడు అధికారంలోనికి వచ్చిన తర్వాత ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులతో రాత్రింబగళ్ళు టిడిపి నాయకుల కనుసన్నల్లో అమ్మకాలు సాగిస్తున్నారని చైర్మన్ దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా బెల్ట్‌షాపులు పూర్తిగా తీసేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికలకుముందు హామీ ఇచ్చారనిఅయితే మద్యం అమ్మకాల ద్వారా విక్రయాలు పెంచి ఆదాయమే మార్గంగా ప్రణాళికలు చేశారన్నారు. నాణ్యమైన మద్యం అంటూ ప్రచారం చేస్తూ ఎన్నో లక్షల కుటుంబాలను మద్యం తాగేలా ప్రోత్సహిస్తున్నట్లు ప్రభుత్వం తీరుందని విమర్శించారు. ఈ విషయంపై ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూగత ప్రభుత్వం మద్యం సొంతంగా తయారు చేసే కేంద్రాలను ఏర్పాటు చేసి వైకాపా కార్యకర్తల ద్వారా అమ్మకాలు సాగించి ప్రభుత్వానికి సరైన లెక్కలు చెప్పకుండా సొమ్ము చేసుకున్నారని ఈ విషయంపై వైకాపా సభ్యులకు ప్రశ్నించే అర్హత లేదని ముందు పడ్డారు. ముఖ్యంగా నాసిరకం మద్యం తయారు చేయడం ద్వారా డిస్టిలరీలను ప్రోత్సహించి రాష్ట్రంలో వేలమంది ప్రాణాలను బలికొన్న ప్రభుత్వం దేశచరిత్రలోఅప్పటి అధికారంలో ఉన్న వైకాపా ప్రభుత్వాన్ని ఈ విషయంపై అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న మేము కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఫిర్యాదులు చేయడం ద్వారానే కొందరు ప్రాణాలు కాపాడగలిగామని తెలిపారు. దీంతో ఏపిలో మద్యం కొనుగోలు తగ్గి పక్క రాష్ట్రాలైన తెలంగాణా ఒరిసా కర్నాటక,తమిళనాడు రాష్ట్రాలనుండి మద్యం సరఫరా చేసుకున్నారని చాలామంది ఏపిలో ఉన్న మద్యం సేవించలేదని సత్యమని తెలిపారు. ఇప్పుడు కుటుంబ ప్రభుత్వం వచ్చిన తర్వాత మద్యం షాపుల వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.1800కోట్ల ఆదాయం తెలిపారు. ఈ కారణంగా రాష్ట్రంలోని ప్రజలు పక్క రాష్ట్రాలకు వెళ్లకుండా ఏపిలో అందుబాటులో ఉన్న మద్యం వాడుతున్నారని దీంతో ఆదాయం పెరిగిందని తెలిపారు. అయితే వైకాపా సభ్యులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు దీంతో అధికార ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్రవాద వాదనలు నెలకొనటంతో చైర్మన్ మోషన్ రాజు వాయిదా వేశారు.

## ఆశావర్కర్ల ధర్నాలపై ప్రభుత్వం స్పందించాలి

### - పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వేంకటేశ్వరరావు

**సచివాలయం, మార్చి 7,ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వం జీతాల కొరకు ప్రభుత్వపై 87శాతం భారం పడుతుందని స్లైడ్ పెట్టడం ప్రజలను తప్పుదారి పట్టించడమేనని పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వేంకటేశ్వరరావు విమర్శించారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ విధంగా తెలిపారు. పిఆర్సీ,ఐఆర్ అనిహామీ ఇచ్చి,ఇప్పుడుదానిపై ప్రశ్న అడిగితే దాటవేయడాన్ని ఖండించారు. మద్యపానంపై గత ప్రభుత్వం నిషేదం పేరుతో పెద్దవ్యాపారం చేసిందని,ఇప్పటి ప్రభుత్వం లిక్కర్ పాలసీ కూడా అదేవిధంగా ఉందని తెలిపారు. మద్యం ద్వారా అత్యధిక ఆదాయం ఇప్పటికీ పొందాలనుకోవడం మరీ దారుణమని విమర్శించారు. ఆశా వర ్కర్ల ధర్నాలపై ప్రభుత్వం స్పందించాలని,వారికి కనీస వేతనం ఇవ్వాలని కోరారు. "పిల్లల్ని కనండి" అని చెప్పే సిఎం ఆశా వర్కర్లను మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ రాష్ట్రంలో పాలించడం చేత కాని పాలకపక్షం, ప్రశ్నించలేని ప్రతిపక్షం రెండూ విశ్వసనీయత కోల్పోయాయని అభిప్రాయపడ్డారు.

## ఈద్‌గాహ్‌కు రూ.50లక్షలతో అభివృద్ధి పనులు

**శ్రీకాళహస్తి,మార్చి 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని మైనారిటి ముస్లింలకు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి రంజాన్ సందర్భంగా గతంలో ఇచ్చిన హామీ మేరకు ఈదుల గుంట ఈద్‌గాహ్ వద్ద రూ.50లక్షలతో అభివృద్ధి పనులను చేపట్టారు. ఇందులో భాగంగా ఎంతో కాలంగా పురాతన ఈద్‌గాహ్ గోడ వద్ద నమాజులు ఆచరించే వారు. అయితే శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి కొత్త అందాలతో ఈద్‌గాహ్ గోడను రూపకల్పన చేసారు. సుమారు రూ.8లక్షలతో పనులు చేపట్టి దాదాపు పూర్తి కావచ్చింది. ఈ రంజాన్‌కు కొత్త ఈ ద్‌గాహ్ వద్ద నమాజులు ఆచరించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ గోడ పనులకు రూ.11లక్షలు కాగా మిగిలిన సొమ్ములను జామియామస్జిద్ భరిస్తుంది. గత ఏడాది బక్రీద్ పండగ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా మైనారిటి ముస్లింల మద్దతును కోరటానికి వచ్చిన సుధీర్‌రెడ్డి ' ఇన్‌జాగాకు జన్నత్ బనాదూంగ'(ఈ ప్రాంతాన్నిస్వర్గతుల్యం చేస్తామని) ఉర్దులో భరోసా ఇచ్చారు. ఈ మేరకు రంజాన్‌కు పనులు పూర్తిచేయుటకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఈ ఈద్‌గాహ్ వద్ద ఉన్న షాదీమహాల్‌లో విద్యుత్ మరమ్మత్తు పనులు జరుగుతున్నాయి. అలాగే ఈద్‌గాహ్ గోడ నుంచి 80 అడుగుల వరకు ఫ్లోరింగ్ చేయటానికి పనులను అప్పగించారు. శ్రీకాళహస్తిలో జరుగుతున్న ఈద్‌గాహ్ పనులకు సంబంధించి ఎంఎల్ఏ వెంకటసుధీర్‌రెడ్డి మాట్లాడుతూ తాను బక్రీద్ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపటానికి వచ్చినపుడు ఇచ్చిన హామీలను నెరవేర్చటానికి చర్యలు తతీసుకున్నామన్నారు, తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మైనారిటిలు రంజాన్,బక్రీద్ పండగల సందర్భంగా ప్రార్థనలు జరుపుకోవటానికి రెండు చోట్ల స్థలాలు కేటాయించారని తాను వాటి అభివృద్ధికి కృషి చేస్తున్నానని వివరించారు.

కూటమి ప్రభుత్వం ఎప్పుడూ మైనారిటిలకు అండగా ఉంటుందని తెలిపారు. శ్రీకాళహస్తిలోని మైనారిటిలకు రాబోవు రోజుల్లో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారికి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించుటకు ప్రయత్నిస్తున్నా మన్నారు.

# క్షత్రియులకు అండగా ఉంటాం

### - రాష్ట్ర క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి సంస్థ చైర్మన్ కనకరాజుసూరి

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని క్షత్రియులకు అన్ని విధాలుగా అండదండగా ఉంటానని ఆంధ్రప్రదేశ్ క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగేశ్న సూర్యనారాయణరాజు(కనకరాజు సూరి) అన్నారు. విజయవాడలో శుక్రవారం డైరెక్టర్లతోపాటు ఆయన బాధ్యతలు స్వీకరించారు. కార్పొరేషన్ ఎండీ మహేశ్వరరెడ్డి వారితో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కనకరాజుసూరి మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. క్షత్రియుడు అంటే త్యాగానికి, సేవాగుణానికి, ధర్మానికి ప్రతీక అన్నారు. అటువంటి క్షత్రియుల్లో పేద వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం క్షత్రియ కార్పొరేషన్ ఏర్పాటు చేసిందన్నారు. కార్పొరేషన్ బాధ్యతలు చేపట్టిన తాము రాష్ట్రంలోని క్షత్రియులను అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు నడిపేలా పాటుపడతామన్నారు. క్షత్రియ యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం నుంచి క్షత్రియ కార్పొరేషన్‌కు తగినన్ని నిదులు కేటాయించేలా చేసి వాటితో అనేక మంచి కార్యక్రమాలు చేపట్టేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తామని కనకరాజుసూరి ఉద్ఘాటించారు. క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పేరిచర్ల వెంకట శ్రీనివాస్‌రాజు(సుభాష్) మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలోని క్షత్రియుల పురోగతికి తమ వంతు కృషి చేస్తామన్నారు. సమాజ క్షేమం నిత్యం సేవాభావంతో మెలిగే క్షత్రియులకు అండదండగా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. క్షత్రియులను అందర్నీ ఒకే తాటిపైకి తెచ్చి ప్రగతిబాటలో మరింత ముందుకు సాగేలా చేస్తామని సుభాష్ అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ వేగేశ్న కనకరాజుసూరితోపాటు డైరెక్టర్లుగా పేరిచర్ల సుభాష్(నరసాపురం లోక్‌సభ నియోజకవర్గం), అద్దేపల్లి ప్రతాప్‌రాజు(రాజంపేట), భూపతిరాజు శ్రీకృష్ణవర్మ(ఉండి), చేకూరివెంకటరామరాజు(నిడదవోలు), జయప్రకాష్ నారాయణరాజు దంతులూరి(విజయవాడ సెంట్రల్), మంతెన సత్యనారాయణరాజు(రాజమండ్రి సిటీ), పొత్తూరి కృష్ణంరాజు(ఉంగుటూరు), రామకృష్ణంరాజు యండుకూరి(ఉంగుటూరు), రామచంద్రరాజు నంబూరి(చింతలపూడి), సత్యనారాయణరాజు దెందుకూరి(అమలాపురం), వెంకట సత్యనారాయణరాజు(గన్నవరం), యరకరాజు సత్యహరిహార రాజు(భీమవరం)లు పదవీ ప్రమాణస్వీకారం చేశారు.



డైరెక్టర్లతో కలిసి పదవీ ప్రమాణస్వీకారం చేస్తున్న క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి సంస్థ చైర్మన కనకరాజుసూరి

## వేంకట పాలెంలో మార్చి 15న శ్రీనివాస కళ్యాణోత్సవం

**విజయవాడ,మార్చి 7,ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో మార్చి 15న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణం, వేంకట పాలెంలో జరుగనున్న శ్రీనివాస కల్యాణోత్సవంకు సంబంధించిన వాల్ పోస్టర్ ను టిటిడి ఈవో జె శ్యామల రావు టిటిడి మరియు గుంటూరు జిల్లా అధికారులతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. వేంకట పాలెంలో జరుగనున్న శ్రీనివాస కళ్యాణోత్సవంకు సంబంధించి అమరావతి పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఈవో తెలిపారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. తిరుమలలో శ్రీవారి కళ్యాణాన్ని వీక్షించలేని భక్తులకు ఇది అపూర్వమైన అవకాశం అని మాట్లాడారు. అమరావతి పరిసర ప్రాంతాల్లోని భక్తులు వేంకట పాలెంలో జరుగనున్న శ్రీనివాస కళ్యాణోత్సవాన్ని వీక్షించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్, టిటిడి జేఈవో వి వీరబ్రహ్మం, టిటిడి సిఈసత్యనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## అప్పులపై కూటమి చేస్తున్న ప్రచారం అబద్ధమని తేలిపోయింది

### - వైఎస్సార్సీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్‌రెడ్డి

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అప్పులపై కూటమి పార్టీల నేతలు చేస్తున్న ప్రచారమంతా పచ్చి అబద్ధమని శాసనసభ సాక్షిగా తేలిపోయిందని వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్‌రెడ్డి అన్నారు. వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో పుత్తా శివశంకర్‌రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి ఉన్న అప్పులు రూ.5,63,376 మాత్రమేనని ఆర్థికమంత్రి శాసనసభలో లిఖిత సమాధానం ద్వారా అంగీకరించారని తెలిపారు. అందుకే ఇప్పటి వరకు వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంపై విపరీతంగా దుష్ప్రచారం చేసిన కూటమి నేతలు తమ అబద్దాలపై క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రెస్‌మీట్‌లో పుత్తా శివశంకర్ ఇంకా ఏమన్నారంటే..:దారుణంగా విష ప్రచారం: వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయి, మరో శ్రీలంక అయిందంటూ కూటమి నేతలు చంద్రబాబు, లోకేష్, పవన్‌కళ్యాణ్‌తో పాటు, పురందేశ్వరీ కూడా దుష్ప్రచారం చేసి, ప్రజలను తప్పుదోవ పట్టించారు. అసత్యాలతో అధికారంలోకి వచ్చిన తరువాత తాజాగా గవర్నర్ తోనూ అప్పులపై సమగ్ర సమాచారం లేకుండానే బడ్జెట్ ప్రసంగం చేయించారు. ఓట్ల కోసం కూటమి పార్టీలు వైయస్సార్‌సీపీ ప్రభుత్వంపై నిందలు మోపారు. గత ప్రభుత్వం ఏకంగా రూ. 14 లక్షల కోట్ల అప్పులు చేసిందంటూ విష ప్రచారం చేశారు. మరి ఇప్పుడు దానికి ఏం సమాధానం చెబుతారు?. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో అప్పులు:

కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో వెల్లడించిన వివరాల ప్రకారం.. వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులు రూ.2,34,225 కాగా, ప్రభుత్వ గ్యారెంటీతో కార్పొరేషన్ల ద్వారా చేసిన అప్పు మరో రూ.1,05,355 కోట్లు.

# తిరుమల సమాచారం

## సూర్యుని భగభగలు! తిరుమలకొండపై పెరిగిన ఉష్ణోగ్రతలు

**తిరుమల,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి కాలం ఆరంభంలోనే సూర్యప్రతాపం తీవ్రంగా ఉంది. మార్చి మొదటివారంలోనే తిరుమలకొండపై కూడా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. 32డిగ్రీలు నమోదు అవుతుంది. వేసవి మొదట్లోనే ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతుండటంతో భక్తులకు ఎండవేడి నుంచి ఉపశమనానికి తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు చేపట్టింది. ఇప్పటికే ఆలయం ముందుభాగం, పరిసరాల్లో ,ఆలయ మాఢవీధుల్లో తెల్లని కూల్‌పెయింట్ వేసి భక్తులు నడిచేలా చూస్తున్నారు. ఇంకా కొన్నిచోట్ల కార్పెట్లు పరచి ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు తరచూ పైపులతో నీటిని చల్లుతున్నారు. దీనివల్ల భక్తులు పాదరక్షలు లేకుండా నడుస్తుండటంతో కొంత చల్లదనం కలిగిస్తున్నారు. మొదటివారంలోనే వేసవితాపం విలవిలాడుతుంటే ఏప్రిల్,మేనెలలో వేసవిప్రతాపం మరీ ఎక్కువగానే ఉంటుందని భావిస్తున్నారు. తిరుమలకొండ చాలావరకు వేసవిలోనూ కొంత చల్లదనంగా ఉంటుంది. అలాంటిది పెరిగిన వాతావరణం, పర్యావరణ కాలుష్యంతో కొండపై కూడా వేడిగాలులు వీస్తున్నాయి. ఇప్పుడు రానున్న ఏప్రిల్, మేనెలలో వేసవిసెలవుల రద్దీ, భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఆలయానికి ముందు వైపు ,మాఢవీధుల్లో భక్తులు సేదదీరేందుకు వీలుగా తాతాల్కిక చలువపందిళ్ళు ఏర్పాటుచేస్తున్నారు. తిరుమలేశుని దర్శనానంతరం ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు ముఖ్యంగా మహిళలు, చంటిపిల్లల తల్లులు, వృద్ధులు కొంతసమయం కూర్చుని వెళుతున్నారు. ఆలయానికి పలుచోట్ల చలువపందిళ్ళు ఏర్పాటు చర్యలు తీసుకున్నారు. ఎండవేడిమినుంచి ఉపశమనం కలిగించేలా చూస్తుండటంతో భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తిరుమలకు వచ్చే అలిపిరి కాలినడక మార్గంలో మొదటిఘాట్‌లోనూ భక్తులకు ఎండవేడి తగలకుండా చలువపందిళ్ళు ఏర్పాటుచేశారు. ముఖ్యంగా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సేవలో పాల్గొనే గజరాజులు ఎండవేడికి ఇబ్బందిపడుతున్నాయి. గోశాలలో మావటి చల్లనినీటిని గజరాజులకు చల్లి కాస్త ఉపశమనం కలిగిస్తున్నారు. మార్చి 7వతేదీకే ఎండవేడి ఎక్కువగా ఉంది.



## 24న టిటిడి పాలకమండలి వార్షిక బడ్జెట్‌సమావేశం

### - మార్కెటింగ్ కొనుగోళ్లు, ఉద్యోగాల భర్తీ, నోఫ్లయింగ్‌జోన్ అంశాలపై చర్చ

**తిరుమల,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి పాలకమండలి సమావేశం ఈనెల 24వతేదీ సోమవారం తిరుమల లోని అన్నమయ్యభవనంలో జరగనుంది. 2025-26 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ఆమోదించనున్నారు. రానున్న ఆర్థికసంవత్సరానికి 5,200 కోట్ల రూపాయల వరకు ఆదాయం సముపార్జించుకునేలా రూపకల్పన చేస్తున్నారు. ఇక రానున్న ఆరునెలలకు గాను మార్కెటింగ్ కొనుగోళ్ళు, శాశ్వత ఉద్యోగాల భర్తీ, తిరుమలలో నోఫ్లయింగ్ జోన్ అంశం, భద్రత తదితర అంశాలపై చైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన చర్చచేయనున్నారు. కాగా ఇకనుండి జరగబోయే పాలకమండలి సమావేశానికి ముందే చైర్మన్ నాయుడుతో కలసి టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అజెండా తయారీ,కీలక అంశాలపై చర్చ చేసిన తరూవాత కొంతవరకు ఆమోదయోగ్యమైన అంశాలు ఆమోదించాలని నిర్ణయించారు. ఆలయంపైభాగంలో పరిసరాల్లో డ్రోన్‌కెమెరాలు కూడా నిషేధించాలని, ఆధునిక సాంకేతికతతో జామర్లు ఏర్పాటుకు చర్చించి చర్యలు తీసుకోనున్నారు.



## రేపటి నుండి తిరుమలేశుని తెప్పోత్సవాలు

**తిరుమల,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక సాలకట్ల తెప్పోత్సవాలు 9వతేదీ నుండి 13వతేదీ వరకు ఐదురోజులపాటు జరగనున్నాయి. ఈ తెప్పోత్సవాలు ప్రతిరోజూ రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు ఆలయ పుష్కరిణిలో వేడుకగా నిర్వహిస్తారు. తెప్పోత్సవాల్లో తొలిరోజు రేపు 9వతేదీ ఆదివారం సాయంత్రం సీతాలక్ష్మణ ఆంజనేయ స్వామి సమేత శ్రీరామచంద్రమూర్తిగా తెప్పలపై పుష్కరిణిలో మూడుచుట్లు తిరిగి భక్తులకు అభయమిస్తారు. రెండవరోజు మార్చి 10వతేదీ సోమవారం సాయంత్రం రుక్మిణీసమేత శ్రీకృష్ణస్వామి తెప్పపై మూడు ప్రదక్షణలు విహరిస్తారు. మూడవరోజు 11వతేదీ నుండి 13వరకు స్వామివారు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి పుష్కరిణిలో భక్తులకు అనుగ్రహిస్తారు. చివరిరోజు 13వతేదీ ఏడుసార్లు తెప్పపై పుష్కరిణిలో విహరిస్తారు. ఈ సందర్భంగా మార్చి 9,10తేదీల్లో రెండురోజులు సహస్ర దీపాలంకారసేవ, 11,12,13తేదీల్లో ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దయ్యాయి.



## మహిళల భాగస్వామ్యంతో సంపద సృష్టించొచ్చు

### -12మందికి పద్మావతి అవార్డులు ప్రదానం

**తిరుమల,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** మహిళల భాగస్వామ్యంతోనే సమాజంలో సంపద సృష్టించవచ్చని, జ్ఞాన సంపదకు మించిన సంపదలేదని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా శుక్రవారం తిరుపతి మహతి ఆడిటోరియంలో టిటిడి మహిళ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఇఒ చౌదరి మాట్లాడుతూ భారతీయ నాగరికత మొదలైనప్పటినుండి మహిళలకే పెద్దపీట వేశారన్నారు. సృష్టికి మూలం స్త్రీఅని, కుటుంబాన్ని ముందుండి నడపగల శక్తి మాతృమూర్తి సొంతమన్నారు. విద్యతోనే మహిళా సాధికతర సాధ్యమన్నారు. టిటిడి ఉద్యోగులు తమ ఇంటిని చక్కబెట్టుకున్న విధంగానే సంస్థను ప్రతిష్టను మరింత ఇనుమడింపజేయడానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా టిటిడిలోని వివిధ విభాగాల్లో అంకితభావసేవలందించిన 12మంది ఉద్యోగులకు పద్మావతి అవార్డులె ప్రదానం చేశారు. దుశ్శాలువతో సన్మానించి 5గ్రాముల వెండిడాలర్; పద్మావతి అమ్మవారి జ్ఞాపికను అందజేశారు. ఏడాది కాలంలో ఉద్యోగ విరమణ చేయనున్న 63మంది మహిళ ఉద్యోగులను జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బోర్డుసభ్యురాలు జానకీదేవి, రంగశ్రీ, డాక్టర్ రేఖ, వక్త రాజేశ్వరి,హైదరాబాద్ సిఎస్‌బి ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ బాలాలత, అర్జున్‌అవార్డు గ్రహీత జీవన్‌జీదీప్తి, ఇంద్రాణి, డాక్టర్ కృష్ణవేణి, పిఆర్‌ఒ నీలిమ, బోర్డుసెల్ డిప్యూటీ ఇఒ ప్రశాంతి, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.



## సీమ మీదుగా బెంగళూరు - గుల్బర్గా మధ్య హోలీ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,మార్చి 7,ప్రభాతవార్త:** ప్రస్తుత హోలీ పండుగ సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ రాయలసీమ మీదుగా జిల్లాల బెంగళూరు-గుల్బర్గా-బెంగళూరుల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నెంబ్ 06519ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13,14వ తేదీల్లో బెంగళూరు నుండి రాత్రి 9.15గంటలకు బయలుదేరి, మరుసటిరోజు ఉదయం 7.40గంటలకు గుల్బర్గా చేరుకుంటుంది.

వార్త


ఆలోచన అమృతంతో సమానం. ఆలోచనలేని మనిషి అన్ని విధాలా పతనమవుతాడు.

-సిసిరో

# మాటల్లోనే మహిళా రక్షణ!

భారతదేశం సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లుగా పదేపదే ఎంతో గొప్పగా చెప్పుకుంటాం. సమాజంలో పూజ్యనీయులైన మహిళల రక్షణ, సంక్షేమం విషయంలో చెప్పుకోదగిన ప్రగతిని సాధించలేకపోతున్నాం. ఇంకా చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించలేకపోతున్నాం. మరొక పక్క మహిళా భద్రత విషయంలో విఫలమవుతున్నామేమో ననిపిస్తున్నది. కొత్త చట్టాలు ఎన్నితెచ్చినా,మరెంత మంది అధికారులను నిమించినా, కఠిన చర్యలు తప్పవని పాలకులు ఎంతగా చెప్తున్నా, చట్టాలు కానీ, అధికారులు కానీ తమను ఏమీ చేయలేవనే ధీమాతో మహిళలపై నేరాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. వాస్తవంగా చదువు సంధ్యలు పెరిగే కొద్దీ విజ్ఞానం ఆర్జించే కొద్దీ మనుషుల ప్రవర్తనలోమార్పు రావాలి. మంచి ఏదో, చెడు ఏదో గుర్తించే పరిపక్వత చేకూరాలి. సభ్యతాసంస్కారాలు మరింతగా పెరగాలి. కానీ దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమనిస్తున్నామేమోననిపిస్తున్నది. మహిళలపై నేరాలు అదుపు తప్పిపోతున్నాయని చెప్పొచ్చు. ఇటీవల కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ అత్యాచారాలు, లైంగిక వేధింపుల కేసుల్లో విచారణ త్వరితగతిన చేయాలని ఉద్ఘాటించారు. మహిళా రక్షణకు ఎన్నో చట్టాలు ఉన్నా వాటి అమలులో నెలకొన్న ఉదాసీనత వల్ల వారిపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయి.ప్రేమించలేదనే నెపంతో యువతను గొంతు కోసి చంపే సంఘటనలు తరుచుగా జరుగుతున్నాయి. గత యేడాది తెలంగాణలో నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలో ఒక చెంచు మహిళను కొందరు కిరాతకులు ఇంట్లో నిర్బంధించి వివస్త్రను చేసి శరీరంపై వాతలుపెట్టి కళ్లలో, మర్మాగంలో కారం పెట్టి చిత్రహింసలు పెట్టిన సంఘటన అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఇక మైనర్ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలకు అంతే లేదు. అంతకుముందు మానసిక వికలాంగురాలైన యువతిని విజయవాడలో ఒక ఇరుకు గదిలో బంధించి ముగ్గురు కిరాతకులు అత్యాచారం చేశారు. ఇలాంటి ఘోరాలు దేశవ్యాప్తంగా ఎన్నోచోటు చేసుకొంటున్నాయి. ఇక తాము పోతే తమ పిల్లలకు దిక్కు ఉండదనే భయాందోళనతో పిల్లలను కూడా చంపి ఆత్మహత్యలకు పాల్పడుతున్న తల్లులు ఎందరో ఉన్నారు. దీనికి తోడు కుల, మత, వర్గాలకు అతీతంగా సమాజాన్ని తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతుంటే మూర్తీభవించిన మూఢనమ్మకాలు కుల వ్యవస్థపై ఉన్న భ్రమలతో నేటికీ కన్నతల్లిదండ్రులే హత్యలకు పాల్పడుతున్నారు. కుట్ర పన్ని లక్షలాది రూపాయలు సుపారిలిచ్చి కుమార్తెల పసుపు,కుంకుమలను తుడిచివేసేందుకు కూడా కొందరు వెనుకాడడం లేదు. కులాంతర వివాహాలు ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపుతున్నది. కులాంతర ప్రేమ, పెళ్లిళ్లపై జరుగుతున్న ఈ అమానుషత్వంలో గత పదేళ్లల్లో తెలుగు రాష్ట్రాల్లోనే వందలాది మందిహత్యలకు, ఆత్మహత్యలకు గురయ్యారు. ఇక అదృశ్యాల గూర్చి చెప్పక్కర్లేదు. యేటా లక్షలాది మంది మహిళలు అదృశ్యమవుతున్నారు. భారత్‌లో 2020లో ఏకంగా నాలుగు లక్షల ఇరవైమూడువేల మంది మహిళలు, డెబ్బైతొమ్మిదివేల రెండువందల ముప్పైమంది బాలికలు అదృశ్యమయ్యారు. వారిలో చాలామంది ఆచూకి ఇప్పటికీ తెలియదు. కనీసం వారు బతికి ఉన్నారో లేదో తెలియక కుటుంబ సభ్యులు పడుతున్న వేదన వర్ణనాతీతం. అయితే ఇటీవల కాలంలో సిసికెమెరాలతో నేరస్తులను పట్టుకోగలుగుతున్నారు. ఈ దారుణాలకు పాల్పడుతున్న నిందితుల్లో అధికశాతం అంతోఇంతో చదువుకున్నవారే. జరిగిన, జరుగుతున్న సంఘటనలు ఆవేదనే కాదు, ఆందోళన కలిగిస్తున్నాయి. సభ్యసమాజం తలవంచుకునేలా చేస్తున్నాయి. అయితే సంఘటనలు జరిగినప్పుడల్లా ఖండించడం పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని పాలకులు పదేపదే చెప్తూనే ఉన్నారు. ఈ విషసంస్కృతి పెరిగిపోతుందనేందుకు ఈ సంఘటనలు అద్దంపడుతున్నాయి. మరొకపక్క మహిళలపై హింసకు చరమగీతం పాడాలనే ఉద్దేశ్యంతో ఎంతో కృషి జరుగుతున్నది. మనదేశంలోనే కాదు ఇతర దేశాల్లోకూడా చట్టాలు చేస్తున్నారు. ఎన్నెన్నో పథకాలు ప్రవేశపెడుతున్నారు. అవి ఏమాత్రం సరిపోవడం లేదు. ఇప్పటికీ మన చుట్టూ సమాజంలో లక్షలాది మంది మహిళలు పలురకాల హింసలకు గురవుతున్నారు. ప్రపంచంలోని అన్నిదేశాల్లో స్త్రీ,పురుషుల మధ్య అసమానతలు లెక్కగడితే మహిళలను దేవతలా కొలిచే సంప్రదాయం మన భారతావనిలోనే ఉన్నది. కానీ దురదృష్టవశాత్తు మహిళలపై జరుగుతున్న హింసలో భారత దేశం అగ్రస్థానంలో ఉందని చెప్పొచ్చు.ఏదిఏమైనా మాట లతో కాక మహిళా రక్షణ చేతల్లో చూపాలి. ఈ భారమంతా పాలకులపైనే వేయకుండా స్వచ్ఛంద సంస్థలు కూడా ఇందులో భాగస్వామ్యం కావాలి. సమాజం కూడా ఆలోచించాలి. కేసుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని తిరుగులేని సాక్ష్యాలు సేకరించి నేరస్తులు ఏ పరిస్థితుల్లోనూ తప్పించుకోకుండా కోర్టుల ముందు రుజువు చేసి శిక్షలువేయించాలి. అవసరమైతే చట్టాలను మరింత పటిష్టంచేయాలి.అప్పుడే నేరస్తుల్లో చట్టమన్నా, పోలీసులన్నా భయభక్తులు ఏర్పడతాయి.అలాగే సంక్షేమం విషయంలో కూడా మాటల్లోకాక చేతల్లో చూపాలి. చదువుకొని జీవితాన్ని చక్కదిద్దుకోవాలనే తపన ఈనాటి బాలికల్లో ఎక్కువగా ఉన్నా పేదరికంతోపాటు ఎన్నో సామాజిక పీడనలు ప్రతిబంధకాలుగా మారుతున్నాయి. రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాల్సిన తరుణమిది.

యుద్ధానికి కారణాలు ఎవరూ అన్వేషించరు. ఫలితం ఏమిటనే అందరూ ప్రశ్నిస్తారు.



సెనెకా

మానవ నాగరికతను చాలావరకు ప్రభావితం చేసేది ఉత్తమ మహిళలే.



ఎమర్సన్

# ప్రకటనలతో ధరలు తగ్గవు

***నిత్యావసర వస్తువుల చట్టాన్ని తీసుకువచ్చారు. అయినా ఫలితం లేకుండాపోతున్నది. ఇక కూరగాయల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో కూరగాయల సాగు గణనీయంగా తగ్గిపోయింది. రేట్లు బీదాబిక్కే కాదు సామాన్యులు కూడా అందుకోలేనంతగా పెరిగిపోయాయి. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచని నల్లధనస్వాములకు ఏ వస్తువు ధర ఎంత పెరిగినా చీకూచింత ఉండకపోవచ్చునేమోకానీ కూలీ, నాలి చేసుకునేవారు, రెక్కాడితే డొక్కాడనివారు నెలజీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి, పరిమిత ఆదాయ వర్గాలదే సమస్య అంతా. ఇప్పటికైనా పాలకులు మనసుపెట్టి ఆలోచించాలి. ధరలను అదుపులో పెట్టేందుకు త్రికరణ శుద్ధిగా ప్రయత్నాలు చేయాలి.***

**దామెర్ల సాయిబాబ**

'పదాల కన్న గొప్పది వాక్‌శక్తి, వాక్‌శక్తికన్న గొప్పది మనసు, మనసుకన్న గొప్పది సంకల్పం. మన పాలకుల్లో ఆ సంకల్ప లోపం కారణంగానే ప్రజలకు ఇక్కట్ల మీద ఇక్కట్లు వచ్చిపడుతున్నాయేమోననిపిస్తున్నది. ఇతర సమస్యల మాట ఎలా ఉన్నా రోజురోజుకూ పెరిగిపోతూ ప్రజాజీవితాలను నరకప్రాయంచేస్తున్న నిత్యావసర వస్తువుల ధరలను అదుపులోకి తెచ్చే ఆలోచన కానీ, ప్రయత్నం కానీ త్రికరణశుద్ధిగా జరగడం లేదు. ధరల నియంత్రణకు, సమీక్షలకు, సమావేశాలకు కొరతలేదు. కమిటీల మీద కమిటీలు వేస్తున్నారు. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదంమోపుతాం, అవసరమైతే ఎస్మాచట్టాన్ని ప్రయోగిస్తాం అంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నా కానీ ఇవేమీ దళారులు పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. ప్రస్తుత పాలకులేకాదు, ఏపార్టీ అధికారంలో ఉన్నా ధరలు పెరగడం, వాటిని నియంత్రిస్తామని చెప్పడం, అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదిరించడం ఒక రివాజుగా మారిపోయింది. ఈ విషయంలో గతంలో ఎప్పుడూ పాలకులు చర్యలు తీసుకోవడం లేదని చెప్పడం లేదు. రకరకాల చట్టాలు తెచ్చారు. బ్లాక్‌మార్కెటీర్లను జైళ్లకు పంపించారు. ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా గడగడలాడిన సందర్భాలు లేకపోలేదు. కానీ అవిరానురానుతగ్గిపోయాయి. అధికారులను వారివారి విధులను స్వేచ్ఛగా చేయనీయడం లేదేమోననిపిస్తున్నది. అన్నింటిలోనూ మితిమీరిన రాజకీయ జోక్యం, తమ సిఫారసులకు రాజకీయ ఒత్తిడిలకు తలొగ్గని సమర్థులైన అధికారులను బదలీ వేటుతో శంకరగిరి మాన్యాలు పట్టించడం ఆరంభమైంది. అందుకే సమర్థులు, నీతివంతులైన అధికారులు కొందరు ఉన్నా తమకెందుకు ఈ తలనొప్పి అని సర్దుకుపోవడమే సౌఖ్యం అన్నట్లుగా ఉద్యోగాలు నిర్వహించుకుంటున్నారు. మరొకపక్క అధికారుల్లో కూడా అంకితభావం తగ్గిందనే చెప్పొచ్చు. అధికశాతం ఉద్యోగులు బిల్లు, బెల్లు అన్న తీరులో వ్యవహరిస్తున్నారు. దీనికితోడు రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు, మరికొందరు అక్రమ వ్యాపారస్తులతో మమేకం అవుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో అయితే నాయకులే కుటుంబ సభ్యుల పేరుతో స్వయంగా వ్యాపారం చేస్తున్నవారు కూడా ఉన్నారు. ఇదేమీ కొత్త విషయంకాదు. ఇప్పటికిప్పుడు ప్రారంభమైంది కూడాకాదు. కానీ ఈసంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్న విషయం. రాజకీ యమే వ్యాపకంగా జీవనం సాగించేవారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. డబ్బుసంపాదనే ధ్యేయంగా మారుతున్నది. ఎన్నికలు కూడా అలా రూపాంతరం చెందుతున్నాయి.ఇందులో ప్రజల బాధ్యత కూడా కొంత ఉందని చెప్పకతప్పదు. దీంతో ఎన్ని కేకలు పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీ చేయలేవనే ధీమా ఈ అక్రమ వ్యాపా రాల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. ధరలు పెరగడానికి ముఖ్యకారణాల్లో ఇదొకటి. ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలం కూడా ఉందనేది నిర్వివాదం. ప్రస్తుతం బియ్యం ధరలనే తీసుకోం డి. బహుశా స్వాతంత్ర్యం వచ్చి నప్పటి నుంచి ఈ ధరలు లేవనే చెప్పొచ్చు.సన్నబియ్యం కిలోఅరవై, డెబ్బైరూపాయలు దాటిపోయింది. ఇక కంది, శెనగ లాంటి పప్పుదినుసుల పరిస్థితి చెప్పక్కర్లేదు. ప్రభుత్వం పేదలకు సబ్సిడీలో అంది స్తున్న బియ్యం తిరిగిపాలిష్ చేసుకొని కొంత మార్కెట్‌లోకి వస్తే మరికొంత విదేశాలకు తరలిపోతున్నది.నిరోధించేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడం లేదు. పప్పుదినుసులే కాదు పేదలు నిత్యం వాడే కారం, ఉప్పు, నూనెలువంటి ధరలు కూడా

## ఒక్క మాట

ఆకాశాన్ని అంటుతున్నాయి. నియంత్రణ కమిటీలు పెట్టినా అవి సమీక్షలతో కాలం గడుపుతున్నాయి. తెలుగురాష్ట్రాలనే కాదు దేశవ్యాప్తంగా కూడా వరిసాగు బాగా విస్తరించింది. దిగుమతులుకూడా ఇబ్బడిముబ్బడిగా వచ్చాయి. నిల్వచేసుకోవడానికి గోదాముల కొరత ఏర్పడింది. ఇలాంటి పరిస్థితుల్లో కూడాబియ్యం ధరలు ఆకాశానికి అందడం అంతుబట్టడం లేదు. ఇక ఈసారి మిర్చికూడా విస్తారంగానే పండింది. వేలకొద్ది క్వింటాళ్లు మార్కెట్లోకి వచ్చేశాయి. రేటు మాత్రం పాతాళలోకానికి చేరుకున్నది. రైతులకు దిక్కుతోచడం లేదు. గత యేడాది ఇదేసమయంలో ఇరవైఐదువేల వరకు అమ్మిన మిర్చి క్వింటాలుకు ఇప్పుడు అందులో సగం కూడా అమ్మడం లేదు. ఇంకొక పక్క కారంధరలు మాత్రం ఏమాత్రం తగ్గలేదు.ఈధరలు హెచ్చుతగ్గులుగా ఉన్నప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకొని రైతులకు తాము ప్రకటించిన కనీస మద్దతు ధరకు కొంటూ వినియోగదారులకు అందుకు అనుగుణంగా సర సమైన ధరలకు అందించే ఏర్పాట్లు గతంలో చేసేవారు.ఇప్పుడు అదిపూర్తిగా మరిచిపోయారనే చెప్పొచ్చు. ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు పటిష్టమైన ఒక వ్యవస్థను మన పెద్దలు ఏర్పాటు చేశారు. కానీ ఆవ్యవస్థ కూడా రానురాను నిర్వీర్యమైపోయింది. ప్రజలకు నిత్యం అవసరమయ్యే సరు కుల కొరత ఏర్పడినప్పుడు సామాన్యులకు అందుబాటులో లేకుండా ధరలు పెరుగుతున్నప్పుడు ఒక పద్ధతి ప్రకారం ప్రజలకు కొంతమేరకైనా సరుకులు అందించేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేశారు.కాలక్రమేణా అదే ప్రజాపంపిణీ వ్యవస్థగా రూపాంతరం చెందింది. మన దేశానికి సంబంధించినంత వరకు 1881ప్రాంతంలో తీవ్ర క్షామం ఏర్పడి సరుకు లభించకపోవడం, లభించినా కొనే ఆర్థికపరిస్థితి లేకపోవడంతో అనేక మంది ఆకలితో అసువులు బాయడంతో ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం ఈ సమస్యను అధిగమించేందుకు ఆకలి చావుల నుండి బీదాబిక్కి ప్రజలను కాపాడేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఆనాడు ఆహార కొరతలకు మూలకారణమైన కరవులు, ఆ కరవులు ఎందుకు వస్తున్నాయి?ఎలా నివారించాలి? ఆహార ధాన్యాలను ప్రజలకు అవసరమైన ధరలకు ఎలా అందుబాటులో ఉంచాలి? తదితర అంశాలపై అధ్యయనం చేసిన కమిటీ కొన్ని సూచనలు చేసింది. అయితే బ్రిటిష్ ప్రభుత్వం ఆ సూచనలను ఆనాడు అంతగా పట్టించుకోలేదు. అప్పుడప్పుడు పరిస్థితులకు అను గుణంగా కొన్ని చర్యలు చేపట్టినా ఆ కమిటీ చేసిన సూచ నలు మాత్రం అమలుకు నోచుకోలేదు. 1943లో ఏర్పడిన తీవ్రక్షామం దేశవ్యాప్తంగా ఎంతో మంది చనిపోగా ఒక్క బెంగాల్‌లోనే ముప్పైఐదు లక్షలమందికిపైగా ఆకలితో ప్రాణాలు కోల్పోవడంతో బ్రిటిష ప్రభుత్వం బెంబేలెత్తింది. అప్పుడు ఆ కమిటీ చేసిన ప్రతిపాదనలను బయటకు తీశారు. ఆనాటి నుంచి అంతో,ఇంతో అమలు చేస్తూనే ఉన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా కొనసాగించారు. ఒక పక్క అది కొనసాగిస్తూ అక్రమ నిల్వలు పెరగడం, కృత్రిమ కొరత సృష్టించడం, రేషనింగ్ సరుకుల సేకరణ సమస్యగా మారడం మరొకపక్క రైతులకు గిట్టుబాటుధర రాకపోవడం, వ్యాపారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడే పరిస్థితులు ఏర్పడ్డాయి. వీటిని అధిగమించేందుకు 1965లో భారత ఆహారసంస్థ (ఎఫ్‌సిఐ)ను ఏర్పాటుచేశారు. మార్కెట్లో ధరలు పడిపోయినప్పుడు రైతులు నష్టపోకుండా వారి వద్దనుండి ప్రభుత్వంప్రకటించిన కనీస మద్దతు ధరకు ఎఫ్‌సిఐ కొనుగోలుచేస్తుంది. అలాగే మిల్లర్లుకొనుగోలు చేసిన ధాన్యంలో కొంత శాతం ఎఫ్‌సిఐకి విధిగా ప్రభుత్వం ప్రకటించిన ధరలకు లేవిగా ఇవ్వాల్సిందిగా నిబంధన విధించారు. అలా ఉత్పత్తిదారులు నష్టపోకుండా ఇటువినియోగదారులకు భారం పడకుండా ధరలు అదుపులో ఉంచేందుకు ఇంకొక పక్క పేద,బడుగు,బలహీనవర్గాలకు సబ్సిడీ కింద అందించే కార్యక్రమంలో ఎఫ్‌సిఐ కీలకపాత్ర వహించింది. అలాగే ధరలను అదుపు చేసేందుకు నల్లబజారుకు తరలకుండా కట్టుదిట్టమైన చర్యలుచేపట్టారు.అందులో భాగంగానే నిత్యావసర వస్తువుల చట్టాన్ని తీసుకువచ్చారు.అయినా ఫలితం లేకుండాపోతున్నది. ఇక కూరగాయల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో కూరగాయల సాగు గణనీయంగా తగ్గిపోయింది. రేట్లు బీదాబిక్కే కాదు సామాన్యులు కూడా అందుకోలేనంతగా పెరిగిపోయాయి. ఉన్న డబ్బును ఎలాఖర్చుపెట్టాలో తోచని నల్లధనస్వాములకు ఏ వస్తువు ధరఎంత పెరిగినా చీకూచింత ఉండకపోవ చ్చునేమోకానీ కూలీ,నాలి చేసుకునేవారు.రెక్కాడితే డొక్కాడనివారు నెలజీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి, పరిమిత ఆదాయవర్గాలదే సమస్య అంతా. ఇప్పటికైనా పాలకులు మనసుపెట్టి ఆలోచించాలి.ధరలను అదుపులో పెట్టేందుకు త్రికరణ శుద్ధిగా ప్రయత్నాలు చేయాలి. ●

# వన్యప్రాణుల మనుగడతోనే మానవాళి ఉనికి!

**బి.మధు**

ప్రకృతి సహజ అందాల విందులు ఆరబోస్తున్న అటవీ సంపద పర్యావరణ వ్యవస్థను కాపాడడం జరుగుతున్నప్పటికీ మానవ తప్పిదాలతో వన్యప్రాణుల సంఖ్య తగ్గడం, జీవ వైవిధ్యానికి విఘాతం కలగడం జరుగుతున్నది. అన్నిరకాల వృక్ష జంతు జాతులతో మనిషి కలిసి స్నేహంగా జీవితాలను గడపని యెడల రాబోయేతరాలు భారీమూల్యం చెల్లించాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వన్యప్రాణుల సమతుల్యత దెబ్బతినకుండా వాటిని రక్షించుకుంటూ, జీవవైవిధ్యానికి పట్టం కట్టవలసిన సమయం ఆసన్నమైనది. భూమిపై సహజంగా జీవితాలను గడుపుతున్న అనేక రకాల జీవరాసులను పరిరక్షించుకోని ఎడల పలు జాతులు అంతరించే ప్రమాదంతోపాటు మానవ ఉనికి కూడా ప్రశ్నార్థకంగా మారుతుందని అందరం తెలుసుకోవాలి. పర్యావరణ వ్యవస్థను కాపాడడం, జీవవైవిధ్యాలను సంరక్షించడం, సహజ ప్రక్రియలను నియంత్రించడం, మానవ జాతికి కనీస అవసరాలు తీర్చడం, సుస్థిరాభివృద్ధిను చేరడానికి వన్యప్రాణులు అమూల్య సేవలను అందిస్తున్నాయి. అడవుల్లో దాదాపు 60,000 వృక్ష జాతులు, 80 శాతం ఉభయచర జాతులు, 75శాతం పక్షిజాతులు ప్రపంచవ్యాప్త 1.6 మిలియన్ల ప్రజలకు నేరుగా నిత్యావసరాలను తీర్చుతున్నాయి. నేటి జీవజాతుల్లో దాదాపు ఒక్క మిలియన్ వరకు అంతరించే అంచున ఉన్నాయని భయంకర వాస్తవమే నిజమైతే మానవ శాంతియుత జీవనం బుగ్గిపాలు కావడం తప్పనిసరి. భూమిని, భూగ్రహంపై సహజంగా జీవిస్తున్న జీవరాశులను కాపాడకపోవడం మన కనీస కర్తవ్యం అని తెలపడంతో పాటు జీవవైవిధ్య పరిరక్షణకు అవసర నిధులు కూడా సహకరించడం ప్రధాన అంశమని ఐరాస పేర్కొంటున్నది. ప్రపంచ సగంజిడిపి ప్రకృతిసంపద మీదనే ఆధారపడి ఉంటున్నది. జీవవైవిధ్య పరిరక్షణకు లేదా పునర్నిర్మాణానికి ప్రతి ఏటా 143 బిలియన్ల డాలర్ల నిధులను ప్రపంచ దేశాలు అందిస్తున్నాయని, ఈ సత్కార్య నిర్వహణకు 824 బిలియన్ డాలర్లు అవసరం అవుతాయని, కనీసం ఏడాదికి 500బిలియన్ డాలర్లు అయినా ప్రపంచదేశాలు వెచ్చించాలని ఐరాస ప్రధాన కార్యదర్శిపేర్కొనడం విశేషం. ప్రపంచ మానవాళి ఆయురారోగ్యాలకు జీవవైవిధ్యంతో పాటు పర్యావరణ వ్యవస్థల సమతుల్యత అవసరం అవుతాయని, వీటిసాధనకు అవసరమైన ఆర్థిక నిధులు అందించారని ప్రపంచ దేశాలను, ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలను కోరడం జరుగుతున్నది. వన్యప్రాణులను కాపాడే సంస్థలు లేదావ్యక్తులను గుర్తించడం, ఆర్థిక నిధుల సేకరణ, ప్రభుత్వాల చొరవ, ప్రజల సహకారం, ఎన్జీవోల చొరవ లాంటివి నిర్వహించాలి. జీవవైవిధ్య పరిరక్షణతో ఆహార భద్రత, ఔషధాల లభ్యత,శుద్ధ జలాలు/పీల్చే గాలులు,వాతావరణ సానుకూల మార్పులు సమకూరుతాయి.ఈ విషయాలను నేటి మనిషి పెడచెవిన పెట్టి విధ్వంసానికి పాలుపడితే రేపటి తరం మనుగడ ప్రశ్నార్థకం అవుతుంది. ●

# ప్రజావాక్కు



### ఆన్‌లైన్‌లో మురికి ఉప్పెన

ఆన్‌లైన్ ద్వారా మురికి యధేచ్ఛగా ప్రవహిస్తోంది. ఇది సామాజిక సమస్యగా పరిణమిస్తోంది.బూతులు, హింస, వెకిలితనం లాంటివి ఏ అడ్డూ ఆపులేకుండా ఉప్పెనలా ముంచేస్తున్నాయి. దేశంలో ఈ విపరీత పోకడను ఎలా నియంత్రించబోతున్నారంటూ సుప్రీం కోర్టు ప్రభుత్వాన్ని అడిగింది. నిజానికి ఆన్‌లైన్‌లో సామాజిక వ్యతిరేక పోకడల్నినియంత్రించడం ఒక పెద్దసవాల్. కంటెంట్ తయారీదారులు, వాటిని అందిస్తున్న ప్లాట్ ఫారాలు స్వీయ నియంత్రణ పాటిస్తాయని భావించడం ఒట్టి మాట. ఏదో రకంగా నలుగురి దృష్టిలో పడాలి,వారి బలహీనతల్ని వాడు కొని లాభపడాలి అన్న ఉద్దేశ్యం తప్ప,వాటికి ఇంకే ఆలోచన, బాధ్యత ఉండదు. ప్రభుత్వం దగ్గర వాటిని నియంత్రించే వ్యవస్థ, ఏర్పాట్లు ప్రస్తుతానికైతే లేవు. ఆ దిశగా ఆలోచించడం ఇప్పుడు అత్యవసరమైపోయింది.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### విఫలమైన శాంతి చర్చలు

ట్రంప్‌తో శాంతిచర్చలు నచ్చక వెనుదిరిగిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అమెరికా తనసైనిక సాయం చేయననే సరికి తాను మొదట్లో చాలా తొందరపడ్డానని గ్రహించి అగ్రరాజ్యానికి తలవంచి తాను ట్రంప్ నాయకత్వంలో నడుస్తానని ఆయన ఆదేశించినట్లు తన దేశంలోని ఖనిజాలను అప్పగించేందుకు సిద్ధమని వైట్‌హౌస్‌లో జరిగిన వాగ్యుద్ధంపై విచారాన్ని వ్యక్తంచేస్తూ అనేకమెట్లు దిగివచ్చాడు.యూరోపియన్ యూనియన్ తనకు అండగా నిలిచినా అగ్రరాజ్యానికి అంగ ప్రదక్షిణ చేయక తప్పలేదు. దీనితో రష్యా, ఉక్రెయిన్ మధ్య సయోధ్య కుదిరినట్టేనా? మూడేళ్ల మారణహోమానికి ముగింపు పలికించారనిఆశిద్దామా?

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### రోడ్ల నిర్మాణం జరగాలి

సూర్యుని ఎండ సాయంత్రం పూట తిరిగి అంతరిక్షంలోకి వెళ్లిపోవాలి. దీనినే హీట్‌బ్యాలన్స్ అంటారు. లేనట్లయితే భూమిమీద ఉష్ణోగ్రతలు పెరిగిపోతాయి. సిసి రోడ్ల వలన హీట్ బ్యాలన్స్ జరగదు. అందువలన సిసి రోడ్లను నిషేధించి డాంబర్ రోడ్లు మాత్రమే వేయాలి. సిసి రోడ్ల మీద వాహనదారులు పడిపోతే తలపగిలి చనిపోయే అవకాశం ఉంది. శాస్త్రియ పద్ధతిలో రోడ్ల నిర్మాణం జరగాలి.

-పుట్లూరి రాంనర్సిహా రెడ్డి, నల్లగొండ జిల్లా

### తగ్గుతున్న ప్రభుత్వ పాఠశాలల సంఖ్య

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఉపాధ్యాయుల ప్రాతినిధ్యం కోసం మూడు ఎమ్మెల్సీ సీట్ల కోసందిగ్విజయంగా ఎన్నికలు జరిగాయి. ఫలితాలు కూడా వెల్లడి అయ్యాయి. ఉపాధ్యాయుల తరఫున ఈ ఎమ్మెల్సీలు మేధావి వర్గం కనుక ఆలోచించి సమాజానికి, విద్యార్థులకు, విద్యార్థినీలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు మేలు కలిగేలాంటి సూచనలు సలహాలను తెలియజేయాలి. నేటి ప్రజలు ఎందుకో గాని పల్లెల్లో ఉండడం లేదు.పట్టణాలకు చేరుకుంటున్నారు. ప్రభుత్వపాఠశాలలో చదివించడానికి ఇష్టపడడం లేదు ప్రైవేటు కార్పరేట్స్ కళాశాలలో స్కూల్లో చదివించడానికి ఇష్టపడుతున్నారు. విద్య అనేది వ్యాపారం కాదు గనుక లాభనష్టాల గురించి ఆలోచించకుండా పేదల్లో నిరుపేదలకు ఎలాంటి విద్యకు నోచుకోని వ్యక్తుల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధుల పైనఉన్నది.కనుక సలహాలు సూచనలు మండలసభ్యులివ్వాలి.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### బదలీల్లో పెర్ఫార్మెన్స్ పాయింట్స్ తొలగించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బదలీలను పారదర్శకంగా నిర్వహించేందుకు పాఠశాల విద్యాశాఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయ బదలీల నియంత్రణ ముసాయిదా చట్టం 2025ను రూపొందించి డ్రాఫ్టును ఇటీవల విడుదల చేసింది.ఇందులో మార్పులూచేర్పులూ అవసరం. ఉపాధ్యాయ బదలీ చట్టం డ్రాఫ్ట్‌లో టీచర్ పర్ఫార్మెన్స్ పాయింట్స్ గురించి తెలిపారు. వాటిని ఏవిధంగా కేటాయిస్తారో తెలపలేదు. పర్ఫార్మెన్స్ పాయింట్స్ పూర్తిగా తొలగించాలి కేవలం సర్వీస్ పాయింట్స్, స్టేషన్ సీనియారిటీ పాయింట్స్‌లతో మాత్రమే బదలీలు చేపడితే అందరికీ సమన్యాయం జరుగుతుంది.

-వాసిలి సురేష్ ,నెల్లూరు జిల్లా

### చెత్త నిర్వహణలో నిర్లక్ష్యం

ఏపిలోని నగర మున్సిపాలిటీ,కార్పొరేషన్‌లు గతంలో గృహాలు నుండి వచ్చే చెత్తని వసూలు చేయుటకు తీసుకున్న ప్రత్యేక చెత్తపై పన్ను అదనుగా వసూలు చేశాయి. అది విపరీతమైన ఆదాయం.నూతన బాధ్యతలు చేపట్టిన ప్రభుత్వం దాన్ని రద్దు చేసి ప్రజల మన్ననలు పొందింది. ఐతే ప్రస్తుతం వీధుల్లో క్లీనింగ్, వాహనాల ద్వారా చెత్త వసూలు చేయడం కొన్ని చోట్ల పద్ధతిలో జరగక, దిగువ సిబ్బంది పనిలోపంతో పారిశుధ్యం కొత్త సమస్యను తెచ్చాయి.

-బొల్లోజు మేఘానధం, విశాఖపట్నం

# మహిళలపై వివక్ష ఇంకెంతకాలం?

**మన్నారం నాగరాజు**

ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు సంచరిస్తారు అని మనం ప్రపంచానికి సందేశం అందించినప్పటికీ, వేల సంవత్సరాలుగా వేళ్లూనుకుని ఉన్న మన పురుషాధిక్య సమాజం స్త్రీపట్ల వివక్ష చూపుతూనే ఉంది.పురుషాహంకారానికి, సామాజిక కట్టుబాట్లకు మహిళ బలవుతూనే ఉంది. కుటుంబ ప్రతిష్ట అనే పంజరంలో స్త్రీని బందీని చేసి రక్షణ కల్పించామని సంబరపడుతుంది సమాజం. కాని ఆ రక్షణ ఎంత సురక్షితం?ఇప్పుడు పితృస్వామిక సమాజంలో స్త్రీలు ప్రతిచోటా రాజకీయ అసమానతలకు అణచివేతలకు గురవుతున్నారు. ఈ సమాజంలో ఆర్థిక వ్యత్యాసాలున్నాయి. ఉన్నవాళ్లు, లేనివాళ్లు అని రెండుగా చీలిపోయిన సమాజం ఇది. నేడు ధనిక వర్గాలలోనూ శ్రామిక వర్గాలలోనూ స్త్రీ, పురుషులు సమానులు కారు. ఈ భారత దేశంలో ఎక్కడైనా స్త్రీలు వివక్షకు గురవుతూనే వున్నారు. స్త్రీలు, విద్య కోసం ఆత్మరక్షణకోసం, రాజకీయ అస్థిత్వం, ఆస్తికోసం సమానత్వం కోసం పోరాటాలు చేస్తూనే వున్నారు. ఈ పోరాటాలకు మనదేశంలో సంస్కరణోద్యమంలోనే బీజాలు పడ్డాయి. స్త్రీలు విద్యావంతులైతే తమ సమస్యలు తామే పరిష్కరించుకుంటారని, భావించి పూలే తన భార్య సావిత్రిబాయికి చదువు నేర్పించి ఏకంగా ఆమె చేత నిమ్నకులాల పిల్లలకోసం పాఠశాలలు తెరిపించారు. వితంతు స్త్రీలను చేరదీసి విద్యాబుద్ధులు నేర్పించి పునర్ వివాహాలు జరిపించారు. భారతదేశంలోనే తొలిమహిళా టీచర్ అయిన సావిత్రిబాయిపూలే, బహుజనులను బానిసత్వం నుంచి విముక్తి చేసేందుకు సమాజానికి జ్ఞానబోధ చేసిన బహుజన సమాజ స్వాప్నికురాలు సమాజంలో శూద్ర శోషిత వర్గాల మహిళలకు సామాజిక న్యాయపోరాటం నేర్పిన మహిళోద్యమ పతాక సావిత్రిబాయిపూలే. ఇకస్త్రీ పురుషులు సమానులే. శారీరకమైన తేడాలు మినహా వారిరువురికి సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాలతో సహా అన్నిరంగాల్లోనూ ఇంటిపని, పిల్లల పెంపకంలోను సమానమైన హక్కులు సాధ్యతలు ఉన్నాయి.భారతదేశాన్ని భరతమాత అనే కొలిచే దేశంలో అందరికి స్వాతంత్ర్యం అనేది బూటకమే. ఈ దుస్థితికి కారణం పురుషాధిక్యాన్ని భరిస్తూ ఉండడమే. ఇంట్లో అబ్బాయిలకు ఉన్న స్వేచ్ఛ అమ్మాయిలకు ఇవ్వకుండా వారి ఆలోచనలకు గౌరవం ఇవ్వకుండా చిన్నతనం నుండే ఆంక్షలు విధిస్తూ, తనను అబలగా మార్చాలనే బాల్యం నుంచే అణగ దొక్కుతున్నారు. మహిళా హక్కులకు ప్రాధాన్యం ఇస్తూ రూపొందించిన హిందూ కోడ్ ముసాయిదా బిల్లు 1947 నవంబర్లో సెలెక్ట్ కమిటీ అంబేద్కర్ పంపించారు. ముసాయిదాబిల్లుపై ఫిబ్రవరి 11 నుంచి అదే ఏడాది సెప్టెంబర్‌లో 14 వరకు చర్చజరిగింది. ఈవిప్లవాత్మక ముసాయిదా బిల్లును చూసి సంప్రదాయవాదులు గగ్గోలు పెట్టారు. 1952లో లోక్‌సభ ఎన్నికల తర్వాత బిల్లును ఆమోదింపచేస్తానని అప్పటి ప్రధాని నెహ్రూ హామీ ఇచ్చారు. 75ఏళ్ల ప్రజా స్వామిక పాలనలో కేవలం ఒక మహిళా ప్రధాని, ఇద్దరు మహిళా రాష్ట్రపతి అంతే. మిగతా వారంతా మగవారేఅంటే మన దగ్గర ఎంత పురుషాధిక్యత ఉందన్న విషయం బహిరంగంగానే అర్థం అవుతుంది. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి75 ఏళ్లు గడిచింది. అయినా నేటికీ మహిళలకు




మాత్రం స్వేచ్ఛా, సమానత్వం ఇంకా అందని ద్రాక్షగానే ఉన్నాయి. ఇప్పటికీ వారిని వంటింటికే పరిమితం చేయాలని భారతదేశ సమాజం కోరుకుంటున్నట్లుగా అనిపిస్తుంది. మహిళలు కేవలం పిల్లలను కనేయంత్రాలుగానే మగవాళ్లు చూస్తున్నారు. స్త్రీలకు పీడనతప్ప మరేమీ లేదని రాజ్యాంగ రచన సమయంలో అంబేద్కర్ గ్రహించారు. రాజ్యాంగం స్త్రీ,పురుషులను సమానంగా గుర్తించి గౌరవిస్తోంది. స్త్రీలు అణచివేయబడుతున్నారని ఈ విషయాన్ని గమనించి స్త్రీల అభివృద్ధికి రాజ్యం నిర్వహించాల్సిన కర్తవ్యాలను సూచించింది. ఆర్టికల్ 15(3) ప్రకారం స్త్రీల అభి వృద్ధి ఉన్నతికి రాజ్యంప్రత్యేక చట్టాలు చేయవచ్చు. ఆర్టికల్ 39(బి) ప్రకారం సమాన వేతనం చెల్లించాలి. ఆర్టికల్39(ఎ) ప్రకారం స్త్రీ పురుషులకు సమాన జీవనఉపాధి కల్పించాలి. ఆర్టికల్ 39(సి) ప్రకారం స్త్రీ పురుషుల కార్మికుల ఆరోగ్య శక్తి పరిరక్షణకు కృషిచేయాలి. ఈ రెండు ఆదేశిక సూత్రాలు 15ఎ (ఈ) ప్రకారం స్త్రీ గౌరవ పరిరక్షణకు ప్రతి పౌరుడు కృషి చేయాలి. భారతదేశంలో ప్రతి విషయంలో రాజకీయాలు చోటు చేసుకోవడం ద్వారా అభివృద్ధి కుంటుపడుతుంది. మహిళలకు సమానత్వం, స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను ఇచ్చేందుకు స్వాతంత్రోద్యమ కాలంలో బీజాలు పడ్డాయి. సంఘ సంస్కర్తలు మహిళలకు కూడా అన్నిరంగాల్లో అర్థభాగం ఇవ్వాలని సూచించారు. చేతిరాత తలరాతల్లో కూడాసమాన అవకాశాలు లేకుండాపోయాయి. సకల ఆచారాలు, మతాల్లోనూ పితృస్వామిక భావజాలం కారణంగామహిళలకు రెండవ స్థానాన్ని కల్పించబడింది. నేటికి కూడా 33 శాతం రిజర్వేషన్ అమలు కాకపోయింది అనేది నగ్నసత్యం. మహిళా దినోత్సవం పేరు వింటానికి బాగుంటుంది. ఆ ఒక్కరోజు మహిళలను గౌరవించినంత మాత్రాన సరిపోదు. మహిళ మంచికి మమతలకు నెలవు. తనకు ఎన్ని బాధలున్నా నలుగురిలో ఎంతో గుంభనంగా ఉంటుంది. అహర్నిశలూ తన కుటుంబం కోసమే పాటుపడుతూ ఉంటుంది. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ఎన్నో విజయాలను చవిచూస్తోంది. ఆకాశంలో సగం మీదేనంటారు. అవనిలో చోటే లేకుండా చేస్తారు. ఇటీవల జరిగిన ఉదంతాలను చూస్తే మహిళలకు అసలు రక్షణ ఉందా! అనిపిస్తుంది.ఏటికేళ్ళు దొర్లిపోతూనే ఉంటాయి. మహిళల పరిస్థితిలో మార్పు మాత్రం ఇసుమంత కూడా కనిపించదు. మరిక మహిళా దినోత్సవ స్ఫూర్తి ఎక్కడికి పోతోంది. ఈ పరిస్థితి ఒక్క మనదేశంలో మాత్రమే కాదు. ప్రపంచ దేశాలన్నిటా ఇదే పరిస్థితి. మహిళా దినోత్సవం పేరుతో మహిళలు అన్ని రంగాల్లో సాధించిన విజయాలను చెప్పుకుని పొంగిపోవడంతో సరిపెట్టేసుకుంటే కుదరదు.అసలైన హక్కుల సాధనకు ప్రపంచవ్యాప్తంగా ఉద్యమించాలి. మగువలపై వివక్షను తొలగించేందుకు అంతర్జాతీయ స్థాయిలో ఆలోచించాలి. స్థానిక ప్రాంతాల నుంచి పోరాటాలను చేపట్టాలి. లింగవివక్షకు వ్యతిరేకంగా కార్యాచరణ చేపట్టాలని ప్రతి మహిళా దినోత్సవాన నాయకులంతా ప్రతిజ్ఞ చేస్తారు. ఇది ఎంతవరకు అమలు జరిగింది ఎవరికి వారే ప్రశ్నించుకోవాలి! ఈ మాటలు, ఈ చేతలు ఒక్క మహిళా దినోత్సవానికే పరిమితమైతే మహిళల దుస్థితి ఎప్పటికీ మారదు!ఈ పోరాటం ఇంటినుంచే ప్రారంభం కావాలి.తమకు సరైనవిలువ, గౌరవం ఇవ్వాలనే డిమాండ్ తీసుకురావాలి. హక్కుల్ని సాధించుకోవడమే కాదు, చట్టసభల్లో సగం స్థానాలు సంపాదించుకునే స్థాయికి మహిళలు ఎదగాలి. రోజురోజుకు స్త్రీలపై హింస రకరకాల రూపంలో పెరిగిపోతూఉంది. ఇలాఎందుకు జరుగుతుంది? ముందు తరాల వారికి హింసలేని సమాజాన్ని అందించలేమా? ఏదిఏమైనా మహిళల ఆలోచనల్లో ఎదగాలన్న తపన రావాలి. వారిని అన్నివిధాల ప్రోత్సహించే బుద్ధి మగవాళ్లకురావాలి, మహిళలకు పూర్తిభద్రత కలిగించేలా చట్టాలని మార్చాలి. మగవారితో సమానంగా ప్రతి అవకాశం మహిళలకు దక్కాలి. ●

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ప్రతిక్షణం 'కెనడా ఫస్ట్' నినాదంతోనే నడిచా..

## వీడ్కోలు ప్రసంగంలో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో



**ఒట్టావా, మార్చి 7:** తన పదవీకాలంలో కెనడాను ప్రపంచదేశాల్లో మిన్నగా చూపించేందుకే కృషి చేసానని, నిరంతరం కెనడా ఫస్ట్ అన్న భావనతోనే కొనసాగానని రాజీనామా చేసి పదవినుంచి దిగిపోతున్న ప్రధాని జస్టిన్‌ట్రూడో అన్నారు. కెనడా లిబరల్‌పార్టీలో పెరుగుతున్న అసమ్మతిని చక్కదిద్దేందుకు రాజీనామాచేసిన జస్టిన్‌ట్రూడో స్థానంలో లిబరల్ పార్టీ మరోనేతను ఎంపిక చేసింది. ఈక్రమంలోనే వీడ్కోలు సభలో మాట్లాడిన ట్రూడో కన్నీటి పర్యంతమయ్యారు. ప్రతి రోజు కూడా కెనడా ఫస్ట్ నినాదంతోనే కొనసాగానని, ప్రధానిగా కెనడియన్లు ప్రపంచంలో ఎక్కడా తక్కువగా ఉండకూడదన్న భావనతోనే మెలిగానని అన్నారు. వ్యక్తిగతంగా కూడా ప్రతిరోజు కూడా కెనడా వాసులకోసమే పని చేసానని, ప్రజల అండతోనే కొనసాగినట్లు చెప్పారు. కనీసం చివరిరోజుల్లోకూడా ఈ ప్రభుత్వం కెనడియన్లు ఎక్కడా తగ్గి ఉండ కూడదన్న లక్ష్యంతోనే పనిచేసానని, భవిష్య త్తులో కూడా అలాగే ఉండాలని కోరుకుం టున్నట్లు చెప్పారు. పాపులారిటీ రేటింగ్స్ పడి పోవడంతో ట్రూడో జనవరిలోనే తన రాజీనా మాను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆదివారం నాటికి లిబరల్‌పార్టీ కొత్తనేతను ఎంపికచేసుకునే వీలుంటుంది. ఎన్నికలు అక్టోబరులో జరగాల్సి ఉండగా ఈలోపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో కూడా భేటీకావాల్సి ఉంది. ట్రంప్ టారిఫ్ హెచ్చరికలను జాగ్రత్తగా గమనించాలని ఐకమత్యంతో మెలగాలని రానున్న రోజుల్లో కూడా సమిష్టికృషితోనే ముందుకుపోవాలన్నారు. సుంకాలు వేస్తానని, జస్టిన్ ట్రూడో కెనడాకు గవర్నర్‌గా మారతారని, కెనడా అమెరికాలోని 51వ రాష్ట్రంగా కొనసాగుతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ జస్టిన్‌ట్రూడోతో వాగ్వాదానికి దిగిన సంగతి తెలిసిందే. కెనడా, మెక్సికో దేశాలపై ట్రంప్ విధించే సుంకాలను వాయిదా వేస్తున్నట్లుప్రకటించిన కొద్దిసేపటికే జస్టిన్‌ట్రూడో వీడ్కోలుసభలో ప్రసంగించారు. అమెరికా కెనడాలు రెండూ కూడా 25శాతం చొప్పున సుంకాలు విధించనున్నట్లు ప్రకటించాయి. రాను రాను ఈ సుంకాలు వాణిజ్యయుద్ధాలకు తెరతీసాయి. ట్రంప్ ఉద్రేకపూరిత రాజకీయాలను ట్రూడో ఖండించారు. కెనడియన్లు, మెక్సికన్లు కూడా ఇపుడు తమదేశాలు ఫస్ట్ అని మసలుకోవాలని పిలుపునిచ్చారు. ట్రంప్ అమెరికా ఫస్ట్ అన్నట్లుగానే మాదేశాలు మాకు ఫస్ట్ అని ఆయన ప్రకటించారు.



## కుప్పకూలిన ఐఎఎఫ్ జాగ్వార్.. పైలట్ సురక్షితం

**పంచకుల, మార్చి 7:** భారత వైమానిక దళానికి చెందిన జాగ్వార్ యుద్ధ విమానం హర్యానాలోని పంచకులలో కుప్పకూలిన ఘటన శుక్రవారం జరిగింది. శిక్షణా కార్యక్రమంలో భాగంగా అంబాలా ఎయిర్‌బేస్ నుంచి బయలుదేరిన విమానం కొద్దిసేపటికే కుప్పకూలింది. అయితే పైలట్ సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటనపై శాఖాపరమైన దర్యాప్తు జరుపుతున్నట్లు అధికారులు తెలిపారు. 'సాంకేతిక లోపం కారణంగా ఈ దురదృష్టకర ఘటన చోటు చేసుకుంది. విమానాన్ని నివాస ప్రాంతాలకు దూరంగా నడిపి పైలట్ సురక్షితంగా దూకేశాడు' అని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలియజేసింది. ప్రమాదానికి దారితీసిన పూర్తి కారణాలపై శాఖాపరమైన విచారణ జరుపనున్నట్లు పేర్కొంది. పంచకుల జిల్లాలోని పర్వత ప్రాంతంలో విమానం కుప్పకూలినట్టు రాయ్‌పురానీ ఎస్‌హెచ్‌ఓ మీడియాకు ఫోనులో తెలిపారు. కాగా, గత నెలలో ట్విన్ సీటర్ మిరేజ్ 2000 ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ శిక్షణా కార్యక్రమంలో ఉండగా మధ్యప్రదేశ్‌లోని శివ్‌పురి సమీపంలో కుప్పకూలింది. విమానం నేలను తాకకముందే ఇద్దరు పైలట్లు బయటకు దూకేసి ప్రాణాలతో బయటపడ్డారు.

# హెచ్1బి రిజిస్ట్రేషన్లు షురూ



**వాషింగ్టన్, మార్చి 7:** నిపుణులైన సాఫ్ట్ వేర్ ఉద్యోగులకు అమెరికాలో పనిచేసే ఛాన్స్ ఇచ్చేందుకు 2026లో ఆసక్తితో ఉన్న హెచ్‌వన్‌బి వీసా రిజిస్ట్రేషన్ ప్రక్రియ శుక్రవారంనుంచి ప్రారంభం అయింది. అమెరికా పౌరసత్వం, ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ రిజిస్ట్రేషన్‌ప్రక్రియ ఈనెల 22వరకూ కొనసాగుతుందని విదేశాంగశాఖ ప్రకటించింది. హెచ్‌వన్‌బి వీసాలకు అధిక డిమాండ్ ఉన్న క్రమంలో దరఖాస్తుదారులు, వారి స్పాన్సర్ యజమానుల ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు ముందుగానే సిద్ధంగా ఉండాలని సూచించారు. హెచ్1బి వీసా అనేది వలసేతర వీసా. ఇది అమెరికా కంపెనీలకు సాంకేతిక నైపుణ్యం అవసరమయ్యే వృత్తుల్లో విదేశీ కార్మికులను నియమించుకోడానికి అనుమతిస్తుంది. ఈ వీసా ముఖ్యంగా ఇనఫర్మేషన్ టెక్నాలజీ, ఇంజనీరింగ్, హెల్త్‌కేర్, ఫైనాన్స్, పరిశోధన వంటి రంగాల్లో ప్రాచుర్యం పొందినవారికి లభిస్తుంది. దీనికోసం ప్రతిఏటా వేలాది దరఖాస్తులుచేస్తారు. ప్రస్తుతం ఈ వీసాకోసం 85 వేలమంది ఉన్నారు. వీరిలో సాధారణపరిమితికింద 65 వేలమంది ఉంటే అమెరికా మాస్టర్స్ డిగ్రీ, అంతకంటే ఎక్కువ ఉన్న దరఖాస్తుదారులు 20వేల మంది ఉన్నారు. అభ్యర్థులు ఏడు నుంచి 22 మధ్య తమ ఉద్యోగాల కోసం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ఇవ్వాలన్నారు.

ఇందుకోసం ప్రతి రిజిస్ట్రే షన్‌కు 215 డాలర్లు అంటే 18,695.35 రూపాయలుగా రుసుం ఉంటుంది. వార్షిక పరిమితికంటే ఎక్కువ ఉంటే తదుపరి దశకోసం ఏ దరఖాస్తుదారులు వెళ్తారో నిర్ణయించడానికి యుఎస్‌సిఐఎస్ యాధృచ్చికంగా లాటరీ ఎంపిక నిర్వహిస్తుంది. ఈ లాటరీ ఫలితాలు మార్చి 31నాటికి ప్రకటిస్తారు. లాటరీలో ఎంపికయిన వారు వచ్చే ఏప్రిల్ ఒకటినుంచి యుఎస్ సిఐఎస్‌లో హెచ్1బి దరఖాస్తులు చేయాలి.

ఉద్యోగం హెచ్1బి స్పెషాలిటీ వృత్తిప్రమాణాలకు అనుగుణంగా ఉందని, దరఖాస్తుదారునికి అవసరమైన అర్హతు లన్నాయని నిరూపించేందుకు యజమానులు అవసరమైన ధృవపత్రాలు ఇవ్వాలి. ఆమోదం పొందిన హెచ్1బి వీసా హోల్డర్లు వచ్చే అక్టోబరు ఒకటినుంచి అమెరికాలో పనిచేసేందుకు అవకాశం ఉంటుంది.

# బీహార్ మండలిలో సీఎం నితీశ్ అసహనం

## ప్రధాన ప్రతిపక్షం ఆర్జేడిపై నిప్పులు



**పాట్నా, మార్చి 7:** బీహార్ అసెంబ్లీ సమావేశాల్లో బాలికావిద్యపై జరిగిన చర్చ సందర్భంగా బీహార్ సీఎం నితీశ్‌కుమార్ సహనం కోల్పోయారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ ఆర్జేడిపై మండిపడ్డారు. మీ పార్టీ ఏమీ చేయలేదని అన్నారు. లాలూ ప్రసాద్ యాదవ్; భార్య రబ్రీదేవిని సీఎం చేయడాన్ని ఎద్దేవా చేసారు. బాలికా విద్యపై శుక్రవారం అసెంబ్లీలో చర్చ జరిగింది. తన ప్రాంతంలో బాలికల కోసం తగినన్ని స్కూల్స్‌లేవని ఆర్జేడి ఎమ్మెల్సీ ఊర్మిలా ఠాకూర్ తెలిపారు. దీనితో విద్యకోసం కిలోమీటర్ల దూరంలోని స్కూళ్లకు వెళ్లేందుకు బాలికలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యామంత్రి సునీల్‌కుమార్ ఇచ్చిన సమాధానంపై ఎమ్మెల్సీ ఊర్మిలాఠాకూర్ అసంతృప్తి వ్యక్తం చేసారు. తన బేగుసరాయ్ జిల్లాలో పరిస్థితిని ఆమె వివరించారు. దీనితో సీఎం నితీశ్ అసహనం చూపించారు. బాలికల విద్యకెసం ఏం ఏంచేశామో మీకు తెలుసా, మేం అధికారంలోకి వచ్చేవరకూ బీహార్‌లోగ్రామీణ బాలికలు చాలా అరుదుగా స్కూళ్లకు వెళ్లేవారని అన్నారు. సీఎం వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ ఠాకూర్ ఖండిస్తూ సార్ దయచేసి అలా అనకండి నేను కూడా ఒక గ్రామంనుంచే వచ్చా. నేను పాతతరానికి చెందినవ్యక్తిని అయినా నాపాఠశాల విద్యను పూర్తిచేసా అన్నారు. మరో ఆర్జేడి ఎమ్మెల్సీ మున్నీదేవి రాజక్ తన సీటునుంచి పైకిలేచారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు మాకు ఉంది. ఇందుకు సమాధానం చెప్పడం మీ పని అన్నారు. దీనితో మున్నీదేవిని సముదాయించేందుకు ఊర్మిలాఠాకూర్‌ప్రయత్నించారు. దీనితో నితీశ్ పూర్తిగా సహనం కోల్పోయారు. తనసీటునుంచి లేచిన ఆయన ప్రతిపక్షంపై విరుచుకుపడ్డారు.

మహిళలకోసం ఏంచేసామో మీకు తెలియదు. మీరు మహిళలు కావచ్చు. కానీ సహకారం ఏమీలేదు అన్నారు. మండలిలో ప్రతిపక్ష నాయకురాలు రబ్రీదేవిపై మాటలదాడి చేసారు. ఆమె భర్త మునిగిపోతున్నపుడు తన భార్యను సీఎం చేసారు. మీపార్టీ ఏమీ చేయ లేదు. మీకు ఏమీ తెలియదు. మహిళల కోసం ఏం చేసినా అదినేనే చేసా. ఇపుడు మహిళలకు ఎలాంటి సమస్యలులేవు. అన్నారు. దీనితో మం డలిలో గందరగోళం చెలరేగడంతో సీఎం నితీశ్ అసహనంతో లేచి వెళ్లిపోయారు.



## బిజెపి నేత సీతాసోరెన్‌పై పిస్తోలు ఎక్కుపెట్టిన మాజీ పిఎ

**రాంచి, మార్చి 7:** బిజెపి నాయకురాలు జార్ఖండ్ ముక్తిమోర్చా చీఫ్ సిబు సోరెన్ పెద్దకోడలు సీతాసోరెన్ తన సహాయకుడు దేవాశిష్ ఘోష్ తనపై హత్యాయత్నంచేసాడని ఫిర్యాదుచేసారు. ధన్‌బాద్‌లోని సరాయిఢేలాలో హోటల్‌రూమ్ లోనే తనపై దాడిచేసాడని ఆమె చెప్పారు. ఇందుకు సంబంధించి సరాయిఢేలా పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్‌ఐఆర్‌కూడా నమోదుచేసారు. ఇద్దరి మధ్య పెరిగిన సంవాదంలో ఘోష్ తన వద్ద ఉన్న పిస్టల్‌తీసి ఆమెపై కాల్పులుజరిపేందుకు యత్నించాడు అయితే ఆమె సెక్యూరిటీ సిబ్బంది వెంటనే మేలుకొని ఆతడిని పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. ఆతర్వాత పోలీసులకు సమాచారం అందించి పిస్తోలుతోసహా ఆతడిని పోలీసులకు అప్పగించారు. ధన్‌బాద్‌లో ఒక పెళ్లివేడుకకువెళ్లి వచ్చి హోటల్‌రూమ్‌లో విశ్రాంతికోసమని వచ్చారు. తన పిఎతోను, ఇతర పార్టీ సభ్యులతోను వివిధ అంశాలపై చర్చలుజరిపారని ఎఫ్‌ఐఆర్‌లో వెల్లడించారు. ఒక్కసారిగా మాజీ పిఎ దేవాశిష్ ఘోష్ పిస్టల్‌తీసి సీతాసోరెన్‌కు గురిపెట్టాడని వెంటనే అప్రమత్తం అయిన సెక్యూరిటీ సిబ్బంది ఆతడిని పట్టుకుని పోలీసులకు అప్పగించినట్లు పోలీసులు ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్నారు. ధన్‌బాద్ కోర్టులో ఘోష్‌ను హాజరుపరిచారు. న్యాయమూర్తి జుడిషియల్‌కస్టడీకి ఆదేశించారు.

అయితే తుపాకి ఎక్కుపెట్టడానికి గల కారణాలు మాత్రం తెలియరాలేదు. జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్‌కు స్వయానా వదిన అయిన సీతాసోరెన్ సీఎం తండ్రి శిబుసోరెన్ పెద్ద కోడలు. అంతకుముందు జామా నియోజకవర్గం నుంచి జెఎంఎం ఎమ్మెల్యేగా గెలిచారు. లోక్‌సభ ఎన్నికల సమయంలోనే ఆమె బిజెపిలో చేరారు. బిజెపి టికెట్‌పైనే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లోపోటీచేసారు. కానీ రెండు ఎన్నికల్లోను ఓటమి చవిచూసారు.

# కర్ణాటక సినీరంగానికి పరిశ్రమ హోదా

## రాష్ట్రం మొత్తం రూ.200కే సినిమా టికెట్

### రూ.4.8లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన సిఎం సిద్ధరామయ్య

**బెంగళూరు, మార్చి 7:** సినీప్రియులకు కర్ణాటక ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాష్ట్రంలోని అన్ని థియేటర్లలో సినిమా టికెట్లను రూ.200కే పరిమితం చేయాలని నిర్ణయించింది. శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీలో సీఎం సిద్ధరామయ్య సినిమా టికెట్లపై కీలకప్రకటనచేసారు. 2025-26కు సంబంధించి కర్ణాటక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. రూ.4,08,647 కోట్లతో బడ్జెట్‌ను సీఎం ప్రవేశపెట్టారు. సినిమారంగానికి పరిశ్రమ హోదా ఇస్తున్నట్లు తన ప్రసంగంలో వెల్లడించారు. మౌలిక సదుపాయాలు,సినిమా ప్రమోషన్స్, మహిళా సాధికారత వంటి అంశాలపై ఈసారి బడ్జెట్‌లో కీలకంగా ప్రస్తావించారు. ఈ బడ్జెట్‌లో సినీరంగానికి కీలక నిర్ణయాలు వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని మల్టీప్లెక్స్‌లు సింగిల్‌స్క్రీన్ థియేటర్లలో సినిమా టికెట్‌ధరను రూ.200కే పరిమితంచేస్తున్నట్లు చెప్పారు. సామాన్యులకు కూడా సినిమాను అందుబాటు లోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతోనే ఈనిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. కన్నడ సినిమాల ప్రచారం కోసం రాష్ట్రప్రభుత్వం ఒక ఓటిటి ప్లాట్‌ఫామ్‌ని కూడా తక్కువ ధరకే అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు సీఎం ప్రకటించారు. 19వేల 262 కోట్ల లోటుతో కొతనత బడ్జెట్‌ను 4.10 లక్షల కోట్లతో ప్రవేశపెట్టారు. సంక్షేమ పథకాలు అభివృద్ధిపథకాల పట్లబేరీజువేసుకుని మరీ ప్రకటించారు. ఐదు గ్యారంటీలను అమలు చేస్తామని, గత ఏడాది 52 వేలకోట్లు ఉన్న ఈ హామీల వ్యయం ఈ ఏడాది 51,034 కోట వరకూ ఉంటుందని వెల్లడించారు. జిఎస్‌డిపి వృద్ధి 7.4శాతంగా ఉందని, జాతీయ సగటు 6.4కంటే ఎక్కువ ఉందని సీఎం సిద్ధరామయ్య వెల్లడించారు. కొత్తస్కీం సీఎం మౌలికవనరుల అభివృద్ధిపథకం ప్రారంభించి 8వేల కోట్లుకేటాయించారు. మొత్తం రాబడులు 2,92,477 కోట్లుకాగా పన్నులరాబడులే 2,08,100 కోట్లు వరకూ ఉంటుందని తెలిపారు. పన్నేతర రాబడులు 16,500 కోట్లు, కేంద్రనుంచి రాబడులు 67,877 కోట్లు ఉంటాయి. వీటికి అదనంగా రాబడులు స్థూల రుణపరపతిపరంగా 1.16 లక్షలకోట్ల వరకూ ఉంటుందని అంచనా వేసారు. ఇకమొత్తం వ్యయం కూడా 4,09,549 కోట్లుగా వెల్లడించారు. రెవెన్యూ వ్యయం 3,11,739కోట్లుకాగా మూలధన వ్యయం 71,336కోట్లుగాఉంది. రుణ చెల్లింపులకు 26,476 కోట్లుకేటాయించారు. రెవెన్యూ లోటు 19,262 కోట్లుగా ఉంటుందని తెలిపారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో మహాకూటమికి తేజస్వి నాయకత్వం



**పాట్నా, మార్చి 7:** బీహార్ అసెంబ్లీకి ఈ ఏడాది చివరిలో జరిగే ఎన్నికల్లో మహాకూటమి పార్టీలు సమిష్టిగా ఆర్జేడి చీఫ్ తేజస్వియాదవ్ నేతృత్వంలో కలిసి పోటీచేస్తాయని నాయకులు చెపుతున్నారు. ఐదు పార్టీల లెజిస్లేచర్‌పార్టీ నాయకులు ఆర్జేడి ఎమ్మెల్యే అలోక్‌మెహతా ఇంట్లో సమావేశం అయ్యారు. అక్టోబరు నవం బరు నెలల్లో ఎన్నికలు జరగనున్నందున మహాకూటమి సమిష్టిగా కృషిచేసి ఎలాంటి అభిప్రాయబేధాలు రాకుండా పోటీచేయాలని సూచించారు. ఆర్జేడీ, కాంగ్రెస్,సిపిఐ, సిపిఎం, సిపిఐఎంఎల్‌లిబరేషన్ పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తేజస్వియాదవ్ నాయకత్వంపై తమకు ఎంతో నమ్మకం ఉందని, సమిష్టిగా ఐకమత్యంతో కృషిచేసి ముందుకుపోవాలని నిర్ణయించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మహాకూటమి అభ్యర్థులు విజయఢంకా మోగించేవిధంగా చర్యలుచేపట్టాలని, అందుకు తగిన కార్యాచరణ ఇప్పటినుంచే షురూచేయాలని కోరారు. అయితే కూటమి తరపున బహిరంగంగా ఎ లాంటి వ్యాఖ్యలు చేయవద్దని దీనివల్ల కూటమిపై ప్రభావం పడుతుందని ఈ సారి అసెంబ్లీ ఎన్నికలు మన కూటమికి అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎన్నికలని తేజస్వియాదవ్ సూచించారు. బీహార్ మాజీ డిప్యూటిసిఎం కూడా అయిన తేజస్వి ఎన్డీయే ఆధ్వర్యంలో అనేక అవకతవకలు అవినీతి జరుగుతోందని ఎన్డీయే లోపాలన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అదేసమయంలోఎన్డీయే అవకతవకలను కూడా చెప్పాలని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తేజస్వియాదవ్ నాయకత్వంపై తమకు ఎలాంటి అపోహలు లేవని స్పష్టం చేసారు. మహాకూటమి ఐకమత్యంతో ఉందని, మేమంతా కూడా సమి ష్టిగానే పనిచేస్తామని సీనియర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయ్‌శంకర్ దూబే అన్నారు. అంతకుముందు ఆర్జేడి, కాంగ్రెస్‌ల మధ్య విభేదాలు వచ్చాయన్న పుకార్లు లేచాయి. తేజస్వి నాయకత్వంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే అజిత్‌శర్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రిని రాహుల్, సోనియా, మల్లికార్జున్‌ఖర్గేలు నిర్ణ యిస్తారన్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాతజరిగే పార్లమెంటరీపార్టీ సమావేశంలోనే ఈనిర్ణయం జరుగుతుందని చెప్పడంతో కూటమిలో బీటలు ఏర్పడ్డాయన్న ప్రచారంరేగింది. బీహార్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కృష్ణ ఆళ్లవారు మాట్లాడుతూ బీహార్ కాంగ్రెస్ ఎప్పుడూమొదటిస్థానంలోనే ఉంటుందని రానున్న ఎన్నికల్లోకూడా అదే తీరుతో కొనసాగుతుందని, కాంగ్రెస్ 'ఏ'టీమ్‌గా పని చేస్తుందని అనడంతో మళ్లీ పొరపొచ్చాలు ఏర్పడ్డాయి.

# నాలుగు రాష్ట్రాల్లో తుపాను విలయం!



**అట్లాంటా(యుఎస్), మార్చి 7:** అమెరికాలోని అనేక రాష్ట్రాల్లో తుపాను విలయం కొనసాగుతోంది. మిసిసిపిలో మృతులసంఖ్య మూడుకు చేరింది. ఓక్లహామాలో పలుచోట్ల ఇళ్లపై కప్పులు ఎగిరిపోయాయి. ఉత్తర కరోలినా, దక్షిణ కరోలినా, ఫ్లోరిడా, వర్జీనియాల్లో అదికారులు టోర్నడో హెచ్చరికలు జారీచేసారు. ఉత్తర కరోలినాలో ఈఎఫ్1 టోర్నడో వల్ల బలమైన గాలులు వీచాయి. దీనితో పలునిర్మాణాలు దెబ్బతినడంతోపాటు పలుచోట్ల విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోయింది. టెక్సాస్, ఓక్లహామా, లూసియానాల్లో ఇప్పటికే కనీసం ఏడు టోర్నడోలు విధ్వంసం సృష్టిస్తున్నాయి. వీటి సంఖ్య మరింతపెరిగే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ఫ్లోరిడానుంచి న్యూయార్క్ సిటీవరకూ వీటిప్రభావం ఉందన్నారు. తీవ్రగాలుల ప్రభావంతో టెక్సాస్‌లోని శాన్‌పాట్రిసియో కౌంటీలో సంభవించిన ఓ కార్చిచ్చు వల్ల 20కిపైగా ఇళ్లు కాలిపోయాయి. పసిఫిక్ నుంచి ముంచుకువస్తున్న తుపానుకారణంగా భారీ వర్షాలు, హిమపాతం వంటివి ఉంటాయని వాతావరణశాఖ హెచ్చరించింది. నెబ్రాస్కాలోని తూర్పుప్రాంతంలో భారీ వర్షంకురియడంతో రహదారులను మూసివేసారు. మిన్నెసోటాలో నిమిన్నెపోలీస్ విమానాశ్రయంలో 18.8 సెంటీమీటర్ల మేర హిమపాతం కురిసింది. టెక్సాస్‌లో 51 వేళ ఇళ్లు, వర్జీనియాలో 27వేలు, టెన్నెసీలో 17వేల ఇళ్లుకార్యాలయాలకు విద్యుత్ నిలిచిపోయింది. 800 విమాన సర్వీసులు రద్దయ్యాయి. అదేవిధంగా ఆస్ట్రేలియా తూర్పుప్రాంతంలో కూడా అల్‌ఫ్రెడ్ తుపాను భీభత్సం సృష్టించింది. భారీ వర్షాలతోప్రజారవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. వందలసంఖ్యలో స్కూళ్లుమూతపడ్డాయి. క్వీన్స్‌ల్యాండ్ రాజధాని బ్రిస్బేన్ నగరంపై ఈతుపాను ప్రభావం తీవ్రంగా ఉండనున్నట్లు అధికారులు తెలిపారు. న్యూసౌత్‌వేల్స్‌లో 4500 ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.



# మిమ్మల్ని భూమిపైకి తేవడానికి వస్తున్నాం

## వ్యోమగాములకు యుఎస్ అధ్యక్షుడు ట్రంప్ సందేశం

**వాషింగ్టన్, మార్చి 7:** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ 9 నెలలుగా చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. త్వరలోనే వారు భూమి మీదకు రానున్నట్లు పలు మీడియా సంస్థలు పేర్కొంటున్నాయి. సునీత కూడా మంగళవారం ఐఎస్ఎస్ నుంచి విలేకరులతో మాట్లాడుతూ త్వరలోనే భూమి మీదకు చేరుకుంటానని తెలిపారు. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. 'మేము మిమ్మల్ని ప్రేమిస్తున్నాం తీసుకెళ్లడానికి వస్తున్నాం' అని వ్యోమగాములకు సందేశం పంపిస్తూ భరోసా ఇచ్చారు. అత్యంత అసమర్థ అధ్యక్షుడి పాలన (బైడెన్) కారణంగానే ఇంత కాలం మీరు చిక్కుకుపోయారని వారి భూమిపైకి తీసుకువచ్చేందుకు బైడెన్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదని మండిపడ్డారు. వారు చేసిన ఆలస్యం వల్ల వ్యోమగాములు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని విమర్శించారు. ఇకపై అలా జరగనివ్వనని ఆయన పేర్కొన్నారు. వ్యోమగాములను సురక్షితంగా భూమిపైకి తీసుకొచ్చే బాధ్యతను ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు అప్పగించినట్లు ట్రంప్ వెల్లడించారు. దాదాపు రెండు వారాల్లో మస్క్ స్పేస్‌ఎక్స్ క్యాప్సూల్‌ను ప్రయోగించడానికి సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ప్రణాళిక ప్రకారం ఐఎస్ఎస్‌లో ఉన్న వ్యోమగాములు సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్‌లు వారం రోజులకే భూమిని చేరుకోవాల్సి ఉంది. అయితే స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వ్యోమగాములు లేకుండానే అది భూమిని చేరుకుంది. సునీతా విలియమ్స్, విల్‌మోర్‌లు అప్పటి నుంచి ఐఎస్ఎస్‌లోనే ఉంటున్నారు. వారిని తిరిగి తీసుకురావడానికి నాసా స్పేస్ ఎక్స్‌తో కలిసి పనిచేస్తోంది. ఈ ఇద్దరు వ్యోమ గాములను తీసుకురావాలంటే అంతకంటే ముందు కొందరిని ఐఎస్ఎస్‌కు పంపించాల్సి ఉం టుంది. ఈ ప్రయోగం చేపట్టడానికి స్పేస్ ఎక్స్ సమయం కావాలనడంతో ఈ ఆలస్యం జరి గిందని గతంలో అధికారులు పేర్కొన్నారు. తాజాగా వ్యోమగాములు స్పేస్ నుంచి మీడియాతో మాట్లాడారు. తమ కోసం ఈ నెల 12న స్పేస్‌ఎక్స్‌కు చెందిన క్రూ-10 అంతరిక్ష నౌక రానుందని, నౌకలో కొత్తగా ఐఎస్ఎస్‌లోకి వచ్చే వ్యోమగాములు తమ బాధ్యతలు తీసుకోనున్నారని చెప్పారు. తర్వాత మార్చి 19న ఆ నౌకలోనే తిరిగి భూమి మీదకు తాము బయల్దేరనున్నామని తెలిపారు. అయితే ట్రంప్ తాజా ప్రకటనతో వారిని భూమిపైకి తీసుకువచ్చేందుకు స్పేస్‌ఎక్స్ చేపట్టిన చర్యలను వేగవంతం చేసినట్లు తెలుస్తోంది.

# సమష్టిగా పనిచేద్దాం.. విరోధం వద్దు

## భారత్‌కు చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యీ సూచన



**బీజింగ్, మార్చి 7:** భారత్-చైనా మధ్య పరస్పరం విరోధం పెంచుకొనే కంటే భాగస్వాముల్లా కలిసి పనిచేయడం ఉత్తమమని చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యీ అభిప్రాయపడ్డారు. ఉభయ దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆసియాలోనే కీలకమైన తమ రెండు దేశాల మధ్య సహకారం అత్యంత ముఖ్యమన్నారు. దీనిని ఆయన సమన్వయంతో చేసే నృత్యంతో పోల్చారు.

'చైనా-భారత్ భాగస్వాములుగా పరస్పర విజయానికి సహకరించుకోవాలి. దీనిని సాధించడానికి డ్రాగన్-ఎలిఫెంట్ డ్యాన్స్ ఒక్కటే ఇరు పక్షాలకు ఉన్న సరైన మార్గం' అని వాంగ్‌యీ వ్యాఖ్యానించారు. ఇరు దేశాలు పరస్పరం చిన్నబుచ్చుకోవడం కంటే ఒకరికొకరు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. పరస్పర సహకారమే రెండు దేశాల ప్రజల ప్రాథమిక ప్రయోజనాలను బలోపేతం చేస్తుందన్నారు.

ఇక న్యూఢిల్లీ-బీజింగ్ మధ్య మెరుగైన సంబంధాలు ప్రపంచవ్యాప్తంగా గ్లోబల్ సౌత్ దేశాలకు కూడా ప్రయోజనమన్నారు. అంతర్జాతీయ సంబంధాల్లో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసి అంతర్జాతీయ వేదికలపై గ్లోబర్ సౌత్ (పేద దేశాల) స్థానాన్ని శక్తిమంతం చేస్తుందన్నారు.

ఇరుదేశాల మధ్య వివాదాలను దౌత్యమార్గంలో పరిష్కరించుకొటామని సమష్టి ప్రయోజనాలను కాపాడుకోవడానికి సహకారం అవసరమని వాంగ్ అభిప్రాయపడ్డారు. 'చర్చల ద్వారా పరిష్కారం కానీ సమస్యే లేదు. అదే సమయంలో సహకారంతో చేరుకోలేదని లక్ష్యాలు లేవు' అని వెల్లడించారు.

దక్షిణాఫ్రికాలో జరిగిన జి-20 విదేశాంగ మంత్రుల భేటీలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో చైనా విదేశాంగమంత్రి వాంగ్‌యీ భేటీ అయ్యారు. ఆ తర్వాత కొన్ని వారాల్లోనే ఈ ప్రకటనలు వెలువడ్డాయి. వాస్తవానికి 2020లో గల్వాన్ ఘర్షణ తర్వాత ఇరుదేశాల మధ్య సంబంధాలు అట్టడుగుస్థాయికి పడిపోయాయి. ఆ తర్వాత పలు విడతలుగా ఇరు దేశాలకు చెందిన దౌత్యవేత్తలు, సైనికాధికారులు చర్చలు జరిపారు. 2024లో ప్రధాని మోడీ-చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ బ్రిక్స్ సదస్సు సందర్భంగా కజాన్‌లో భేటీ అయ్యారు. ఆ తర్వాతనే సరిహద్దుల్లో ఉద్రికత్తలు ఉన్నచోట్ల నుంచి ఇరు దేశాల బలగాలు వెనక్కి తగ్గి పాత స్థితికి చేరుకొన్నాయి. మరోవైపు ఈ యేడాది చైనా షాంఘై సహకార సంస్థ సమావేశాలకు ఆతిథ్యం ఇస్తోంది. భారత ప్రధాని మోడీ అందులో పాల్గొనడం అత్యంత కీలకంగా మారనుంది.

# సెంట్రల్ వర్సిటీకి మన్మోహన్ పేరు

## అసెంబ్లీలో ప్రకటించిన కర్ణాటక సిఎం

**బెంగళూరు, మార్చి 7:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గౌరవార్థం ఆయన పేరును ఒక యూనివర్సిటీకి పెడుతున్నారు. కర్ణాటక రాజధాని బెంగళూరు సెంట్రల్‌యూనివర్సిటీకి దివంగత ప్రధాని మన్మోహన్‌సింగ్‌పేరుపెట్టాలని రాష్ట్ర సర్కారు నిర్ణయించింది. ఈ విషయాన్ని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య అసెంబ్లీలో శుక్రవారం ప్రకటించారు. మన్మోహన్‌సింగ్ 2024 డిసెంబరు 26న తుదిశ్వాస విడిచారు. ఆయన మరణం తర్వాత దేశంలో ఒక యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టడం ఇదే తొలిసారి. బెంగళూరు సెంట్రల్ యూనివర్సిటీని 2017లో స్థాపించారు. 2024లో తన 92వ ఏట కన్నుమూసిన మన్మోహన్‌సింగ్‌ను ఆధునిక ఆర్థిక సంస్కరణల రూపకర్తగా కీర్తిని సంపాదించారు. భారత దేశానికి ఆయన 13వ ప్రధానిగా పనిచేసారు. 2004నుంచి 2014 వరకూ యుపిఎ ప్రభుత్వంలో ప్రధానమంత్రిగా కొనసాగారు.



మన్మోహన్‌సింగ్‌తో సిద్ధరామయ్య(ఫైల్)

# హోటల్ గదిలో మరో టెకీ ఆత్మహత్య

## తన చావుకు భార్యే కారణమంటూ లేఖ

**ముంబయి, మార్చి 7:** తన చావుకు భార్యే కారణమంటూ ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డారు. కంపెనీ వెబ్‌సైట్‌లో సూసైడ్ నోట్ పోస్టు చేసి, ముంబయిలో ఒక హోటల్ గదిలో బలవంతంగా ప్రాణాలు తీసుకున్నారు. కొన్ని రోజుల క్రితం జరిగిన ఈ ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం మృతుడి పేరు నిశాంత్ త్రిపాఠి. అతడు ఇటీవల ముంబయిలోని ఒక హోటల్‌లో దిగారు. చనిపోవడానికి ముందు తన గదికి 'డు నాట్ డిస్టర్బ్' అనే బోర్డు బయట తగిలించి ఉంచారు. దాంతో సిబ్బంది అటువైపుగా వెళ్లలేదు. కానీ ఎంతకీ అతడు గది నుంచి బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన సిబ్బంది తమవద్ద ఉన్న తాళం చెవితో గది తలుపులు తెరిచారు. అలాగే పోలీసులకు సమాచారం అందించారు. కానీ అప్పటికే నిశాంత్ మరణించారు. చనిపోవడానికి ముందు తన కంపెనీ వెబ్‌సైట్‌లో సూసైడ్ నోట్‌ను షేర్ చేశారు. అందులో తన భార్య పట్ల తనకున్న ప్రేమను వ్యక్తంచేశారు. భార్యతో పాటు ఆమె బంధువు తన చావుకు కారణమని పేర్కొన్నారు. 'నువ్వు ఈ లేఖ చదివే సమయానికి నేనుండను. మనిద్దరి మధ్య జరిగిన వాటికి నేను నిన్ను ద్వేషించాలి. కానీ నేను ప్రేమనే ఎంచుకుంటా. నేను అప్పుడు, ఇప్పుడు నిన్ను ప్రేమిస్తున్నా. అది ఎప్పటికీ పోదు. మీ ఇద్దరి వల్ల నేను పడిన వేదనంతా నా తల్లికి తెలుసు. మీరు ఆమెను కలవొద్దు. ఇది నా కోరిక. ఇప్పటికే ఆమె చాలా బాధ పడింది. నా తల్లిని ప్రశాంతంగా అయినా బాధపడనివ్వండి' అని లేఖలో వాపోయారు. నిశాంత్ తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేశారు. నిశాంత్ తల్లి ఒక మహిళా హక్కుల కార్యకర్త. తన కుమారుడి మరణంపై తీవ్ర ఆవేదనకు గురైన ఆమె సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 'ఇంక నాకు జీవితమే లేదు. నేనొక జీవచ్ఛవాన్ని. నా బిడ్డ నన్ను వదిలిపెట్టి వెళ్లిపోయాడు' అని రాసుకొచ్చారు.



# వైద్య, ఆరోగ్య శాఖకు రూ.19,264 కోట్లు

## - గిరిజన ప్రాంతాల్లో 5 మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు

## - అసెంబ్లీలో మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజన ప్రాంతాల్లో ఒక్కొక్కటీ రూ. 50 కోట్ల వ్యయంతో 5 మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల్ని నిర్మిస్తున్నామని వైద్య, రోగ్యశాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ శాసనసభకు వివరించారు. శుక్రవారం 2025- 2026 ఆర్థిక సంవత్సరానికి సంబందించి అసెంబ్లీలో వైద్య ఆరోగ్య శా ఖ గ్రాంట్ల డిమాండ్లపై మూడో రోజు చర్చలో భాగంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ తమ శాఖకు రూ. 19,264 కోట్లు బడ్జెట్ గ్రాంట్ ను మంజూరు చేసినందుకు శాసనసభకు, ప్రత్యేకించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నానని మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం ఆఖరు సంవత్సరంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కన్నా 30 శాతం మేర ఇది అధికమనీ, ఆరోగ్య, సంపన్న, ఆనందమయ ఆంధ్రప్రదేశ్ రూపకల్పనకుగాను ఆరోగ్యశాఖకు పెద్ద మొత్తంలో బడ్జెట్ కేటాయింపులు చేశారనీ, 9 నెలల్లో అనేక సంస్కరణలు వైద్య, ఆరోగ్యశాఖలో తీసుకొచ్చామనీ మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలలు కంటున్న స్వర్ణాంధ్రప్రదేశ్ సాకారం కావాలంటే రానున్న రోజుల్లో వైద్య ఆరోగ్యశాఖ బడ్జెట్ ను మరింత పెంచాలని తాను కోరుతున్నానన్నారు. రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా అంగన్ వాడీ నుండి ఇంటర్ వరకూ చదువుతున్న దాదాపు 69 మంది లక్షల మంది విద్యార్థులకు హెల్త్ రికార్డుల్ని రూపొందించామని మంత్రి వివరించారు. దీనిలో 43 లక్షల మందికి ఇప్పటికే స్క్రీనింగ్ నిర్వహించామని చెప్పారు. ఎన్సిడి స్క్రీనింగ్లో భాగంగా కోటీ 40 లక్షల మందికి వివిధ రోగాలకు సంబంధించిన స్క్రీనింగ్ టెస్టుల్ని నిర్వహించామన్నారు. కేవలం హైపర్ టెన్షన్, డయాబెటిస్ వ్యాధులకు మాత్రమే కాక మన రాష్ట్రంలో క్యాన్సర్కు సంబంధించి కూడా స్క్రీనింగ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకూ ఓరల్ క్యాన్సర్ కు సంబంధించి 31 వేల మందికి, బ్రెస్ట్ క్యాన్సర్లో 30 వేల మందికి, సర్వికల్ క్యాన్సర్ కు సంబంధించి 27 వేల మంది అనుమానిత రోగులకు స్క్రీనింగ్ నిర్వహించామని చెప్పారు. సర్వికల్ క్యాన్సర్ అనుమానితులకు వైద్యాధికారులు మరోసారి పరీక్షలు నిర్వహించినపుడు 324 మందికి క్యాన్సర్ ఉన్నట్లు తేలిందన్నారు. వీటిని రాష్ట్ర వ్యాప్తంగా 19 ఆరోగ్య కేంద్రాల్లో ఏర్పాటు చేసిన అంకాలజీ యూనిట్లకు రిఫర్ చేసి ప్రివెంటివ్ క్యాన్సర్ పై చికిత్స అందిస్తున్నామన్నారు. స్టెమీ కార్యక్రమంలో భాగంగా ఒక్కొక్కటీ రూ.45 వేల ఖరీదు చేసే ఇంజక్షన్లు ఉచితంగా ఇచ్చి 2,140 మంది ప్రాణాల్ని కాపాడామన్నారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు ఐ స్క్రీనింగ్ కూడా చేస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకూ 19.80 లక్షల మంది పిల్లలకు ఈ స్క్రీనింగ్ నిర్వహించామని చెప్పారు. ఇందులో 90 వేల మంది పిల్లలకు ఉచితంగా కళ్లజోళ్ళు అందచేశామని వివరించారు. గతంలో పేదలకు అందుబాటులో లేని ఎంఆర్ఐ స్కాన్ లను కూడా చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. 3 ఫుడ్ సేఫ్టీ ల్యాబులను కూడా అందుబాటులోకి తెచ్చామన్నారు. దీనితో పాటు సేఫ్టీ ఆన్ వీల్స్ పేరుతో 19 మొబైల్ వ్యాన్ లను కూడా అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. అదే విధంగా 24 జిల్లాలలో క్రిటికల్ కేర్ బ్లాక్ లను కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇటీవలి బడ్జెట్లో కేంద్రం డే కేర్ యూనిట్లను కూడా మంజూరు చేసిందని, వాటి ఏర్పాటుకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. గిరిజన ప్రాంతాలయిన బుట్టాయ గూడెం, రంపచోడవరం, పార్వతీపురం, దోర్నాల ప్రాంతాలలో ఒక్కో ఆస్పత్రి రు.50 కోట్ల ర్చుతో 5 మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మందిరాలుగా మారిన విలేజ్ హెల్త్ క్లినిక్ లకు సొంత భవనాలు ఏర్పాటు చేసేందుకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. గత ఎన్డీయే ప్రభుత్వం రూ.120 కోట్ల అంచనా వ్యయంతో రాష్ట్రానికి కర్నూలులో క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ను మంజూరు చేస్తే గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్లపాటు దానిని గాలికొదిలేసిందని విమర్శించారు.

# రుయాను సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి చేయాలి

## - కాంగ్రెస్ మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్ డిమాండ్




టీటీడీ పరిపాలన భవనం ఎదుట ధర్నా చేస్తున్న కాంగ్రెస్ మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్, నేతలు, కార్యకర్తలు

**తిరుపతి హెల్త్, మార్చి 7 ప్రభాతవార్త :** తిరుపతి రుయా ఆస్పత్రిని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా చేయాలని కాంగ్రెస్ మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం టీటీడీ పరిపాలన భవనం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా రుయా ఆస్పత్రి పరిస్థితి మారలేదన్నారు. పేదవాడు గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీల రోగాలకు గురై పెద్ద ఆస్పత్రులకు పోయి మెరుగైన వైద్యం చేయించుకోలేక మధ్యలోనే నూటికి 30 మంది మృతి చెందుతున్నాడని బాధపడ్డారు. గుంటూరు,వైజాగ్, కర్నూల్ ప్రాంతాల్లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు ఉన్నాయని, తిరుపతిలో కూడా ఒక సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని అలిపిరి వద్ద ఏర్పాటు చేయాలన్నారు. టీటీడీ ఈవో, ఛైర్మన్లు యాత్రికులకు వడ, పాయసం ఇవ్వడం కాదని, ఇలాంటి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ఏర్పాటు చేస్తే భవిష్యత్లో వారి పేర్లు గుర్తు ఉంటాయన్నారు. అంతే కాకుండా అలిపిరి నుంచి పేరూరు వరకు 400 ఎకరాల టీటీడీ భూమి ఉందని, అర్చకులు, టీటీడీ శాశ్వత ఉద్యోగులు, వర్కింగ్ జర్నలిస్టులదరికి ఒక్కొక్కరికి ఐదు సెంట్ల ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని బీజేపీ అదానీకి ప్రైవేట్ పరం చేసేందుకు పూనుకుంటుందన్నారు. కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెంటనే స్పందించి ప్రైవేటీకరణను ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపిగౌడ్, రవి, తేజోవతి, మునిశోభ, రావణ్, వెంకటేష్, గౌడ్, మణి,యుగంధర్, రాము, తదితరులు పాల్గొన్నారు.

# బిసి,ఇడబ్ల్యూఎస్‌ల సంక్షేమానికి పెద్దపీట, రూ.1000 కోట్లతో ఆదరణ పునఃప్రారంభం



**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** బీసీ బిడ్డలు, మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేసారు. సీఎం చంద్రబాబు రాకతో బీసీలకు మరోసారి పూర్వ వైభవం వచ్చిందన్నారు. మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఆయన లక్ష్యమని తెలిపారు బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమానికి ప్రభుత్వం ఏ మేరకు సాయమందిస్తున్న సభ్యుల ప్రశ్నలకు అసెంబ్లీలో మంత్రి సవిత సమాధానం ఇచ్చారు. గతేడాది బడ్జెట్ లో ఈడబ్ల్యూఎస్ లోని వివిధ వర్గాలకు సీఎం చంద్రబాబునాయుడు రూ.10,273 కోట్లు కేటాయించారన్నారు. అందులో స్వయం ఉపాధి, ఇతర పథకాల కోసం రూ.7,097.69 కోట్లు విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. హాస్టళగత ప్రభుత్వ హయాంలో బీసీ హాస్టళ్లు, గురుకులాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని, దీనివల్ల విద్యార్థులు ఇబ్బందులు పాలయ్యారని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. అయిదేళ్ల నుంచి హాస్టళ్లలో చిన్న చిన్న మరమ్మతులు కూడా చేపట్టలేదన్నారు. ఇదే విషయం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లాగా, తక్షణమే హాస్టళ్ల మరమ్మతులు నిధులు మంజూరు చేశారన్నారు. కొందరు ఎమ్మెల్యేలు సొంత నిధులతో హాస్టళ్లను మరమ్మతులు చేయించుకున్నారన్నారు. కలెక్టర్లు కూడా తమ జిల్లాలో హాస్టళ్ల మరమ్మతులకు నిధులు కేటాయిస్తున్నారన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి హాస్టళ్ల విద్యార్థులకు సన్న బియ్యంతో నాణ్యమైన భోజనం అందించబోతున్నామన్నారు. ఇదే విషయమై ఇప్పటికే రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. త్వరలో ఉచిత ఆన్ లైన్ డీఎస్సీ కోచింగ్‌బీసీ బిడ్డల విద్యకు, ఉద్యోగావకాశాలకు సీఎం చంద్రబాబునాయుడు పెద్దపీట వేస్తున్నారని మంత్రి సవిత వెల్లడించారు. త్వరలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ను ప్రభుత్వం విడుదల చేయనుందన్నారు. అత్యధిక మంది బీసీ బిడ్డలు ఉపాధ్యాయ పోస్టుల సాధించాలన్న లక్ష్యంతో ఉచిత డీఎస్సీ కోచింగ్ లు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే 26 జిల్లాలో ఉన్న బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా 7,200ల మంది బీసీ అభ్యర్థులకు ఉచిత డీఎస్సీ కోచింగ్ అందజేస్తున్నామన్నారు. ఉచిత సివిల్ సర్వీసెస్ కోచింగ్ కూడా అందజేస్తున్నామన్నారు. త్వరలో ఆన్ లైన్ ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ ప్రారంభించబోతున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఆన్ లైన్ ఉచిత డీఎస్సీ కోచింగ్ ద్వారా మహిళా అభ్యర్థులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. బీసీలకు మరోసారి పూర్వ వైభవం గత ప్రభుత్వ హయాంలో బీసీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు.

సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీయే బీసీలంతా అండగా నిలిచారన్నారు. బీసీలకు మరోసారి పూర్వ వైభవం ప్రారంభమైందన్నారు. ప్రస్తుత బడ్జెట్ ను రూ. 3,22,359 కోట్లతో రూపొందిస్తే..అందులో బీసీల కోసం రూ.47, 456 కోట్లు కేటాయించారన్నారు గత బడ్జెట్ లో బీసీలకు స్వయం ఉపాధి కోసం రూ.1977 కోట్లు వెచ్చించామని గుర్తు చేశారు. కుల వృత్తులకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని మంత్రి సవిత వెల్లడించారు. ఇందులో భాగంగా రూ.1000 కోట్లతో ఆదరణ పథకాన్ని పున:ప్రారంభించనున్నట్లు తెలిపారు.




బిజెపి కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరీ

# బిజెపితోనే సుపరిపాలన

**చిత్తూరు, మార్చి 7 ప్రభాతవార్త:** దేశంలో ఒక్క భారతీయ జనతా పార్టీతోనే సుపరిపాలన సాధ్యం అవుతుందని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరీ అన్నారు. చిత్తూరు నాయుడు బిల్డింగ్స్‌లో శుక్రవారం జరిగిన జిల్లా బిజెపి కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరీ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరీ మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో శాశ్వతంగా పట్టు సాధించడానికి పక్కా ప్రణాళికతో బిజెపి ముందడుగు వేస్తోందన్నారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు బిజెపి అధిష్టానం చెప్పిన తరహాలో క్షేత్ర స్థాయిలో పక్కాగా పార్టీకి అనుకూలంగా మార్చడానికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ వుండటంతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ రాష్ట్రంలో వుండటంతో రాష్ట్ర అవసరాలు ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం దృష్టికి నేరుగా తీసుకెళ్ళి తీర్చుకునే అవకాశం వుంటుందన్నారు. రాష్ట్రంలో పొత్తు నియమావళిని పాటిస్తూ బిజెపి నాయకులు, శ్రేణులు ప్రభుత్వానికి పూర్తి స హ కా రం అందించాలన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండంతో కూటమి ప్రభుత్వ సహకారంతో బిజెపి అభ్యర్థులను ఎన్నికల బరిలో దింపి అధిక స్థానాల్లో విజయం సాధించడానికి పార్టీ శ్రేణులు పక్కాగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం పొత్తులో భాగంగా బిజెపికి ఎన్ని స్థానాలు కేటాయిస్తే అన్ని స్థానాల్లోను బిజెపి బలమైన అభ్యర్థులను నిలబెట్టి వారిని గెలిపించుకోవడానికి సర్వశక్తులు ఒడ్డాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు ఎన్‌పి వెంకటేశ్వరచౌదరి, ఎన్‌పి దుర్గారామకృష్ణలు మాట్లాడుతూ జిల్లాలో క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో తమ పార్టీ కూటమి ప్రభుత్వం వుండటంతో ప్రజల సమస్యలను బిజెపి నాయకులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో బిజెపి పార్టీకి సానుకూల పరిస్థితి వుందని దీనిని క్షేత్ర స్థాయిలో నాయకులు సద్వినియోగం చేసుకుని పార్టీని మరింత బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు చిలకం ఈశ్వరప్రసాద్, మైందుల రామచంద్రుడు, జిల్లా బిజెపి ఇన్‌ఛార్జ్ రాటకొండ విశ్వనాథ, సీనియర్ నాయకులు గుత్తా నారాయణస్వామి, జిల్లా జాతీయ మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు నిషిధరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శులు అట్లూరి శ్రీనివాసులు, రమేష్‌నాయుడు, తులసీనాథ్‌లు, నాయకులు రాజేంద్రనాథ్, రెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్తూరు తెలుగుదేశం, వైకాపాకు చెందిన పలువురు నాయకులు బిజెపి పార్టీలో చేరడంతో వారిని రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

- డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఆంధ్రా అభివృద్ధి
- జిల్లాలో బిజెపి బలోపేతానికి నాయకులు కృషి
- రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి

# గంజాయి అక్రమ రవాణా నిందితుడు అరెస్టు

## - 5 కిలోల గంజాయిస్వాధీనం

**తిరుపతి కార్పొరేషన్,మార్చి 7ప్రభాతవార్త:** గంజాయిని అక్రమంగా రవాణాచేస్తున్న కేసులో నిందితుడు అనంతపురంకు చెందిన ప్రస్తుతం తిరుపతిలోఉంటున్న కురబ అరవింద(22)ను ఈస్టు పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్దనుండి 5కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఈస్టు సిఐ పి.రామకృష్ణ తెలిపారు. అందిన సమాచారం మేరకు ఆర్టీసి బస్టాండు గేట్ వద్ద అరవింద ఒడిస్సానుండి తీసుకువచ్చిన 5కిలోల గంజాయిని లక్షరూపాయలకు కొనుగోలు చేశాడు. ఈ గంజాయిని బ్యాగ్‌లో తీసుకురావడంతో ఈస్టు పోలీసులకు అందిన సమాచారంతో ఇన్‌ఛార్జి డిఎస్పీ శ్రీలత ఆదేశాలతో ఈస్టు సిఐ రామకృష్ణ, ఎస్ఐ మహేష్‌బాబు సిబ్బందితో అక్కడకు చేరుకున్నారు. నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఒక్కో ప్యాకెట్‌గా చేసి 300 రూపాయలకు విద్యార్థులకు, యువతకు, సాధువులకు విక్రయించేవాడని తెలిపారు. పట్టుబడిన నిందితుడు అరవిందను పోలీసులు అరెస్టుచేశారు.

# ఫీజు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## వైఎస్సార్సీ ముఖ్యనేతలతో సజ్జల టెలికాన్ఫరెన్స్

**విజయవాడ మార్చి 7 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి కీలక ఆదేశాల జారీ చేశారు. ఈ నెల 12వ తేదీన ఫీజు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇక అదే రోజునవైఎస్సార్‌సీపీ ఆవిర్భావ వేడుకలనుఘనంగా నిర్వహించాలి సూచించారు. ఇది అన్ని వర్గాల ప్రజల పక్షాన నిలబడాల్సిన సందర్భం లక్షలాది మంది విద్యార్థులు, యువతను నిలువునా మోసగించిన కూటమి ప్రభుత్వంపై వారి పక్షాన శాంతియుతంగా వైసీపీ ఈ కార్యక్రమం చేపడుతోంది. పార్టీ క్యాడర్ అంతా క్రియాశీలకంగా దీనిలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. టెలికాన్ఫరెన్స్ పాల్గొన్న పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు రీజనల్ కో ఆర్డినేటర్లు అనుబంధ విభాగాల అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శులు, ముఖ్యనేతలకు కీలక సూచనలు చేశారు సజ్జల రామకృష్ణారెడ్డి. లక్షలాది మంది విద్యార్థులు యువతను నిలువునా మోసగించిన కూటమి ప్రభుత్వం ఒత్తిడి తీసుకువచ్చేందుకు పార్టీ అధినేత వైఎస్ జగన్‌ఫీజు పోరు కార్యక్రమానికి పిలుపునిచ్చారు. అన్ని జిల్లా కేంద్రాల్లో వైసీపీ శ్రేణులు, ఆయా వర్గాల ప్రజలు సంయుక్తంగా ర్యాలీగా జిల్లా కలెక్టర్‌కు మెమోరాండంను సమర్పించాలి. మొత్తం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు సజ్జల రామకృష్ణరెడ్డి కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తూ రైతులకు అండగా నిలుస్తూ ఎన్నికల తరువాత వైసీపీ రాష్ట్ర వ్యాప్తంగా అనినన జిల్లాల్లో చేపట్టిన కార్యక్రమం ఇప్పటికే విజయవంతమైంది. ఆ తర్వాత విద్యుత్ ఛార్జీలపై చేసిన కార్యక్రమం కూడా అదే స్థాయిలో విజయవంతం అయింది. ఈ రెండు కార్యక్రమాల ద్వారా వైసీపీ ఎంత బలంగా ఉందో ప్రజాసమస్యలపై ఎంత దృఢంగా ఉందో వెల్లడైందన్నారు. ఇక ఈ నెల 12న మన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతీ చోటా ఘనంగా ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలి. మన పార్టీపై ఉన్న ప్రజాభిమానం ఈ సందర్భంగా వెల్లడవ్వాలని సూచించారు సజ్జల అందుకే పార్టీ క్యాడర్ అంతా ఉత్సాహంగా పాల్గొని ప్రజాభిమానం ఏ మాత్రం తగ్గలేదని నిరూపించాలి. ఈ వేడుకలను అందరం విజయవంతం చేద్దాం ఈ కార్యక్రమాన్ని ఉదయాన్నే పూర్తి చేసుకుని అనంతరం ఫీజు పోరు కార్యక్రమం వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయాలన్నారు. మరోవైపు సోషల్ మీడియాకు సంబంధించి కొత్తగా మరికొంతమంది కార్యకర్తలపై పోలీసులు కేసులు పెట్టి వేధిస్తున్నారు, వారికి అవసరమైన న్యాయసహాయం అందించేందుకు లీగల్ సెల్ సిద్దంగా ఉందని ఏ సమయంలో ఎవరి దృష్టికి వచ్చినా వెంటనే లీగల్ సెల్‌ను అప్రమత్తం చేసి వారికి అండగా నిలబడాలని కీలక సూచనలు చేశారు.

# జాతీయ స్థాయిలో ఎస్వీయూ విద్యార్థుల ప్రతిభ



**తిరుపతివిద్య, మార్చి 7 ప్రభాతవార్త:** ఉత్తరప్రదేశ్ నోయిడాలోని అమిటీ యూనివర్సిటీ వేదికగా ఈనెల 3 నుంచి 7వతేదీవరకు జరిగిన జాతీయ విశ్వవిద్యాలయాల సాంస్కృతిక పోటీలలో ఎస్వీయూ విద్యార్థులు ప్రతిభచూపి ఫైనార్ట్స్ విభాగంలో ఓవరాల్ ఛాంపియన్స్ రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.వర్సిటీ కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్,ఆచార్య మురళీధర్ నాయకత్వంలోని వర్సిటీ విద్యార్థుల బృందంలోని ప్రతిభ చూపిన వారిలో మోడలింగ్ విభాగంలో కె.తేజ ప్రథమ స్థానం, ఇన్స్టలేషన్లో ఆర్ మోనిక,డి.దేవాల రెండవ స్థానం, మెహందీలో ఎస్ సంధ్య, దీప్తి రెండవ స్థానం, రంగోలిలో వీరాంజనేయులు రెండవస్థానం, పోస్టర్ మేకింగ్లో దేవా మూడవ స్థానం సాధించారు. ఈ సందర్భంగా వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు,అధ్యాపకులు ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.

# వీడియోలో నా గొంతు మార్చారు

## మాజీ ఎంపి గోరంట్ల మాధవ్

**విజయవాడ మార్చి 7 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీమాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌ను విజయవాడ పోలీసుల విచారించిన నేపథ్యంలో, అత్యాచార బాధితురాలి పేరును ప్రస్తావించిన విషయం తనకు గుర్తులేదని తెలిపారు.తాను మాట్లాడిన వీడియోలో ఆడియో తనది కాదన్నారు.అందులో గొంతు తనది కాదని బాధితురాలి పేరు తనకు తెలియదని దర్యాప్తు అధికారికి పొంతన లేని సమాధానాలిచ్చారు. పోక్సో కేసులో బాధితురాలి పేరు బయటపెట్టారంటూ మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ ఫిర్యాదు మేరకు మాధవ్‌పై విజయవాడ సైబర్‌క్రైమ్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో దర్యాప్తు అధికారి గుణరామ్ ఎదుట గురువారం ఆయన హాజరయ్యారు. గురువారం మధ్యాహ్నం 12.45కు వచ్చి, 1.30 కి బయటకు వచ్చారు. దాదాపు 10 ప్రశ్నలు అడిగి, ఆయనకు నోటీసు ఇచ్చి పోలీసులు పంపించారు. ఎప్పుడైనా విచారణకు పిలిస్తే హాజరుకావాలని సాక్షులను బెదిరించకూడదని, దర్యాప్తునకు సహకరించాలని అందులో పేర్కొన్నారు. కాగా గతంలో పంపిన నోటీసులు తనకు అందలేదని ఇంటిచిరునామా మారిందని ఆయన చెప్పినట్లు సమాచారం. విచారణకు హాజరైన మాధవ్ వెంట న్యాయవాది ఒగ్గు గవాస్కర్‌నే అనుమతించారు. మరో న్యాయవాదితననూ అనుమతించాలని కోరగా పోలీసులు నిరాకరించారు. దీంతో విఠల్ అనే న్యాయవాది పోలీసులపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. చివరకు గవాస్కర్‌తో కలిసి మాధవ్ పోలీసుల విచారణ వెళ్లారు.

ఈ కేసు దర్యాప్తు అధికారిగా వ్యవహరిస్తున్న గుణరామ్ నిందితుడైన మాధవ్ ఇద్దరూ బ్యాచ్‌మేట్లే గతంలో మాధవ్ సీఐగా పనిచేస్తూ స్వచ్ఛంద పదవీవిరమణ చేసి వైకాపాలో చేరారు. వీరిద్దరూ 1996 లో ఎస్సైలుగా చేరారు. తప్పుడు కేసులను అడ్డుపెట్టి జగన్‌ను సీఎం చంద్రబాబు అడ్డుకోలేరు మూతిని అడ్డుపెట్టి సూర్యుడిని అడ్డుకోలేరన్న విషయాన్ని తెలుసుకోవాలి. ఎమర్జెన్సీ రోజుల్ని చంద్రబాబు గుర్తుచేస్తున్నారు. ప్రశ్నించినా, విమర్శించినా కేసులు పెడుతున్నారు.

వైకాపా నేతలు, కార్యకర్తలపై దాడు చేస్తుంటే మాత్రం కేసులు పెట్టడం లేదు. ఎప్పుడు ఎన్నికలొచ్చినా జగన్‌దే విజయం. చంద్రబాబు గెలిచేది లేదు.

కేసు దర్యాప్తునకు పోలీసులకు సహకరిస్తా. గతంలో సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హోంమంత్రి వంగలపూడి అనిత కూడా బాధితుల పేర్లను వెల్లడించారు. వాటిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తా. వారిపైనా కేసులు పెట్టాలి అని మాధవ్ అన్నారు.

# మహిళా మణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** మాతృత్వం, వీరత్వం, దాతృత్వం వంటి నవరసాలను పోషించగలిగే ఏకైక ప్రాణి ఈ ప్రపంచంలో కేవలం స్త్రీ మాత్రమే అని కీర్తించిన మంత్రి దుర్గేష్‌త్యాగంలో, అనురాగంలో తరగని పెన్నిధి మగువ అంటూ అభివర్ణనేడు(శనివారం) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా మణులకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు పెద్దపీట వేస్తోందని జర్మనీ పర్యటనలో ఉన్న మంత్రి దుర్గేష్ ఈ మేరకు ప్రకటనలో పేర్కొన్నారు. మహిళామూర్తులకు పురుషులందరూ దన్నుగా నిలవాలని మంత్రి దుర్గేష్ సూచించారు. మాతృత్వం, వీరత్వం, దాతృత్వం వంటి నవరసాలను పోషించగలిగే ఏకైక ప్రాణి ఈ ప్రపంచంలో కేవలం స్త్రీ మాత్రమే అని కీర్తించారు. మానవజాతి మనుగడకు ప్రాణం పోసింది మగువ.. త్యాగంలో, అనురాగంలో తరగని పెన్నిధి మగువ అంటూ అభివర్ణించారు.స్వాతంత్రోద్యమ సమయంలో మొట్టమొదటగా కత్తిపట్టిన వీరనారి ఝాన్సీలక్ష్మీబాయి దగ్గర్నుంచి నేటి చెడు మీద పోరాటం చేస్తున్న ప్రస్తుత ప్రజా ప్రతినిధుల వరకు ఎందరో మహిళామణులు విస్తృతంగా సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో మహిళా హక్కులు హరించబడ్డాయని, మహిళాశక్తి సన్నగిల్లిపోయిందని విమర్శించారు. ప్రపంచంలోని ప్రతి విజయవంతమైన సమాజం వెనుక బలమైన సాధికారత కలిగిన మహిళ ఉంటుందన్నారు.

# టిడిఆర్ బాండ్ల జారీలో అక్రమాలపై రీజినల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ సీఐడీ విచారణ కొనసాగుతుంది: మంత్రి నారాయణ

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీఆర్ బాండ్ల జారీలో జరిగిన అక్రమాలపై రీజినల్ విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ తో పాటు సీఐడీ విచారణ కొనసాగుతుందని ఏపీ పురపాలక,పట్టణాభివృద్ధిశాఖా మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు.విచారణ నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు...అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల్లో విశాఖపట్నం తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు అడిగిన ప్రశ్నకు మంత్రి నారాయణ సమాధానం ఇచ్చారు...టీడీఆర్ బాండ్ల జారీలో ఒక్క విశాఖపట్నంలోనే కాకుండా తణుకు,తిరుపతిలో కూడా అక్రమాలు జరిగాయన్నారు...తణుకులో 63.24 కోట్ల విలువైన బాండ్లు ఇవ్వాల్సి ఉండగా 754 కోట్లకు బాండ్లు జారీ చేసారని అన్నారు...రూరల్ ఏరియాలో భూమి ఇచ్చి పట్టణంలో ఉన్న ఇంటి అడ్రస్ ఇవ్వడంతో ఆ ఇంటి విలువ ఆధారంగా బాండ్లు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు... ఇదే విధంగా తిరుపతిలో 170..99 కోట్ల విలువైన 29 బాండ్లు జారీ చేసారన్నారు..గత ప్రభుత్వంలో టీడీఆర్ లు జారీలో అక్రమాలు జరగడంతో వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఐదు నెలల పాటు టీడీఆర్ లు నిలిపివేసామని సభలో తెలిపారు... ప్రస్తుతం రాష్ట్రంలో 965 టీడీఆర్ బాండ్ల జారీ పెండింగ్ లో ఉండగా...482 దరఖాస్తులకు షార్ట్ ఫాల్ ఇచ్చారని..265 దరఖాస్తులకు గిఫ్ట్ డీడ్ ఇవ్వాల్సి ఉందన్నారు...మరో 218 దరఖాస్తులు నోటిపై చేసారని,బాండ్లు జారీ చేయాల్సి ఉందని మంత్రి స్పష్టం చేసారు. గత ప్రభుత్వంలో టీడీఆర్ బాండ్ల జారీలో అక్రమాలతో పాటు అన్ని అంశాలపై మూడో నెలల్లో స్పష్టత ఇస్తామని మంత్రి నారాయణ తెలిపారు. ..టీడీఆర్ బాండ్ల జారీలో ఒక్క విశాఖపట్నంలోనే కాకుండా తణుకు,తిరుపతిలో కూడా అక్రమాలు జరిగాయన్నారు...తణుకులో 63.24 కోట్ల విలువైన బాండ్లు ఇవ్వాల్సి ఉండగా 754 కోట్లకు బాండ్లు జారీ చేసారని అన్నారు...రూరల్ ఏరియాలో భూమి ఇచ్చి పట్టణంలో ఉన్న ఇంటి అడ్రస్ ఇవ్వడంతో ఆ ఇంటి విలువ ఆధారంగా బాండ్లు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు.

# జెన్ కో నుంచి పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి

## : మంత్రి గొట్టిపాటి రవి కుమార్

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్ వ్యవస్థను గత ఐదేళ్లలో వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం విచ్ఛిన్నం చేసిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆరోపణలు చేశారు. వైకాంగ్రెస్‌పార్టీ నాయకులు పెంచిన విద్యుత్ చార్జీలపై వాళ్లే ధర్నాలు చేసి, ప్రశ్నలు అడుగుతున్నారని అన్నారు. విద్యుత్ శాఖకు సంబంధించిన పలు విషయాల గురించి అసెంబ్లీలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడారు. 2022- 23,2023-24 సంవత్సరాలకు గానూ వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం రూ.15 వేల కోట్లు భారం మోపిందని చెప్పారు. 2014-19 వరకు టీడీపీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదని స్పష్టం చేశారు. మిగులు విద్యుత్‌తో రాష్ట్రాన్ని తమ ప్రభుత్వం వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వానికి అప్పగించామని తెలిపారు. జగన్ అనాలోచిత చర్యలతో నాడు 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి భారం మోపారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ధ్వజమెత్తారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను కూడా వైసీపీ నాయకులు తరిమి కొట్టారని మండిపడ్డారు. గత టీడీపీ హయాంలో 8 గిగావాట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి చేశామని తెలిపారు. అధిక ధరలకు విద్యుత్ కొనుగోళ్లకు రూ.10 వేల కోట్లు ఖర్చు చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యుత్ కొనుగోళ్లు భారీగా తగ్గాయన్నారు. జెన్‌కో నుంచి పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ... విద్యుత్ కొనుగోళ్లకు చెక్ పెడుతున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం భవిష్యత్తులో కూడా విద్యుత్ చార్జీలను పెంచబోదని స్పష్టం చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా అసెంబ్లీ, శాసన మండలిలో వైసీపీ నాయకులు ప్రశ్నలు అడుగుతున్నారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి పరంగా అనేక అవాంతరాలు ఎదుర్కొందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. 2014 లో అధికారం చేపట్టిన తెలుగుదేశం పార్టీ విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టిందని మంత్రి పేర్కొన్నారు. 2014- 2019 మధ్య కాలంలో ఏడు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగిందని వివరించారు. 2019 ఎన్నికల సమయానికి ఆంధ్రప్రదేశ్ మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలిచిందన్నారు. టీడీపీ హయాంలో విద్యుత్ రంగ అభివృద్ధికి ఎంతో కృషి చేసినట్లు మంత్రి తెలిపారు. అనంతరం అధికారం చేపట్టిన వైకాంగ్రెస్‌పార్టీ విద్యుత్ రంగాన్ని భ్రష్టు పట్టించిందని ఆరోపించారు. కృష్ణపట్నం రెండో ఫేజ్, ఇబ్రహీపట్నం వీటీపీఎస్ ఐదో ఫేజ్ ప్లాంట్లను షట్ డౌన్ చేయించి ఉత్పత్తిని నిలిపివేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా 900 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థం ఉన్న పోలవరం ప్రాజెక్ట్ 2019 సమయానికి 70 శాతం పూర్తయినా... వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో మిగిలిన 30 శాతం పూర్తి చేయలేదని చెప్పారు. అంతే కాకుండా కొత్త పవర్ ప్లాంట్ల నిర్మాణాలు లేకుండా చేశారని ఆరోపించారు. పునరుత్పాదక విద్యుత్ రంగానికి సంబంధించి గత ప్రభుత్వం సోలార్, విండ్ ఉత్పత్తిని కూడా ఆపేశారన్నారు.

# అసెంబ్లీ సమావేశాల్లో క్వశ్చన్, జీరో అవర్‌లు రసవత్తరం

## సోమవారానికి వాయిదా పడ్డ శాసనసభా సమావేశాలు

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో క్వశ్చన్.జీరో అవర్లు రసవత్తరంగా జరుగుతున్నాయి.సభ్యుల ప్రశ్నలకు మంత్రులు సమాధానాలను అందిస్తూ ముందుకు సాగుతున్నారు.సమావేశాలను స్పీకరు అయ్యన్న పాత్రుడు,డిప్యూటీ స్పీకరు రఘురామకృష్ణరాజులు సమయస్పూర్తితో నిర్వహిస్తున్నారు.సమావేశంలో స్పీకరు స్ధానంలో ఆశీసునులైనప్పుడు ఉపసభాపతి రఘురామరాజు చలోక్తులు విసురుతూ సభ్యులను సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.శుక్రవారం సభలను సోమ వారం వాయిదా వేసారు.ఈ రెండు రోజులు అనేక విషయాలపై అవగాహనతో రావాలని ఉపసభాపతి సూచించారు.సభలో పలు అంశాలను చర్చించే సందర్భంలో ఖచ్చితంగా సమయపాలన కావాలన్నారు.జీరో అవర్ వేస్ట్‌గా మారుతుందనే అసంతృప్తి సభ్యుల్లో లేకుండా ప్రతి క్వశ్చన్ పాయింట్‌ను ఒక మంత్రి బాధ్యతగా తీసుకుని నోట్ చేసుకోవాలని తాను సూచించగానే ఆ బాధ్యతను మంత్రి అచ్చెన్న నాయుడు స్వీకరించడం సంతోషంగా ఉందన్నారు.ఇక సభలో ఇవ్వాళ,నిన్న వ్యవసాయ శాఖ, పశు సంవర్ధకశాఖ, సహకారశాఖ, దేవాదాయ, పంచాయతీరాజ్‌శాఖల పద్దు ఆమోదం కోసం మంత్రులు అచ్చెన్నాయుడు, ఉపముఖ్యమంత్రి తరుపున నాదెండ్ల మనోహార్, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రతిపాదనలు ప్రవేశపెట్టారు. మంత్రులు బిసి జనార్ధనరెడ్డి,గొట్టిపాటి రవికుమార్,పి.న ారాయణలు ఆయా అంశాలపై బదులు ఇచ్చారు. ఈ సమయంలో ఆనం మాట్లాడుతూ తనపేరు, శాఖపేరు పెద్దగా ఉన్నాయని లెక్కలు తగ్గిపో తున్నాయని చలోక్తి విసిరారు. ప్రతిపాదనలపై నెల్లిమర్ల జనసేన ఎమ్మెల్యే లోకం నాగమాధవి పంచాయతీరాజ్‌శాఖపై మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో పంచాయతీరాజ్ శాఖను నిర్వీర్యం చేశారని, దాన్ని పవన్ కల్యాణ్ నేతృత్వంలో ముందుకు తీసుకెళుతున్నారని తెలిపారు. ప్రతి గ్రామంలోనూ శానిటేషన్, మంచినీటి సరఫరా అంశాలకు ప్రాధాన్యత ఇచ్చి ముందుకెళుతున్నట్లు తెలిపారు. భీమవరం ఎమ్మెల్యే పులివర్తి రామాంజనేయులు మాట్లాడుతూ ఉపాధి హామీ కింద సిమెంటు రోడ్లు వేస్తున్నట్లు తెలిపారు. డ్రెయిన్లు లేకపోవడం వల్ల మురికి గుంటలు తయారవుతున్నాయని, డ్రెయిన్లకు, అలాగే డంపింగ్‌యార్డులకు అనుమతి ఇవ్వాలని కోరారు. సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఆధ్వర్యాన గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లను వేయాలని కోరారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ పంచాయతీల్లో రోడ్లు, డ్రెయిన్లు ఒకసారి పూర్తి చేయాలని కోరారు. వ్యవసాయశాఖపై పొన్నూరు ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి మాట్లాడుతూ రైతులకు లక్ష రూపాయల వరకూ రుణమాఫీ చేసినట్లు తెలిపారు. అలాగే టెక్నాలజీ వచ్చిన తరువాత సాగుఖర్చును తగ్గించుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో సాగువృద్ధి నాలుగుశాతం తగ్గిందని అన్నారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ గతేడాది కృష్ణాజిల్లాలో ఆరు లక్షల టన్నుల కొనుగోలు జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో రైతులు ధాన్యాన్ని రోడ్లపై పడబోసి నిరసన వ్యక్తం చేసిన పరిస్థితి ఉందని అన్నారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ రైతులకు సబ్సిడీ యంత్రాలు ఇవ్వడంతోపాటు, సేంద్రీయ వ్యవసాయాన్ని పెంచాలని కోరారు. సేంద్రీయమ వ్యవసాయంపై ప్రభుత్వం శిక్షణ ఇవ్వాలని కోరారు. బూర్ల రామాంజనేయులు, వంశీకృష్ణ శ్రీనివాస్, బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడారు. బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

# ఎస్ఎస్‌సి విద్యార్థుల హాల్‌టికెట్లు విడుదల

## వెబ్‌సైట్‌లో అందుబాటులోకి..

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 21 నుంచి జరగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చారు. విద్యార్థుల హాల్‌టికెట్లను ఎస్ఎస్‌సి బోర్డు అధికారక వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. వాటిని పాఠశాలలకు సైతం పంపించనున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ ఎ.కృష్ణారావు తెలిపారు. రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకి పంపించామని డైరెక్టర్ కృష్ణారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకవేళ యాజమాన్యాలు హాల్ టికెట్లు ఇవ్వడానికి నిరాకరిస్తే.. విద్యార్థులు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొని పరీక్షలకు హాజరు కావొచ్చని స్పష్టం చేశారు. ఈ నెల 21 నుంచి ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షలు ప్రారంభంకానుండగా.. ఏప్రిల్ 4 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. సైన్స్ పరీక్షను రెండు రోజులు నిర్వహిస్తున్నందున.. పార్ట్-1 ఫిజికల్ సైన్స్ పరీక్షను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు.. పార్ట్-2 బయలాజికల్ సైన్స్ పరీక్షను కూడా ఇదే సమయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షల కోసం రాష్ట్రంలో 2500 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 11,544 ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల నుంచి 4.97 లక్షల మంది విద్యార్థులు ఎస్ఎస్‌సి పరీక్షలు రాయడానికి ఫీజును చెల్లించారు. విద్యార్థులు ఇప్పటి వరకు చదివిన పాఠశాలలకు దగ్గరలోనే పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. ఇప్పటికే పరీక్షా కేంద్రాలను ఎంపిక చేసినట్టు ప్రకటించారు.




పురస్కారాలు ప్రదానం చేస్తున్న జస్టిస్ శ్రావణ్‌కుమార్, జైళ్ల శాఖ డిజిపి సౌమ్యామిశ్రా

# మహిళా సాధికారతే ప్రపంచ సాధికారత

## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రావణ్‌కుమార్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 7, ప్రభాతవార్త:** మహిళా సాధికారతే ప్రపంచ సాధికారత అని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.శ్రావణ్‌కుమార్ అన్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళా పురోభివృదికి ఉద్దేశించిందని అన్నారు. అయన పేర్కొన్నారు శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై సృజన సాంస్కృతిక సాహిత్య సంస్థ సంస్థ చైర్మన్ అర్చన చౌదరీ, పూంజల రమ్యతేజ, పి.శశిసుధీర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని సృజన జీవిత సాఫల్య పురస్కారం తెలంగాణ పారిశ్రామిక మోలిక సంస్థ టి నిర్మలా జగ్గా రెడ్డి కి సృజన ప్రతిభా పురస్కారాలు సీనియర్ జర్నలిస్ట్ స్వప్నకు నటి ప్రీతి నిగంకి మహిళా క్రికెట్ కమిటీ సభ్యులు ధనలక్ష్మి మ్రకి, సామాజిక సేవా కార్యకర్త అర్చలకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్( జైళ్ళు) సౌమ్య మిశ్రా తో కలసి సంస్థ పక్షాన జస్టిస్ శ్రవణ్ కుమార్ బహుకరించి మాట్లాడారు. వివిధ రంగాలకు చెందిన మహిళాలను ఎంపిక చేసుకొని సృజన సంస్థ వారిని గుర్తించటం అపురూపం అన్నారు. ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నినాదం స్త్రీ సమానత్వ పరిరక్షణ అని దీనిని పాటిద్దాం అని చెప్పారు. సౌమ్య మిశ్రా మాట్లాడుతూ సృజన సంస్థ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు సేవారంగం లో చేస్తూన్న కృషి ప్రశంసనీయం అన్నారు. సంస్కృతిని కళలను కాపాడే వారిని గౌరవించడం ఉత్తమ సంస్కారం అన్నారు. సంస్థ స్థాపకురాలు అంజనా చౌదరి అధ్యక్షత వహించి మాట్లాడుతూ సృజన సంస్థ 35 ఏళ్లుగా వివిధ సేవా కార్యక్రమాలు తో పాటు దేశ వ్యాప్తంగా భారతీయ నృత్య ప్రక్రియలు కు వేదిక కలిపిస్తోందని వివరించారు. వేదిక పై నాట్య గురువు కృష్ణ భారతి తమ అభినందన తెలిపారు తొలుత మాధవీ లత శిష్య బృందం ప్రదర్శించిన భరత నృత్య అంశాలు ఆకట్టుకున్నాయి. గొల్ల కృష్ణ వ్యాఖ్యానం సందర్భోచితంగా నిర్వహించారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా మంత్రి కొండా సురేఖ శుభాకాంక్షలు

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సరేఖ మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అంటే వంటింటి కుందేళ్ళు అని అనే వాళ్ళు... కానీ, నేడు ఈ ప్రపంచపు ప్రగతికి రథ చక్రాలు.మహిళా సాధికారత కోసం రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న తలంపుతో వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే కార్యక్రమాలను అమలు పరుస్తోందన్నారు. గతంలో మహిళా సంఘాలు అంటే స్వయం ఉపాధి. కాని ప్రజా ప్రభుత్వంలో మహిళా సంఘాలు అంటే పది మందికి ఉపాధి.మహిళను వ గౌరవించడం మన సంస్కృతి. అందుకే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తోంది. దాంతో ఆదా అయ్యే మొత్తాన్ని ఇతర అవసరాలకు ఖర్చు చేసుకునే వెసులు బాటు మహిళలకు కలిగింది. ఇప్పటివరకు సుమారు కొట్లాది మంది మహిళలు ఈ పథకం ఉపయోగించుకున్నారని తెలిపారు.

# సిఎం రేవంత్‌రెడ్డికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ లేఖ

## 61 యేళ్లు దాటిన విఆర్ఏ వారసులకు విఎల్ఏ పోస్టుల్లో అవకాశం కల్పించాలి

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 61 సంవత్సరాలు దాటిన విఆర్ఎ వారసులకు.. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో నియమిస్తున్న విలేజ్ లెవల్ ఆఫీసర్ (విఎల్ఎ) పోస్టుల్లో అవకాశం కల్పించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు జాన్‌వెస్లీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శుక్రవారం లేఖ రాశారు. గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడానికి 10,950 విలేజ్ లెవల్ అధికారుల (విఎల్ఓ)ను నియమించాలని రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం పట్ల హార్షం వ్యక్తం చేస్తున్నట్టు లేఖలో పేర్కొన్నారు.

ఈ నియామకాల్లో అతితక్కువ వేతనాలతో తరతరాలుగా ప్రభుత్వానికి, ప్రజలకు సేవలం దిస్తూ 61 సంవత్సరాలు పైబడిన విఆర్ఎ వారసులకు కూడా అవకాశం కల్పించి, వారి కుటుంబాలను ఆదుకోవాలని లేఖలో కోరారు. 61 యేళ్లు పైబడిన విఆర్ఎ వారసులకు ఉద్యోగాలిస్తామని.. జిఒ నం 81, 85 లను 2023, జూలై, ఆగస్టు నెలల్లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిందని గుర్తు చేశారు. జిఒలు వచ్చి రెండేళ్లు కావస్తున్నా 61 సంవత్సరాల వయస్సు దాటిన 3,797 మంది విఆర్ఎ వారసులకు ఉద్యోగాలివ్వకుండా కాలయాపన జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తండ్రి ఉద్యోగం కొడుకుకు తప్పకుండా వస్తుందనే ఆశతో, ఆస్తి పంపకాల్లో భాగంగా ఉన్న కొద్దిపాటి భూమి అన్నదమ్ములకు ఇచ్చారని.. భూమి లేనివారు లక్షలాది రూపాయలు వడ్డీలకు అప్పులు తెచ్చి ఇచ్చారని లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం అప్పులు కట్టలేక, ఉద్యోగాలు రాక ఆర్థిక ఇబ్బందులతో, మనో వేదనతో వీరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని జాన్‌వెస్లీ లేఖలో గుర్తు చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా వీరిపట్ల మానవతా దృక్పథంతో స్పందించి 61 సంవత్సరాల వయస్సు పైబడిన విఆర్ఎ వారసులకు.. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో నియమించబోయే విఎల్ఎ ఉద్యోగాల్లో అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో జాన్‌వెస్లీ కోరారు.

# బిఆర్ఎస్‌తో లోపాయికారి ఒప్పందంతోనే బిజెపి గెలిచింది

## దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌తో లోపాయికారీ ఒప్పందంతోనే బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిచిందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి వివరణ ఇచ్చారు. గాంధీ భవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణలో వచ్చే పదేండ్లు కాంగ్రెస్ అధికారంలోఉంటుందని ఆయన జోస్యం చెప్పారు. బండిసంజయ్, కిషన్‌రెడ్డిలు రెండు ఎమ్మెల్సీ లుగెలువగానే మేమే తెలంగాణలో అధికారంలోకి వస్తామని పగటివి కలలు కంటున్నారని ఎద్దేవాచేశారు. లోకల్‌బాడీ ఎన్నికలలో రెండు సీట్లుకూడా రావని ఆయన అన్నారు. తెలంగాణకు నిధులు రాకుండా అడ్డుకుంటున్న ద్రోహులు కిషన్‌రెడ్డి బండిసంజయ్‌లు అని ఆయన దూషించారు,. ఎమ్మెల్సీ ఎన్నికలను మేం పట్టించుకోవడంలేదని మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడే మేం జీవన్‌రెడ్డిని అక్కడ నుంచి గెలిపించామని చరిత్రను గుర్తుచేసుకున్నారు.2018లో 103స్థానాలలో డిపాజిట్లు కోల్పోయింది బిజెపి అని ఆయన ఎద్దేవాచేశారు. 2023లో 63స్థానాలలో డిపాజిట్లుకోల్పోయిందని వివరించారు. బిఆర్ఎస్ నేతలను కేసుల నుంచి కాపాడుతూ బిజెపి లబ్ది పొందుతోందని అన్నారు. తీన్మార్ మల్లన్న అన్ని అబద్దాలు మాట్లాడుతున్నారని ఆయన ఆరోపించారు. పబ్లిసిటికోసం లిక్కర్ డాన్ కవిత సిఎం రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేస్తుందని ఆయన అన్నారు.

# 42 శాతం బిసి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి

## ప్రభుత్వానికి ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్



సమావేశంలో అభివాదం చేస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, సుధాకర్ ముదిరాజ్ తదితరులు

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** స్థానిక సంస్థలు,విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లలో ప్రభుత్వం చిత్తశుద్ధితో 42శాతం బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం కాచిగూడలో జరిగిన బీసీ సంఘాల ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో బీసీ రిజర్వేషన్లను 42 శాతంకు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం పట్ల హార్షం వ్యక్తం చేశారు. పెంచిన రిజర్వేషన్లు సక్రమంగా అమలు జరిగే వరకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కుల గణన విషయంలో ప్రభుత్వం ఇప్పటివరకు సరైన విధానం అమలు చేయలేదని ఆరోపించారు. లోపభూయిష్టమైన విధానాలు అమలు చేయడం వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. వివిధ సందర్భాల్లో ప్రభుత్వ లెక్కల ప్రకారమే 4కోట్లకు పైగా జనాభా ఉంటే, ప్రభుత్వం ఇటీవల చేపట్టిన జనగణనలో మాత్రం 3కోట్ల 55 లక్షల మంది ఉన్నట్లు మాత్రమే తేల్చారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం రీసర్వే కూడా సరిగ్గా చేపట్టకపోవడంతో కేవలం 15 లక్షల మంది మాత్రమే తమ వివరాలు అందజేయడం జరిగిందన్నారు. ఏమాత్రం అవగాహన లేని ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ద్వారా, ఆన్లైన్ ద్వారా, టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కులగణన కుటుంబ సర్వే చేపడితే సర్వే ఫలితాలు తప్పుల తడకగా రాకపోతే ఇంకా ఏవిధంగా వస్తాయని ఆయన ప్రశ్నించారు. మొత్తం ప్రభుత్వ యంత్రాంగం, ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల ద్వారా కుటుంబ సర్వే చేపడితే ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేసేవారని, దీంతో సర్వే ఫలితాలు వందకు వంద శాతం కరెక్టుగా వచ్చేవని ఆయన పేర్కొన్నారు. అసలు కుటుంబ సర్వే చేపట్టడం ప్రభుత్వానికి ఇష్టం లేనట్టుగా చేపట్టడం వల్లే అనుకున్న ఫలితాలు రాలేదన్నారు.

# ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్ క్యాంప్ సెలక్షన్స్‌లో నారాయణ జైత్రయాత్ర!

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** హోమిబాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్, భారతప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఓరియంటేషన్ కమ్ సెలక్షన్ క్యాంప్‌కి, ఇంటర్నేషనల్ మ్యాథమ్యాటికల్ ఒలింపియాడ్ ట్రైనింగ్ క్యాంప్‌కి అత్యధికంగా 65 మంది నారాయణ విద్యార్థులు ఎంపికయ్యారు. ఓరియంటేషన్ కమ్ సెలక్షన్ క్యాంప్ (ఓసిఎస్‌సి)లో భాగంగా ఆస్ట్రానమీ క్యాంప్‌కి 14 మంది, ఫిజిక్స్ క్యాంప్‌కి 9 మంది, జూనియర్ సైన్స్ క్యాంప్‌కి 9 మంది. జూనియర్ ఆస్ట్రానమీ క్యాంప్‌కి 7 మంది, కెమిస్ట్రీ క్యాంప్‌కి 7 మంది, బయాలజీ క్యాంప్‌కి 7 మంది కలిపి మొత్తంగా 53 మంది విద్యార్థులు ఎంపిక కాగా... ఇంటర్నేషనల్ మ్యాథమ్యాటికల్ ఒలింపియాడ్ ట్రైనింగ్ క్యాంప్కి (ఓసిఎస్‌సి) 12 మంది, మొత్తంగా 65 మంది నారాయణ విద్యార్థులు ట్రైనింగ్ క్యాంపుకి అర్హత సాధించినట్లు నారాయణ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్స్ డాక్టర్ సింధూర నారాయణ, శరణి నారాయణ తెలిపారు. ఇంటర్నేషనల్ ఒలింపి యాడ్స్ ట్రైనింగ్ క్యాంప్‌కి ఎంపికైన ప్రతి 4 గురు విద్యార్థుల్లో ఒకరు నారాయణ విద్యార్థి కావటం ఎంతో గర్వ కారణమని వారు పేర్కొన్నారు. ఓరియం టేషన్ కమ్ సెలక్షన్ క్యాంప్ (ఐఎంఓటిసి)లో కఠినమైన దశలు పూర్తయిన అనంతరం భారత్ తరపున ఆయా ఒలింపియాడ్‌కి ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఒక్క నారాయణ నుండే 65 మంది విద్యార్థులు ఎంపిక అవ్వటం ఎంతో సంతోషించదగ్గ పరిణామన్నారు. యావత్ భారతదేశంలోనే నారాయణ విద్యాసంస్థలు తప్ప మరే ఇతర సంస్థ ఇంతటి అత్యద్భుత విజయం సాధించలేదన్నారు. రాష్ట్రస్థాయిలో అయినా, జాతీయస్థాయిలో అయినా పోటీ పరీక్ష ఏదైనా నెం.1 స్థానాన్ని నారాయణ విద్యార్థులే కైవసం చేసుకోవటం ఆనవాయితీగా వస్తోందన్నారు.ఈ సందర్భంగా డైరెక్టర్స్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచానికి ధీటుగా నారాయణ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు తెలి పారు. సబ్జెక్టు బేసిక్స్‌పై స్ట్రాంగ్ ఫౌండేషన్‌తోపాటు ఫండమెంటల్స్ కూడా సమగ్ర అవగాహన కలిగి ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# ఇంటర్ ఫస్టియర్ ఇంగ్లీష్ పరీక్షల్లో ఆరు మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బుధవారం(మార్చి 5) నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పేపర్-1 పరీక్షలో రాష్ట్ర వ్యాప్తంగా 6 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. సూర్యాపేటలో ఒకటి, నాగర్ కర్నూల్ జిల్లాలో 5 కేసులు నమోదైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు రాష్ట్రంలో 96.87 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇంగ్లీష్ పేపర్-1 పరీక్షకి 5,03,104 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 4,87,317 మంది హాజరయ్యారు. మరో 15,787 మంది(3.13శాతం) పరీక్షలకు హాజరు కాలేదు. శుక్రవారం జరిగిన పరీక్షలకి సెట్ ఏ పేపర్‌ను ఎంపిక చేశారు. ఇంటర్ బోర్డు నుంచి అబ్జర్వర్స్‌ను సూర్యాపేట, నిజామాబాద్, నాగర్‌కర్నూల్, వికారాబాద్, మెదక్, హైదరాబాద్ జిల్లాలకు పంపించినట్టు బోర్డు కార్యదర్శి తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు హాల్‌టికెట్లలో క్యూఆర్ కోడ్‌ను అమలు చేయడంతో.. విద్యార్థులు సరైన సమయానికి పరీక్షా కేంద్రాలకు హాజరైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణఆదిత్య తెలిపారు. హాల్‌టికెట్లపై క్యూఆర్‌కోడ్ ఎంతో ఉపయోగపడుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారని తెలిపారు.

# ప్రతి రంగంలోనూ ఆధిపత్యాన్ని సాధిస్తోన్న మహిళలు

## ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సమాజంలో సగభాగమైన మహిళలు నప్రతిరంగంలోనూ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి అన్నారు. మహిళా రత్న పురస్కార్-2025ని అందుకున్న శీతల్ చౌహాన్‌ను ఆయన శుక్రవారం తమ కార్యాలయంలో సన్మానించారు. ట్రాన్స్‌పోర్ట్ శాఖ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న శీతల్ చౌహాన్‌ను తెలంగాణ ఇంటెలెక్చువల్స్ ఫోరం ప్రతినిధులతో కలిసి సన్మానించారు. తెలంగాణ రాష్ట్రంలోప్రజా సేవ, రహదారి భద్రత, రవాణా నియంత్రణ రంగాల్లో శీతల్ చౌహాన్ విశేష కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫోరం ప్రతినిధులు రాజ నారాయణ ముదిరాజ్, ఎండి అక్తర్ అలీ, జయసుధ, రవితేజ, నాగలక్ష్మీతో పాటు తెలంగాణ ఉన్నత విద్యామండలిమహిళా సిబ్బంది పాల్గొని, మహిళా సాధికారతకు ఇదొక గొప్ప గుర్తింపు అంటూ ప్రశంసలు కురిపించారు. మహిళా సాధికారతకు పురస్కారం ఇవ్వడం ఒక గుర్తింపని.. అది ప్రేరణ అన్నారు. మహిళలు ఏ రంగంలోనైనా అగ్రస్థాయికి ఎదిగేందుకు పురుషులు ప్రోత్సాహం అందించాలనీ, సమాన హక్కులు కల్పించాలని బాలకిష్టారెడ్డి పిలుపునిచ్చారు. పురస్కార గ్రహీత శీతల్ చౌహాన్ తెలంగాణ ఉన్నత విద్యామండలి, తెలంగాణ ఇంటెలెక్చువల్స్ ఫోరం సంస్థలకు కృతజ్ఞతలు తెలుపుతూ.. ఈ గౌరవాన్ని ప్రభుత్వ సేవలో త్యాగం చేస్తున్న ప్రతి మహిళా అధికారి, ఉద్యోగినికి అంకితం చేస్తున్నట్టు పేర్కొన్నారు. యువతులు ధైర్యంగా ముందుకు సాగాలని, సమాజ నిర్మాణంలో తమ పాత్రను గుర్తించుకోవాలన్నారు.

# కరెంట్ షాక్‌తో ఇద్దరు రైతులు మృతి

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** పంట రక్షణకోసం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు యమ పాశం అయ్యాయి. పంటను కాపాడుకోవాలని అన్నదాతలు చేసిన ప్రయత్నం వారి పాలిట మృత్యువు దేవతగా మారింది. తమ పంటలను కాపాడుకోవడానికి పంట చుట్టూ విద్యుత్ తీగలతో కంచె ఏర్పాటు చేస్తుండగా అన్నదమ్ములు ఇద్దరూ మృత్యువాత పడ్డారు. ఈ విషాద ఘటన తెలంగాణాలోని సంగారెడ్డి జిల్లాలో చోటు చేసుకుంది. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం గోవింద్‌పూర్‌లో విషాదం చోటు చేసుకుంది. అడవి పందుల నుంచి పంట రక్షణ కోసం పొలం చుట్టూ ఇనుప తీగ వేసి విద్యుత్ కనెక్షన్ ఇస్తుండగా విద్యుదాఘాతంతో ఇద్దరు అన్నదమ్ములకు చెందారు. గోవింద్‌పూర్‌కు చెందిన ఎరుకల జగన్ (48), ఎరుకల మల్లేశం (44) వ్యవసాయంతో పాటు, తాపీ మేస్త్రీలుగా పని చేస్తూ జీవిస్తున్నారు. పొలంలో చెరకు, ఇతర పంటలను అడవి పందులు తరచూ ధ్వంసం చేస్తున్నాయి. పంటలను కాపాడుకునేందుకు గురువారం రాత్రి ఇద్దరూ పొలానికి వెళ్లి చుట్టూ ఇనుప తీగ ఏర్పాటు చేశారు. పొలం మీదుగా వెళుతున్న 32/11 కేవీ విద్యుత్తు తీగల నుంచి ఇనుప కంచెకు కనెక్షన్ ఇచ్చేందుకు యత్నిస్తుండగా ఇద్దరూ విద్యుదాఘాతానికి గురయ్యారు. జగన్, మల్లేశం పొలంలోనే ప్రాణాలు విడిచారు. అటుగా వెళ్లిన రైతులు ప్రమాదాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# 19 నెలల పాపపై వీధికుక్కల దాడి

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** నగరంలో వీధి కుక్కల దాడులు తీవ్రరూపం దాల్చడం కొనసాగుతూనే ఉన్నాయి. శుక్రవారం నగరంలోని కమలా నగర్‌లో వీధి కుక్క ఓ 19 నెలల చిన్నారి లక్ష్మిపై దాడిచేయడంతో తీవ్ర గాయాలపాలై ఆసుపత్రులో చేరింది. అయినా జిహెచ్ఎంసి అధి కారుల్లో చలనం లేకుండా పోయింది. జిహెచ్ఎంసి అధికారులు ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ చూపించి సంఘటన స్థలంలో ఉన్నటువంటి కుక్కలన్నిటి పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని స్థానికులు కోరు తున్నారు. వీధికుక్కలను సుదూర ప్రాంతాలకు తరలించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని గోల్నాక కార్పొ రేటర్ శ్రీమతి దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ అధికారులను కోరారు.



ఉద్యోగ నియామకపత్రాలు ఇప్పించాలని కోరుతూ డా.చిన్నారెడ్డికి వినతిపత్రం ఇస్తున్న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు

# హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ల సమస్యలు త్వరలో పరిష్కారం

## ప్రజావాణి ఇన్‌చార్జి డా.జి.చిన్నారెడ్డి


**హైదరాబాద్ (బేగంపేట) మార్చి 7, ప్రభాతవార్త:** టిజిపిఎస్సీ ద్వారా ఎంపికైన హాస్ట ల్ వెల్ఫేర్ ఆఫీసర్ల సమస్యలు త్వరలోనే పరిష్కారమవుతాయని ప్రజావాణి ఇన్‌చార్జి రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ డా.జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి తరలివచ్చిన హాస్టల్స్ వెల్ఫేర్ ఆఫీసర్లు ఈ మేరకు చిన్నారెడ్డిని కల్సి వినతిపత్రం అందించి తమకు ఉద్యోగ నియామకపత్రాలను ఇప్పించాలని కోరారు. స్పందించిన చిన్నారెడ్డి వెంటనే టీజీపీఎస్‌సీ కార్యదర్శి నవీన్ నికోసల్ కు ఫోన్‌చేసి మాట్లాడారు. సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని నికోలస్ చిన్నారెడ్డికి వివరించారు. అలాగే సంగారెడ్డి జిల్లా అమీర్‌పూర్ మండలం పటేల్ గూడా పంచాయతీ అక్రమ లేఅవుట్‌లోని 112 ప్లాట్లను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ఆ కాలనీవాసులు శుక్రవారం చిన్నారెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేసారు. కలెక్టర్‌కు ఫోన్‌చేసి వారిని ఆదుకోవాలని చిన్నారెడ్డి సూచించారు.

**ప్రజావాణిలో అందిన దరఖాస్తులు 346**

శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 346 దరఖాస్తులు అందాయి. డా.జి. చిన్నారెడ్డి దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలు పరిష్కరించారు.

# వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్‌గా సన్‌ప్రీత్‌సింగ్

## ప్రస్తుత కమిషనర్ అంబర్‌కిషోర్ ఝూ రామగుండం సిపిగా బదిలీ



సన్‌ప్రీత్‌సింగ్

**వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్‌గా సన్‌ప్రీత్‌సింగ్‌ను నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారిచేసింది. ప్రస్తుతం సూర్యాపేట జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న సన్‌ప్రీత్ సింగ్ 2011 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందినవారు. 2012 సంవత్సరంలో ములుగు ఎఎస్పీ, వరంగల్ రూరల్ ఓఎస్‌డిగా పనిచేశారు. అనంతరం ఎల్‌బి నగర్ డిసిపిగాను, ఎస్పీగా జగిత్యాలలో పనిచేశారు. ప్రస్తుతం పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్ ఝూ రామగుండం పోలీస్ కమిషనర్ బదలీ అయ్యారు.

# పిహెచ్‌సిల్లో 24 గంటలు వైద్యాధికారులు అందుబాటులో ఉండాలి

## ఒఆర్ఎస్‌తోపాటు ఇతర మందులు అదుబాటులో పెట్టుకోవాలి

## జిల్లా వైద్యాధికారులను ఆదేశించిన పబ్లిక్ హెల్త్ డైరెక్టర్

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వేసవి ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పిహెచ్‌సి) వైద్యాధికారులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని పబ్లిక్ హెల్త్ డైరక్టర్ డాక్టర్ బి రవీందర్ నాయక్ జిల్లా వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లా వైద్యాధికారులతో ఆయన శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. 24 గంటలూ జిల్లా ప్రధాన కార్యాలయంలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్(ఆర్ఆర్‌టి) అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది అయిన ఆశా, ఏఎన్ఎం వంటి వారు అందుబాటులో ఉండేలాగా.. ఓఆర్ఎస్ సాచెట్ల లభ్యతను నిర్ధారించుకొని వాటిని అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు. పిహెచ్‌సిలలో అందుబాటులో ఉన్న అవసరమైన మందులు ఐవి ద్రవాల నిల్వలను తనిఖీ చేసుకోవాలన్నారు.

రోజువారీగా నివేదించబడే వేడి సంబంధిత అనారోగ్య (హెచ్ఆర్ఐ) కేసుల డేటా సేకరించుకోవాలన్నారు. సాధారణ ప్రజలకు అధిక వేడి వలన కలిగే అనారోగ్యాలపై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేనప్పటికీ, అత్యవసర పరిస్థితుల్లో జనరేటర్లు వంటి విద్యుత్ బ్యాకప్ వనరులను పరిశీలించుకోవాలన్నారు. అన్ని క్లినికల్ సంస్థలలో అగ్నిమాపక భద్రతా చర్యలను పరిశీలించాలన్నారు. అన్ని క్లినికల్ సంస్థలలో అగ్నిమాపక భద్రతా పరికరాలు అమర్చారో లేదో పరిశీలించాలని.. విద్యుత్ ఆడిట్ చేయాలని సూచించారు. అన్ని క్లినికల్ సంస్థలలో అగ్ని ప్రమాదాలపై మాక్ డ్రిల్స్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని పబ్లిక్ హెల్త్ డైరక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్ డిఎంహెచ్‌వోలను ఆదేశించారు.

తెర

# 'బందీ' సక్సెస్ మీట్

విలక్షణ నటుడు ఆదిత్య ఓం బందీ అనే చిత్రంతో గత వారం ఆడియెన్స్‌ను పలకరించిన సంగతి తెలిసిందే. రఘు తిరుమల దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని గల్లీ సినిమా బ్యానర్‌పై నిర్మించారు. ఈ మూవీకి థియేటర్లో ఆడియెన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. బందీ మంచి విజయాన్ని సాధించడంతో చిత్రయూనిట్ సక్సెస్‌మీట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ జనరల్ సెక్రటరీ ప్రసన్న కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లో.. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ జనరల్ సెక్రటరీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, 'బందీ సినిమా అద్భుతంగా ఉంది. పర్యావరణాన్ని రక్షించాలనే ఉద్దేశంతో తీసిన ఈ చిత్రం అందరినీ ఆకట్టుకుంది. అందుకే ఈ సినిమాకు ఇంకా హౌస్ ఫుల్స్ పడుతున్నాయి. ఆదిత్య ఓం ఎంతో విలక్షణ నటుడు. యూపీ నుంచి ఇక్కడకు వచ్చి తన ప్యాషన్‌తో పని చేస్తున్నారు. బందీ విజువల్స్, కెమెరా వర్క్ అద్భుతంగాఉంది. రఘు తిరుమల మంచి పాయింట్‌తో సినిమాను చేశారు. అందరినీ ఆకట్టుకున్న ఈ చిత్రం మరింత ముందుకు వెళ్లాలి. కమర్షియల్‌గా బందీ సినిమా ఆడటం ఆనందంగా ఉంది' అని అన్నారు. రఘు తిరుమల మాట్లాడుతూ, 'మా లాంటి కొత్త వాళ్లని ఆదిత్య ఓం చాలా బాగా ఎంకరేజ్ చేశారు. ఆయన సహకారంతోనే ఈ మూవీని ఇంత బాగా తీయగలిగాం. ఆయన లేకపోతే ఈ సినిమానే లేదు. వెంకటేశ్వర రావు దగ్గు ఈ మూవీని చూసి ఎంతో ఎగ్జైట్ అయ్యారు. ఈ సినిమాలో మ్యూజిక్, విజువల్స్ గురించి అందరూ ప్రశంసిస్తున్నారు. ఈచిత్రాన్ని ఇంతలా ఆదరిస్తున్న ఆడియెన్స్‌కు థాంక్స్' అని అన్నారు. ఆదిత్య ఓం మాట్లాడుతూ, 'బందీ సినిమాను అందరూ ఆదరిస్తున్నారు. మీడియా ఇంకా సపోర్ట్ చేస్తే మరింత మందికి చేరుతుంది. ప్రస్తుతం పర్యావరణ అసమతుల్యత వల్ల ఎలాంటి అనర్థాలు జరుగుతున్నాయో అందరికీ తెలిసిందే. మంచి సందేశాన్ని ఇచ్చే బందీని ఇంత బాగా ఆదరిస్తున్న ఆడియెన్స్‌కు థాంక్స్. ఇలానే సపోర్ట్ చేస్తూ ఉంటే మరిన్ని మంచి చిత్రాలతో ఆడియెన్స్‌ను మెప్పించే ప్రయత్నం చేస్తాను. మా సినిమాను ఇంతలా ఆదరించి సక్సెస్ చేసిన ఆడియెన్స్‌కు థాంక్స్' అని అన్నారు.



# 'దిల్ రూబా' నుంచి ట్రైలర్

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా". ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తోంది."దిల్ రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. "దిల్ రూబా" సినిమా ఈనెల 14న హోలీ పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొడక్షన్ డిజైనర్ సుధీర్ మాట్లాడుతూ, "దిల్ రూబా" విలువలతో కూడిన ఫ్రెష్ లవ్ స్టోరీ. చాలా ఇంటెన్స్‌గా మూవీ ఉంటుంది. ఈ సినిమాను ది బెస్ట్‌గా స్క్రీన్ మీద ప్రెజెంట్ చేసేందుకు టీమ్ అంతా కష్టపడ్డాం. హోలీ రోజున మీరంతా "దిల్ రూబా"ను చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నా అన్నారు. డీవోపీ డానియేల్ విశ్వాస్ మాట్లాడుతూ, "దిల్ రూబా" సినిమా ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాం. ఈ సినిమాలో కిరణ్‌ని కొత్తగా చూస్తారు. ఆయన ఇంటెన్స్ పర్ ఫార్మెన్స్ మీకు బాగా నచ్చుతుంది. అలాగే డైరెక్టర్ విశ్వకరుణ్ సినిమా కథను ఎంత బాగా చెప్పారో అంత బాగా రూపొందించారు. రుక్సర్, క్యాతీ డేవిసన్ బాగా నటించారు. సిద్ధు క్యారెక్టర్ ను మా డైరెక్టర్ గారు రాసిన విధానం, కిరణ్ పర్ ఫార్మ్ చేసిన తీరు మీ అందరినీ ఆకట్టుకుంటుంది అన్నారు. ప్రొడ్యూసర్ రవి మాట్లాడుతూ, "దిల్ రూబా" ట్రైలర్‌కు మీరు ఇచ్చే రెస్పాన్స్ చూస్తుంటే హ్యాపీగా ఉంది. ఒక ప్రొడ్యూసర్‌గా, డిస్ట్రిబ్యూటర్‌గా నాకున్న అనుభవంతో చెబుతున్నా "దిల్ రూబా" కిరణ్ అబ్బవరం కెరీర్‌లో ఎప్పటికీ గుర్తుండిపోయే మూవీ అవుతుంది. 2019లో కిరణ్ నాకు ఈ కథ పంపించాడు. కథ బాగా నచ్చింది. అయితే ఇప్పటి ప్రేక్షకులకు సినిమాను గ్రాండియర్‌గా చూపిస్తేనే ఆదరిస్తున్నారు. ఈ క్రమంలోనే సారెగమా వారితో అసోసియేట్ అయ్యాం. "దిల్ రూబా" సినిమా కంటెంట్ మీరు చూస్తున్నారు ఎంత రిచ్‌గా ఉందో. హీరోయిన్స్ ఇద్దరూ మిమ్మల్ని కంటతడి పెట్టిస్తారు. వాళ్ల పర్ ఫార్మెన్స్ అంత బాగుంటుంది. దర్శకుడు విశ్వకరుణ్ కథ నెరేషన్ తో ఆకట్టుకుంటాడు. మాకు ఒక మంచి మూవీ చేశాడు. డీవోపీ డేనియల్, ప్రొడక్షన్ డిజైనర్ సుధీర్..మ్యూజిక్ చేసిన సామ్ సీఎస్ గారు.ఇలా టీమ్ అంతా చాలా కష్టపడ్డారు. నా ఫ్రెండ్స్ కొందరు ఈ ప్రాజెక్ట్ కోసం సపోర్ట్ చేశారు. వారందరికీ థ్యాంక్స్ చెబుతున్నా. ఈ నెల 14న హోలీ రోజున మా "దిల్ రూబా" సినిమా థియేటర్స్‌లో చూడండి. మీకు తప్పకుండా నచ్చుతుందని చెప్పగలను అన్నారు. డైరెక్టర్ విశ్వకరుణ్ మాట్లాడుతూ, "దిల్ రూబా" టీజర్ మీ ఆదరణ పొందింది. ఇప్పుడు ట్రైలర్ కూడా బాగుందని మీరు చెబుతుండటం సంతోషంగా ఉంది. ప్రేమ గొప్పది కాదు అది ఇచ్చే వ్యక్తి గొప్ప వాడు అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమాను రూపొందించాను. ఈ నెల 14న థియేటర్స్ లోకి వస్తున్నాం. మీ అందరికీ నచ్చేలా మూవీ ఉంటుంది. మీరంతా సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నా అన్నారు. హీరోయిన్ క్యాతీ డేవిసన్ మాట్లాడుతూ, "దిల్ రూబా" సినిమాలో మ్యాగీ అనే క్యారెక్టర్‌లో నటించాను. ఇంత మంచి రోల్‌లో నటించే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ విశ్వకరుణ్‌కి థ్యాంక్స్. అలాగే హీరో కిరణ్ ఇచ్చిన సపోర్ట్‌కు థ్యాంక్స్ చెబుతున్నా. ఈ మూవీలో సిద్ధు, మ్యాగీ లవ్ మీకు హార్ట్ టచింగ్‌గా అనిపిస్తుంది. ట్రైలర్‌లో కంటే మూవీలో నా మ్యాగీ క్యారెక్టర్ మీకు ఇంకా బాగా నచ్చు తుంది. హోలీ పండుగను మా మూవీతో మరింత హ్యాపీగా సెలబ్రేట్ చేసుకోండి. అన్నారు. హీరోయిన్ రుక్సర్ థిల్లాన్ మాట్లాడుతూ, "దిల్ రూబా" సినిమాలో అంజలి క్యారెక్టర్‌లో మిమ్మల్ని ఆకట్టుకుంటాను. ఈ క్యారెక్టర్ నేను చేయగలను అని నమ్మి అవకాశం ఇచ్చిన డైరెక్టర్ విశ్వకరుణ్‌కు థ్యాంక్స్. ఈసినిమా చూసే ప్రతి ఆడియెన్ అమ్మాయి అయితే అంజలిగా అనుకుంటారు, అబ్బాయిలు సిద్ధుతో పోల్చుకుంటారు. మా ఇద్దరి క్యారెక్టర్స్‌కు అంతగా కనెక్ట్ అవుతారని నమ్ముతున్నా. ఈ మూవీకి హీరో కిరణ్ ఇచ్చిన సపోర్ట్ మర్చిపోలేను. ఇష్టపడతారు. మా ప్రొడ్యూసర్స్ సారెగమా, శివమ్ సెల్యులాయిడ్స్ వారికి థ్యాంక్స్. ఈ నెల 14న థియేటర్స్‌లో "దిల్ రూబా" వస్తుంది.



# 'సంతాన ప్రాప్తిరస్తు' టీజర్

విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా టీజర్ ఇటీవల విడుదలై భారీ స్పందన తెచ్చుకుంది. ఈ టీజర్‌ను తాజాగా గానా అండ్ రేడియో మిర్చి నిర్వహించిన మైండ్ స్పేస్ ఎకో రన్‌లో ప్రదర్శించారు. ఈ టీజర్ ఎకో రన్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో హీరో విక్రాంత్, హీరోయిన్ చాందినీ చౌదరి, నిర్మాతలు మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి, దర్శకుడు సంజీవ్ రెడ్డి, రైటర్ షేక్ దావూద్ జీ పాల్గొన్నారు. ఈ చిత్రంలో హీరో విక్రాంత్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కావడంతో, టీజర్‌లో అతని క్యారెక్టర్‌ను చూసిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు తమతో బాగా రిలేట్ అయ్యారు. ఈ ఈవెంట్‌ను గానా అండ్ రేడియో మిర్చి సౌత్ రీజనల్ కంటెంట్ డైరెక్టర్ వాణి మాధవి అవసరాల ప్లాన్ చేసి విజయవంతంగా నిర్వహించారు. నేటి సమాజంలో యువత ఎదుర్కొంటున్న ఓ సమస్యను ఇతివృత్తంగా తీసుకుని, యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. సినిమా తారాగణం: వెన్నెల కిషోర్, తరుణ్ భాస్కర్, అభినవ్ గోమటం, మురళీధర్ గౌడ్, శ్రీ లక్ష్మి, హర్షవర్ధన్, బిందు చంద్రమోళి, జీవన్ కుమార్, సత్య కృష్ణ, తగుబోతు రమేష్, అభయ్ బేతిగంతి, కిరీటి, అనిల్ గీలా, సద్దాం. సాంకేతిక బృందం: దర్శకుడు: సంజీవ్ రెడ్డి, నిర్మాతలు: మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి, కథ అండ్ స్క్రీన్‌ప్లే: సంజీవ్ రెడ్డి, షేక్ దావూద్ జి, సంగీత దర్శకుడు: సునీల్ కశ్యప్.



# 'మూకుతి అమ్మన్ 2' ఘనంగా షురూ

నయనతార లీడ్ రోల్‌లో సుందర్ సి దర్శకత్వంలో తమిళ చిత్ర పరిశ్రమలోని ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలలో ఒకటైన వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్, ఐవీ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి బిగ్గెస్ట్ పాన్ ఇండియా ఎంటర్‌టైనర్‌లలో ఒకటైన మూకుతి అమ్మన్ 2ను నిర్మిస్తోంది. అవ్ని సినిమాక్స్ (పి) లిమిటెడ్, రౌడీ పిక్చర్స్ సహ నిర్మాతలుగా వున్నాయి. ఈ చిత్రం రూ.1 కోటి విలువైన అద్భుతమైన సెట్ వర్క్‌తో గ్రాండ్ పూజా వేడుకతో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో చిత్ర నటీనటులు, సిబ్బందితో పాటు సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు సునీల్ నారంగ్, జగదీష్, సి కళ్యాణ్ పాల్గొన్నారు. మూకుతి అమ్మన్ పార్ట్ 1 భారీ విజయాన్ని సాధించింది, తెలుగు డబ్బింగ్ వెర్షన్ అమ్మోరు తల్లికి బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ లభించింది. వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ డాక్టర్ ఇషారి కె గణేష్ ఐవీ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి మూకుతి అమ్మన్ 2ను భారీ స్థాయిలో విజువల్ వండర్‌గా నిర్మిస్తున్నారు. ఈ స్టాండ్ ఎలోన్ మూవీ కింగ్ ఆఫ్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ సుందర్ సి మిడాస్‌టచ్‌తో ఫ్రాంచైజీని కలిగి ఉంటుంది. మూకుతి అమ్మన్ 2 అన్ లిమిటెడ్ నవ్వులతో కూడిన ఎక్సయిటింగ్ కథాంశంతో వుంటుంది. సుందర్ సి, నయనతార తొలిసారి కలిసి నటిస్తున్న చిత్రం కావడంతో అంచనాలు తారాస్థాయికి చేరుకున్నాయి. నయనతార లీడ్ రోల్‌లో నటిస్తుండగా, దునియా విజయ్, రెజీనా కాసాండ్రా, యోగి బాబు, ఊర్వశి, అభినయ, రామచంద్ర రాజు, అజయ్ ఘోష్, సింగం పులి, విచ్చు విశ్వనాథ్, ఇనియా, మైనా నందిని ఈ చిత్రంలో ప్రముఖ పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి హిప్ హాప్ ఆది సంగీతం అందిస్తున్నారు. గోపీ అమర్‌నాథ్ సినిమాటోగ్రాఫర్, ఫెన్నీ ఆలివర్ ఎడిటర్. వెంకట్ రాఘవన్ సంభాషణలు అందిస్తున్నారు. గురురాజ్ ఆర్ట్ వర్క్‌లను పర్యవేక్షిస్తున్నారు. రాజశేఖర్ యాక్షన్ సన్నివేశాలను కొరియోగ్రఫీ చేస్తున్నారు. మూకుత్తిఅమ్మన్ 2 ఎక్సయిటింగ్ యాక్షన్, బలమైన కథాంశం, అన్ లిమిటెడ్ నవ్వులతో కూడిన పూర్తి స్థాయి ఎంటర్‌టైనర్‌గా ఉంటుంది. ఈ చిత్రం అన్ని దక్షిణ భారత భాషలు, హిందీలో పాన్ ఇండియా విడుదల కానుంది.



# 'రాబిన్‌హుడ్' నుంచి స్పెషల్ సాంగ్

హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ రాబిన్‌హుడ్. వెంకీ కుడుముల దర్శకత్వం వహించారు. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మించారు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో రెండు పాటలు ఇప్పటికే చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న థర్డ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. "ది హాటెస్ట్ సర్ప్రైజ్ ఆఫ్ ది ఇయర్" గా సిజ్లింగ్ దివా కేతికా శర్మ నటించిన స్పెషల్ సాంగ్ మార్చి 10న విడుదల కానుంది. ఈ ట్రాక్‌లో కేతికా శర్మ అల్ట్రా గ్లామరస్‌గా కనిపించనుంది. ఇది ప్రేక్షకులను, సంగీత ప్రియులను సర్ ప్రైజ్ చేయబోతోంది. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో కేతిక శర్మ గ్లామరస్ లుక్ ఆకట్టుకుంది. బోల్డ్, స్టన్నింగ్ పెర్ఫామెన్స్‌లతో ఆకట్టుకునే కేతిక శర్మ ఈ సాంగ్‌లో అదరగొట్టబోతోంది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రానికి సాయి శ్రీరామ్ బ్యూటీఫుల్ సినిమాటోగ్రఫీని అందించారు. కోటి ఎడిటర్‌గా పనిచేస్తుండగా, రామ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. తారాగణం: నితిన్, శ్రీలీల, రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్, సాంకేతిక సిబ్బంది:రచన, దర్శకత్వం: వెంకీ కుడుముల, బ్యానర్: మైత్రీ మూవీ మేకర్స్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్, సిఇఒ: చెర్రీ, సంగీతం: జివి ప్రకాష్ కుమార్, డిఒపి సాయి శ్రీరామ్, ఎడిటర్: కోటి, ఆర్ట్ డైరెక్టర్: రామ్ కుమార్, ఎగ్జిక్యూటివ్‌ప్రొడ్యూసర్:హరి తుమ్మల, లైన్ ప్రొడ్యూసర్: కిరణ్ బళ్లపల్లి, ఫైట్స్: రామ్‌లక్ష్మణ్, రవివర్మ, విక్రమ్ మోర్, పబ్లిసిటీ డిజైనర్: గోపి ప్రసన్న, పిఆర్ఒ: వంశీశేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో.



# నల్ల కోకలో మిల్కీ సొగసు


అసలే మిల్కీ అందం.. ఆపై కొంటె చూపుల బాణాలు విసురుతోంది. అలా ఏటవాలుగా వెనక్కి చూస్తూ, నల్ల కోక సొగసును, సన్నజాజి నడుమును ఆవిష్కరిస్తోంది. ఆల్ బ్లాక్‌లో మిల్కీ షైనీ లుక్స్ మతులు చెడగొడుతున్నాయి. ప్రియుడు విజయ్ వర్మ నుంచి బ్రేకప్ అయిందని వార్తలు వస్తున్న నేపథ్యంలో యూత్ ని డైవర్ట్ చేయడానికే ఈ ఫోటోషూట్ అని భావించాల్సి ఉంటుంది. తనదైన అందం, రూపలావణ్యంతో రెండు దశాబ్దాల కెరీర్‌ని సునాయాసంగా లాగించేసింది తమన్నా. జయాపజయాలతో సంబంధం లేకుండా వరుసగా అవకాశాలు అందుకునే ప్రతిభావనిగా నిరూపించుకుంది. మిల్కీ అందం ప్రస్తుతం తెలుగు, తమిళం, హిందీ చిత్రాల్లో నటిస్తోంది. మూడు చోట్లా మూడు ముక్కలాటలో ఆరితేరి పోయింది. మరోవైపు వెబ్ సిరీస్‌లలోను అవకాశాలు అందుకుంటూ ఓటీటీ క్వీన్‌గా సత్తా చాటుతోంది. తమన్నా నటించిన ఓదెలా 2 విడుదలకు సిద్ధమైన సంగతి తెలిసిందే. ఈ సినిమాని ప్రమోట్ చేయ డంలో తమన్నా స్పీడ్‌గా ఉంది. ఇటీవలే టీజర్ విడుదలై ఆకట్టుకుంది. దైవశక్తి గురించిన చిత్రంఓదేలా2. తమన్నా ఇటీవల ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమంలో స్నానాదులు ఆచరించి, అనంతరం పూజల్లో తరించిన ఫోటోలు వైరల్ అయ్యాయి. వీలున్న ప్రతి వేదికపైనా తమన్నా టీమ్ ఓదెలా 2కి ప్రచారం కల్పిస్తోంది.






# అవనీత్ కౌర్ క్రేజే వేరు..

బాలీవుడ్ ఇండస్ట్రీలో ఆమె క్రేజీ హీరోయిన్. కేవలం 23 వయసులోనే దాదాపు 50కి పైగా సినిమాల్లో నటించి మెప్పించింది. అతి తక్కువ సమయంలోనే తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకుంది. టెలివిజన్ షోల ద్వారా సినీ రంగ ప్రవేశం చేసి ఇప్పుడు సినిమాల్లో కూడా చురుగ్గా ఉన్న ఈ బ్యూటీ.. చాలా మంది ప్రముఖ నటీమణుల ఖ్యాతిని అధిగమించింది. ఆమె మరెవరో కాదు.. అవనీత్ కౌర్. అమాయకమైన ముఖంతో చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన అవనీత్ కౌర్ నేడు తన ఆకర్షణీయమైన లుక్స్, నటనతో లక్షలాది మంది అభిమానులను ఆకర్షించింది. ఒకప్పుడు టెలివిజన్‌కి డార్లింగ్‌గా పేరుగాంచిన ఆమె నేడు స్టైలిష్ ఐకాన్‌గా ఎదిగింది. అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకర్షించిన ఈ బ్యూటీ.. బాలనటిగా తన ప్రయాణాన్ని ప్రారంభించింది. 'డాన్స్ ఇండియా డ్యాన్స్ లిటిల్ మాస్టర్స్' షోలో పాల్గొని ఆమె అందరినీ ఆకట్టుకుంది. బుల్లితెరపై అనేక విజయవంతమైన షోలలో నటించిన తర్వాత సినిమాల్లో తనదైన ముద్ర వేసిన అవనీత్ కౌర్ సోషల్ మీడియాలో బాగా ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఆమె చేసే ప్రతి పోస్ట్‌కి లక్షలాది లైక్‌లు వస్తున్నాయి. తన స్టైలిష్ లుక్స్‌తో యువతకు ఫ్యాషన్ ఐకాన్‌గా మారిన అవనీత్ కౌర్, 23 సంవత్సరాల వయసులో 50కి పైగా సినిమాలు, షోలు, పాటల్లో కనిపించింది.



# ఛరిస్మాటిక్ శర్వా బర్త్‌డే లుక్

చార్మింగ్ స్టార్ శర్వా తన 36వ మూవీ శర్వా36లో స్కిల్డ్ మోటార్ సైకిల్ రేసర్‌గా కనిపించబోతున్నారు. అభిలాష్ కంకర దర్శకత్వంలో ప్రతిష్టాత్మక యువిక్రియేషన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ సినిమా షూటింగ్ ఫైనల్ స్టేజ్ కి చేరుకుంది. త్వరలోనే టైటిల్‌ను లాంచ్ చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. శర్వాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, మేకర్స్ సినిమాలో అతని లుక్‌ను రివిల్ చేస్తూ ఒక పోస్టర్‌ను విడుదల చేశారు. టోర్న్ జీన్స్, స్టైలిష్ స్పోర్ట్స్ జాకెట్, షేడ్స్ ధరించి యమహా ఆర్ఎక్స్-100 బైక్‌పై కూర్చున్న శర్వా లుక్ అదిరిపోయింది. శర్వా కూల్ అండ్ ఎనర్జిటిక్ వైబ్‌తో కనిపించిన ఈ లుక్ ఛరిస్మాటిక్‌గా వుంది. వైవిధ్యమైన పాత్రలతో ఆకట్టుకునే శర్వా, ఈ చిత్రంలో మరో సవాలుతో కూడిన పాత్రను పోషిస్తున్నారు. ఈసారి, గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆడ్రినలిన్ రష్‌ని ఇచ్చే స్టంట్స్‌తో అదరగొట్టబోతున్నారు. ఈ చిత్రంలో మాళవిక నాయర్ కథానాయికగా నటించగా, బ్రహ్మాజీ, అతుల్ కులకర్ణి కీలక పాత్రలు పోషించారు. వంశీ, ప్రమోద్ నిర్మించిన ఈ హైఎనర్జీ చిత్రం మోటోక్రాస్ రేసింగ్ బ్యాక్‌డ్రాప్‌లో ఉండబోతోంది, మూడు తరాల నేపథ్యంలో ఒక కుటుంబం, ప్రేమ, కలలతో ముడిపడి 90ఎస్, 2000ఎస్ ప్రారంభంలోని ఎక్సయిటింగ్ మోటో క్రాస్ బ్యాక్ డ్రాప్‌లో ఉన్న అద్భుతమైన కథ. ఈ చిత్రానికి జె యువరాజ్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తూ, ఎక్సయిటింగ్ విజువల్స్‌ని అందిస్తున్నారు. గిబ్రాన్ ఈ చిత్రానికి డైనమిక్ సౌండ్‌ట్రాక్‌ను కంపోజ్ చేస్తున్నారు. అనిల్ కుమార్ పి ఎడిటర్‌గా, ఎన్ సందీప్ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. రాజీవన్ ప్రొడక్షన్ డిజైనర్, ఎ పన్నీర్ సెల్వం ఆర్ట్ డైరెక్టర్. నటీనటులు: చార్మింగ్ స్టార్ శర్వా, మాళవిక నాయర్, బ్రహ్మాజీ, అతుల్ కులకర్ణి తదితరులు. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: అభిలాష్ కంకర, నిర్మాతలు: వంశీ ప్రమోద్.



## బుకర్ ప్రైజ్‌కు ఎంపిక

ఈమె రచన 'హార్ట్ ల్యాంప్' కథల సంపుటి 2025 బుకర్ ప్రైజ్ లాంగ్‌లిస్ట్‌కు ఎంపి కైంది. 1990-2023 మధ్య బాను రాసిన రచనల్లోని 12కథల సంకలనాన్ని దీపా బస్తీ 'హార్ట్ ల్యాంప్' పేరుతో ఆంగ్లంలోకి అనువదించారు.

**ప్రత్యేకత :** ఈమె రచన 'హార్ట్ ల్యాంప్' కథల సంపుటి 2025 బుకర్ ప్రైజ్ లాంగ్లిస్ట్‌కు ఎంపికైంది. 1990-23 మధ్య బాను రాసిన రచనల్లోని 12 కథల సంకలనాన్ని దీపా బస్తీ 'హార్ట్ ల్యాంప్' పేరుతో ఆంగ్లంలోకి అనువదించారు.

**నేపథ్యం :** పుట్టి పెరిగింది హాసన్లో కథలన్నీ కన్నడలోనే రాశారు. మా తల్లిదండ్రులు, మావారు ఆధునిక బావలతో ఉంటారు. ఇంట్లో పెద్ద మామీద అనవసర ఆంక్షలు పెట్టలేదు. అలాగని 'మేం మా పరిధులూ దాటలేదు' అని చెప్పే బాను... స్కూల్లో ఉండగానే రాయడం. ప్రారంభించారు. చందమామ, బాలమిత్ర, పంచతంత్ర



కథలను చదువుతూ చిన్నచిన్న కథలు రాయడం మొదలు పెట్టారు. కాలేజీ రోజుల్లో కథల పోటీల్లో పాల్గొనేవారు.

**కథావస్తువు:** బందాయ(విప్లవ రచయితల సంఘం) సభ్యురాలు, వేటిపైన కథలు రాస్తే బావుంటుందని తోటి సభ్యులను అడిగితే, మీరు చూస్తున్న ప్రపంచం గురించి రాయండంటూ సలహా ఇచ్చారు. అలా తాను చూసిన మంచి, చెడ్డ, ప్రేమ, మోసం... ఇలా విభిన్న అంశాలతో రాస్తూ వచ్చారు. ప్రధానంగా ముస్లిం మహిళలు ఎదుర్కొనే అధిక సంతానం, బహు భార్య త్వం, సామాజిక అంక్షలకు అక్షర రూపం ఇచ్చారు. పితృస్వామ్య వ్యవస్థ, కులం,

**మతం, అంతస్తు...** వీటిపైన కలంతో పోరాడారు. పదునైన పదాలు, వ్యంగ్యం, లోతైన విశ్లేషణలతో ప్రత్యేక గుర్తింపు పొం దారు. ఇందులో మహిళల సమస్యలతో పాటు వాటిని ఎలా అధిగమించారో తెలిపారు.

**తన అనుభవాలు:** చాలా కథల్లో తన అనుభవాలే కథా వస్తువులు. బాను లా చేశారు. జర్నలిస్టుగానూ పనిచేశారు. ప్రేమ వివాహం చేసుకున్నారు. పెళ్లి తర్వాత బుర్ఖా వేసుకోవాలి. ఇంట్లోనే పిల్లల్ని చూసుకుంటూ ఉండాలని అత్తారింట్లో చెబితే వ్యతిరేకించారు..

**అవార్డులు** 76 ఏళ్ల బాను.. కర్ణాటక సాహిత్యంఅవార్డుని గెల్చుకున్నారు. 2003లో ఈమె కథ 'కరి నాగరాగాలు' హాసీనా పేరుతో సినిమాగా వచ్చి.. విమర్శకుల మెప్పు పొందింది. అంతర్జాతీయ అవార్డులూ గెలిచింది. 2024లో 'హాసీనా అండ్ సోవ్టరీస్'కు 'ఇంగ్లీష్ పెన్' అవార్డు వచ్చింది.

**అంకితం :** కన్నడ రచన బుకర్ లాంగ్‌లిస్ట్‌లో చేరడం ఇదే తొలిసారి. 'కన్నడ భాషకు, ప్రజలకు దక్కిన గుర్తింపు ఇది. ఈ విజయాన్ని దేశ ప్రజలకు అంకితమిస్తా' అంటారు బాను.

**బెదరక నిలిచారు:** ఒకాయన కత్తితో దాడి చేయడానికి ఆఫీసుకు వస్తే, ఆ సమయంలో భర్త అడ్డుకోవడంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. అయినా తన రచనలు ఆపలేదు.

**పిల్లలు చదవాలంటే :** ఇంటికి ఆసక్తికరమైన పుస్తకాలు తీసుకురండి. పిల్లల్లో చదివే అలవాటుని పెంచితే రాయడం అలవాటవుతుంది.

## బొట్టుతో అందం

- ప్రతిరోజూ నుదటిమీద చందనం బొట్టుపెడితే విశిష్ట జ్ఞాపకశక్తి వస్తుంది.
- . మార్కెట్‌లో లభించే తిలకం మునరదల్ని కుంకుంలోగాని చందనంలోగాని ముంచి పెట్టుకుంటే అందంగా

## స్ఫూర్తి - కీర్తి




ఆమె అమ్మగా లాలిస్తుంది, సోదరిగా అనుబంధాన్ని పంచుతుంది, భార్యగా బాధ్యతలు నిర్వహిస్తుంది. పాత్ర ఏదైనా పరిపూర్ణ బాధ్యత నిర్వహించే అపూర్వ వ్యక్తి మహిళ. అందుకే ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం ఎప్పుడు ఆమెకు కానే కాదు హద్దు. సరిహద్దులు లేని విజయోత్సవ ఆవిష్కరణ ఆమె. విశ్వగమనానికి కొత్త ఒరవడి ఆమె. అందుకే ప్రపంచ దార్శనికతకు కొత్త అర్థం మహిళ. అనాగరిక కట్టుబాట్ల మధ్య స్వేచ్ఛ సమానత్వం కోసం నడుం బిగించింది. 1911లో మార్చి 8న ప్రపంచంలో మహిళలకు జరుగుతున్న అన్యాయాలపై ఒక్కటైన వనితాలోకం. సమాజంలో మేము సైతం సగం అంటూ గొంతెత్తారు. అవకాశాల్లో మేము సైతం అంటూ గర్జించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలు కూడా మగవాళ్ళతో పోటీ పడుతున్నారు. అన్ని రంగాలు మహిళలకు దాసోహం అవుతున్నాయి. వంటింటికే పరిమితం చేయకుండా మనలో సగం అని చూడాలి. అప్పుడే దేశంలో మహిళలకు సంపూర్ణ స్వాతంత్రం వస్తుంది. అన్ని రంగాల్లో మహిళలు ఉన్నత స్థానంలో నిలవ గలుగుతారు. అటువంటి ఉన్నతమైన మహిళల గురించి ఈ మహిళా దినోత్సవ సందర్భంగా మనం ఇప్పుడు తెలుసుకుందాం.



**"కెప్టెన్ ప్రేమ్ మాధుర్":** భారత దేశ మొదటి మహిళా పైలెట్. స్త్రీ పై ఎన్నో ఆంక్షలు ఉండే కాలం ఇప్పటికీ నడుస్తుంది. కానీ ప్రేమ్ మాదుర్ 1947లోనే అలహాబాద్ ఫ్లయింగ్ క్లబ్ నుండి తన కమర్షియల్ పైలెట్ లైసెన్స్ పొందారు. ఒక మహిళ మామూలుగా బయటకు రావడానికి ఎన్నో ఆంక్షలు ఉన్న రోజులవి. ఇక ఏకంగా మహిళా పైలట్‌గా విమానాలు నడపడమా? అంటూ ఆమెను తిరస్కరించినా చివరకు ఆమె మొండి పట్టుదలతో హైదరాబాదు డెక్కన్ ఎయిర్ వేస్ అధికారులను కూడా మెప్పించ గలిగింది. అంతేకాదు ఫ్లయింగ్ కలర్స్ ఇంటర్వ్యూలో విజయం సాధించింది. ఎంతో మందితో వ్యతిరేకత ఎదురైనా ఎవరికీ జంకని మాదుర్ ప్రైవేట్ ఎయిర్లైన్స్‌లో తన సేవలను కొనసాగించి కొన్ని సంవత్సరాల ముందే ఆమె ఇండియన్ ఎయిర్లైన్స్ లో సేవలందించారు.



**అన్నాచాందీ:** దేశంలోని మొదటి న్యాయమూర్తి ఈమె. 1905లో త్రివేండ్రంలో జన్మించిన అన్నాచాందీ ఆ రోజుల్లో మొదటిసారి లా పట్టా పొందిన మహిళగా హ్యాట్రిక్ సాధించారు. బారిష్టర్ గా తన ప్రాక్టీస్‌ని కొనసాగిస్తేనే మహిళా హక్కుల కోసం పోరాటం చేశారు. అంతే కాదు మహిళల కోసం "శ్రీమతి" అనే పత్రికను నడుపుతూ దానికి ఎడిటర్‌గా కూడా చేశారు 1959లో ఆమె కేరళ హైకోర్టుకు జడ్జిగా నియమించబడటం ఒక సంచలనమైంది.



**విజయలక్ష్మి పండిట్:** ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షురాలు. భారతదేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ సోదరి అయిన విజయ లక్ష్మి పండిట్ 1900ల సంవత్సరంలో జన్మించారు. భారత దౌత్యవేత్తగాను, రాజకీయా ల్లోను మెలగడం ఆమె పట్ల బాధ్యతను మరింత పెంచాయి.



**కిట్టూరు రాణి చెన్నమ్మ:** మొదటి తరం మహిళా స్వాతంత్ర సమరయోధురాలు. 1824 లోనే కిట్టూరు చెన్నమ్మ క్రూరమైన చట్టాలకు వ్యతిరేకంగా ఈస్ట్ ఇండియా కంపెనీపై తిరుగుబాటు చేసి సాయుధ పోరాటంలో కూడా పాల్గొన్నారు. మన దేశం కోసం బలైపోయిన ఎందరో ఇలాంటి యోధులు సరైన గుర్తింపు లేక జ్ఞాపకాలుగానే ఉండిపోయారు. అప్పటి పాలకులపై జరిగిన తిరుగుబాటు పోరాటంలో చెన్నమ్మ చూపిన ధైర్య సాహసాలు ఇప్పటికే కేరళలో జానపద కథలుగా చెప్పుకుంటూ ఉంటారు.



**బేగం హజరత్ మహల్:** ఈమె భారతీయ పోరాట చరిత్రలో కీలక ముద్ర వేశారు. 1820లో జన్మించిన బేగం హజరత్ మహల్ అవధ్ రాజ్య పాలకుడుగా ఉన్న భర్తతో కలిసి ఎన్నో వ్యవహారాలను సమర్థంగా నిర్వహించింది. 1857లో జరిగిన సైనిక తిరుగుబాటు సమయంలో స్వాతంత్ర్యోద్యమంలో కీలక వ్యక్తిగా మారారు. కానీ బ్రిటిష్ వారు లక్నోను స్వాధీనం చేసుకోవ డంతో భర్త ప్రవాసంలో ఉన్నప్పుడు కూడా ఆమె పాలనా బాధ్యతలను భుజాలపై వేసుకున్నారు. రహదారుల నిర్మాణం పేరుతో బ్రిటిష్ పాలకులు భారతీయుల గుడులను, మసీదు లను కూల్చడమే కాకుండా తమ దేశంలో వారు చేసే అకృత్యాలను ఎదిరించి ప్రపంచానికి చాటి చెప్పింది బేగం హజరత్ మహల్.



**సావిత్రిబాయి పూలే:** మహిళల చదువు కోసం శ్రమించిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు. మొట్టమొదటి సారిగా ఆడపిల్లల చదువు కోసం సమాజంలోని పోరాటం చేసిన మహిళ సావిత్రిబాయి పూలే. ఆడపిల్లలకు చదువు చెబుతున్నందుకు ఆమె వీధిలో నడుస్తున్నప్పుడు రాళ్లతో కొట్టడం పేడ విసరడం, దారుణ మైన భాషలో తిట్టడం వంటివి చేసేవారు జనం. అయినా అన్నింటినీ భరించి ఆడపిల్లల చదువును కొనసాగించారామె అంటరానివారుగా పిలవబడే మనుషులని ఆమె తన చుట్టూ చేర్చుకున్నారు. మహిళా సాధికారత కోసం ఎంతో శ్రమించిన వ్యక్తిగా సావిత్రిబాయి పూలే చరిత్రలో నిలిచిపోయారు.



**ఆనంది గోపాల్ జోషి:** మొదటి మహిళా అలోపతిక్ డాక్టర్. తొమిదేళ్ల వయసులోనే అప్పటి భారతీయ ఆచారాల ప్రకారం ఆనందికి పెళ్లి జరిగిపోయింది. అక్కడితోనే ఆమె ఆశయం ఆగిపోవలసింది. కానీ ఆమె భర్త చదువుకోవడానికి ప్రోత్సహించారు. 1800ల సంవత్సరం చివర్లో మిగిలిన కుటుంబ సభ్యుల్ని ఒప్పించి ఆమె భర్త సహకారంతో అమెరికా వెళ్లి తన చిరకాల స్వప్నమైన మెడిసిన్ చదివి మొదటి భారతీయ డాక్టర్ గా నిలిచారు. ఆ ఆశయాలను సాధించడానికి తాను తన భర్త పడిన కష్టాలను భారతీయ మహిళా డాక్టర్ల పై ఉండే ఒత్తిడులను ఆమె తీవ్రంగా చర్చించే వారు. రోగులకు అత్యుత్తమ సేవలను అందించిన మొట్ట మొదటి మహిళా డాక్టర్‌గా ఎంతో ఖ్యాతిని సంపాదించారు.



**సునీత కృష్ణన్:** ఉమెన్ ట్రాఫికింగ్ పై ప్రాణాలకు తెగించి పోరాడుతున్న మహిళ. ఇప్పటి వరకు చరిత్రలో నిలిచిన మహిళలని చెప్పుకున్నాం. మన కాలంలో మన పక్కనే ఉండే మరో మహిళ సునీత కృష్ణన్. ప్రజ్వల అనే సంస్థను నడుపుతున్నారు. ఈ సంస్థ ద్వారా బలవంతంగా వ్యభిచారంలోకి దింపబడిన మహిళలను మళ్లీ మామూలుగా జీవించే పరిస్థితికి తీసుకువస్తున్నారు. వారి జీవితాలను మరింత మెరుగుపరుచుకునే విధంగా వారికి శిక్షణ ఇస్తున్నారు. 15 సంవత్సరాల వయసులోనే సామూహిక అత్యాచారానికి గురైన సునీత కేవలం భారత్ లోనే కాకుండా అమెరికా వంటి దేశాల్లో కూడా పనిచేస్తున్నారు. ఎంతో గొప్పగా సేవలందిస్తున్నారు



**కిరణ్ బేడి:** మహిళ తనకు తానే ప్రజ్వలిస్తూ మహిళా లోకానికి స్ఫూర్తిని పంచుతూ సమాజానికి మేలు తలపెట్టేందుకు సిద్ధమవుతుంది. తరతరాలుగా అలాంటి ఎందరో మహిళామ తల్లులు ఈ దేశాన్ని కొత్త పొంతలు తొక్కించారు. అలాంటి వారిలో 20వ శతాబ్దపు సంచలనం. నేటికీ మన మధ్య ఉండి మనకు స్ఫూర్తినిస్తున్న వ్యక్తి మొదటి మహిళా పోలీస్ ఆఫీసర్ కిరణ్ బేడీ. 1972 ప్రాంతంలో అప్పటివరకు ఒక్క మహిళ కూడా భారతదేశపు అత్యున్నత సర్వీసులలో ఒకటైన ఇండియన్ పోలీస్ సర్వీస్ లో ప్రాతి నిధ్యం లేదు. అలాంటి సమయంలో ధైర్యంగా ముందడుగు వేసింది కిరణ్ బేడీ. భారతదేశపు తొలి మహిళా ఐపీఎస్ అధికారిణిగా బాధ్యతలతో పాటే కీర్తిని కూడా భుజానికెత్తు కుంది. మహిళా ఐపీఎస్‌గా ఎంపికైంది. తొలి రోజుల్లో టెన్నిస్ క్రీడాకారిణిగా ప్రతిభ చూపిన ఆమె ఆ తర్వాత సమాజసేవ కురాలిగా, కవయిత్రిగా, రాజకీయవేత్తగా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నరుగా విభిన్న బాధ్యతలు విజయవంతంగా నిర్వహించారు.



**కొప్పుల వసుంధర:** కాళ్ళు లేకపోయినా ఆమెకు టన్నులకొద్ది కాన్ఫిడెన్స్ ఉంది. వైకల్యం కాళ్ళను నిర్జీవంగా మార్చేసినా మిగిలిన భాగాలను ఆమె సమర్థవంతంగా ఎంచుకునే శక్తిని అంది పుచ్చుకుంది. తాను ఉన్నతంగా ఎదగడమే కాకుండా మరింత మందికి సహాయపడుతూ వారి ఉన్నతకి కృషి చేస్తున్నారు. రెండేళ్ల వయసులో పోలియో డ్రాప్స్ వికటించి కాళ్లు చచ్చుబడి పోయాయి. అప్పటి నుంచి పూర్తిగా చక్రాల కుర్చీకే పరిమితమయ్యారు. సవాళ్లతో పాటు అనేక సమస్యలు ఆమెలో పట్టుదలను పెంచాయి. ఎన్ని సమస్యలు ఎదురైనా నిరాశ పడకుండా ముందుకు సాగారు. మాస్ కమ్యూనికేషన్ లో పీజీ చేసి అందరికి ఆదర్శంగా నిలిచారు. వికలాంగుల కోసం ఏదో చేయాలన్న తపనతో మేనేజ్ మెంట్ కంపెనీని స్థాపించారు. మౌలిక వసతులు విషయంలో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా కూడా అందుల కోసం విజువల్లి ఛాలెంజ్ క్రికెట్ ని, మహిళల కోసం మిస్సబిలిటీ అందాల పోటీలు, ప్రైడ్ ఆఫ్ హైదరాబాద్ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఎదగాలన్న తపన వుంటే ఏది అడ్డంకి కాదు అంటారు వసుంధర.



**మహిళా ఆటో డ్రైవర్లు:** మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోగలరు అనడానికి మహిళా ఆటో డ్రైవర్లే నిలువెత్తు నిదర్శనం. పలువురు మహిళలు భర్తకు, కుటుంబానికి ఆదర్శంగా ఉంటూ బతుకు బండి నడుపుతున్నారు. 'ఎవరో వస్తారు ఏదో చేస్తారు' అనే ధోరణికి పోకుండా తమ స్వసక్తితో ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. నిరుద్యోగ మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్నారు.



**వ్యవసాయ లక్ష్మి:** ఆమె ఓ మహిళ, కానీ మగవారితో సమానంగా వ్యవసాయ పనులు చేస్తుంది. తనే స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ దుక్కి దున్ను తుంది.తన కుటుంబానికి చెందిన 40 ఎకరాల పొలంలో వ్యవసాయం చేస్తు శభాష్ అనిపించుకుంటుంది. సూర్యాపేటకు చెందిన లక్ష్మి ్మ అందరిలా సాధారణ గృహిణి. తాను ఇంటికే పరిమితం కాలేదు. వ్యవసాయంలో తన భర్తకు చేదోడు వాదోడుగా నిలుస్తూ 40 ఎకరాల పొలంలో వివిధ రకాల పంటలను పండిస్తున్నారు. కూలీల కొరత కారణంగా తానే స్వయంగా సాగు పనులను చేస్తుంది. ట్రాక్టర్ సహాయంతో పొలాన్ని అద్భుతంగా దుక్కి దున్ను తుంది. పొలానికి మందు చల్లటం, డ్రౌండ్ సీడర్తో పొలం పనులు చేయడమే కుండా ట్రాక్టర్లు కూలీలను తరలించి పర్యవేక్షణ చేస్తున్నారు. పదేళ్లుగా వ్యవసాయ పనులు చేస్తుం డడంతో సాగు పనుల్లో పట్టు సాధించింది లక్ష్మి ్మ. వ్యవసాయ పనుల్లో భర్తకు తోడుగా ఉండడం తనకు సంతోషాన్నిస్తుందని చెప్తుంది. మహిళలు తలుచుకుంటే మగవారికి ధీటుగా ఏ పనైనా చేయగలరని నిరూపిస్తున్న లక్ష్మి ్మ తనలాంటి ఎందరో మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది.

ఇలా మహిళలు అన్ని రంగాలలో తమ ప్రతిభను అద్భుతంగా చూపుతున్నారు. మహిళల భాగస్వామ్యం తోనే దేశాభివృద్ధి కూడా సాధ్యపడుతుంది. ఈ పోటీ ప్రపంచంలో మహిళలకు ఎన్నో అవకాశాలున్నాయి. అలాగే మహిళల అభివృద్ధికి కూడా ఎన్నో మార్గాలు ఉన్నాయి. వీటన్నింటిని ప్రతి మహిళ అందిపుచ్చుకొని ముందుకు సాగాలి. ఇలా అన్ని రంగాలలో తమదైన ప్రతిభను చాటుతూ దేశ ప్రగతిని, సమాజాన్ని ఇన్స్పైర్ చేస్తున్న మహిళా మూర్తులకు వందనాలతో.... నేటితరం మహిళామ తల్లులందరికీ శుభాకాంక్షలు, జేజేలు, వందనాలు.

**- పింగళి భాగ్యలక్ష్మి**

## అతిపెద్ద మహిళల మార్కెట్ !



ఇమా కైతల్.. ప్రపంచంలోనే అతిపెద్ద మహిళల మార్కెట్! మైతేయి భాషలో ఇమా కైతల్ అంటే.. అమ్మల మార్కెట్, ఇంఫాల్‌లోనే అత్యంత రద్దీగా ఉండే మార్కెట్ ఇది. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకూ అమ్మే వారికి ఊపిరిసలపనంత బిజీ ప్రదేశమిది. మొత్తం మూడు అతిపెద్ద మల్టీ స్టోరీ భవనాల్లో 5వేలకు పైగా దుకాణాలతో నిత్యం కళకళలాడుతూ ఉంటుంది. దుకాణదారులందరూ మహిలలే అవడం ఇక్కడి ప్రత్యేకత. మగవారూ ఇక్కడికి రావొచ్చు. కానీ అమ్మడానికి కాదు, సరకులు కొనడానికీ, ఛాయ్ అందించడానికీ లేదా సెక్యూరిటీ గార్డ్స్‌గా మాత్రమే అయితే ఇక్కడి సంప్రదాయం ప్రకారం. పెళ్లయిన మహిళల కు మాత్రమే దుకాణాలు ఏర్పాటు చేసుకునేం దుకు అనుమతి ఉంటుంది. వాళ్లనూ, రిటైర్ అవబోతోన్న మరో మహళ నామినేట్ చేయాల్సి ఉంటుంది. అందుకు సాధారణంగా సోదరి, కూతురు, కోడలు వంటి కుటుంబ సభ్యులను వాళ్లు ఎంచుకుంటారు. **ఎలా ఏర్పడిందంటే...** 16శతాబ్దంలో కుంగ్లేపక్ సామ్రాజ్యంలో ఇది బహిరంగ మార్కెట్‌లా ఉండేది. అయితే, 1533లో పొరుగు దేశాలతో యుద్ధం కారణంగా, రాజ్యాన్ని రక్షించు కోవడం కోసం మణిపుర్‌లోని మగవారందరికీ సైనిక శిక్షణను తప్పనిసరి చేశారు. దాంతో నగరాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అడవారిపైనే పడింది. అప్పుడే కూర గాయలు, చేపలు..ఇలా రకరకాల ఉత్పత్తులను వీరే అమ్మేవారు. అలా ఆ మార్కెట్ అనతి కాలంలోనే ఆ ప్రాంత ఎకనామిక్ హబ్‌గా మారింది. సామాజికంగా, రాజకీయంగానూ ఇలా కైతల్ మహిళలు మరింత ప్రభావవంతంగా మారారు. 500 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన ఇది. ప్రపంచంలోనే అతిపెద్దమహిళల మార్కెట్ ! □

## కన్యాశుల్కమే!

ఆ గ్రామంలో వరకట్న వేధింపులు ఉండవు. ఆడపిల్లను బరువుగా భావించరు. ఎందుకంటే తన పెళ్లికి ఎదురు కట్నకానుకలను తెచ్చుకుంటుంది. మహిళలను గౌరవించి, లింగ సమానత్వానికి పెద్దపీట వేసేలా అక్కడివాళ్లు పాటించే ఈ ఖిఅరిఖి ఆచారం గురించి విన్నారా. అరుణాచల్ ప్రదేశ్లోని ఖిగాలోఖి గిరిజన తెగలో విలక్షణమైన సంప్రదాయం ఇప్పటికీ కొనసాగుతోంది. కాబోయే కోడలికి ఎదురు కట్నకానుకలిచ్చి మరీ ఆడపిల్లను ఇంటికి తెచ్చుకుంటారు. ఈ ఆచారం ప్రకారం తమ ఇంటికొచ్చే కోడలి పుట్టింటివారు ఆర్థికంగా నష్టపోకూడదని వరుడి తరపు వాళ్లు ఆలోచిస్తారట, పెళ్లితో రెండు కుటుంబాలు కలిసి కలకాలం ఉండాలనే ఉద్దేశంతో ఇక్కడివాళ్లు 'అది' అబారాన్ని పాటిస్తారట. ఇలా ఈ వ్యవస్థలో సామాజిక సామరస్యం లింగ సమానత్వం కీలకపాత్ర పోషిస్తున్నాయి. వివాహానికి ముందు. ఆ తర్వాత కూడా ఇక్కడి మహిళలు సమాజంలో గౌరవాన్ని అందుకుంటారు.



పెళ్లి తంతులో వధూవరుల బృందాలు బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడాన్ని 'తొగు పనం'గా చెబుతారు. వధువుకు కానుకగా వరుడి తరపువాళ్ల నగలు, సంప్రదాయ వస్త్రాలు, పశువులు, పురాతన కాలంనాటి పూసలు, సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగిన వస్తువులు, వ్యవసాయ పనిముట్లు ఇస్తారు. వధువు చదువును బట్టి కూడా కన్యాశుల్కాన్ని నిర్ణయించే విధానాన్ని వీళ్ల సర్పంగ్గా పిలుస్తారు. ఇలా ఈ తెగ పాటిస్తున్న వివాహావ్యవస్థ అందరికీ కనువిప్పే కదూ! □

## యద్భావం తద్భవతి

ఓ బాటసారి నీరసంగా చెట్టు కింద కూర్చుని మంచి ఆహారం దొరికితే బాగుణ్ణు.. నా ఆకలి తీరుతుంది అనుకున్నాడు. వెంటనే రుచికరమైన ఆహారం వచ్చింది. తృప్తిగా తినడంతో నిద్ర ముంచుకొచ్చింది. మంచి ఉంటే బాగుండు అనుకున్నాడు. పట్టు పాన్పు ప్రత్యక్ష మయ్యింది. ఆత్మీయనేస్తం చెంతనుంటే బాగుంటుంది. అనుకున్నాడు. అది కూడా నెరవేరింది. ఇదేం మాయ? కోరుకున్నవన్నీ లభిస్తున్నాయి. ఈమె మంచిదేనా? దెయ్యమై నన్ను భయపెడితే? అనుకున్నాడు. అంతే అందాకా స్నేహంగా ఉన్న స్త్రీ కాస్తా వికృతంగా మారడంతో వణికిపోయాడు. నిజానికి అతడు సేదతీరిన చెట్టు ఆశలు తీర్చే కల్పవృక్షం. అది తెలియక ప్రాణం కోల్పోయాడు. కల్పవృక్షాన్ని వెతుక్కుంటూ వెళ్లనవసరంలేదు. మనసులో స్థిరంగా ఉంటే ఆశలు రూపుదాలుస్తాయి. అదే కల్పవృక్షం అన్నారు మహర్షులు. బలమైన భావ తరంగాలకు అనంత శక్తి ఉంటుందని శాస్త్రవేత్తలూ చెబుతున్నారు. మన ఆలోచనలు మంచిగా ఉంటే పాజిటివ్ ఎనర్జీ, చెడుగా ఉంటే నెగెటివ్ ఎనర్జీ. మనమంతా కావలసిన దానికోసం ఆశపడతాం. కానీ అది దక్కుతుందా లేదా అనే భయం, అపనమ్మకం కలుగుతుంటాయి. వ్యతిరేక భావాలను పారదోలి అనుకూలతను పెంచుకుంటే అవి గొప్ప శక్తినిస్తాయి. అందుకే నిరంతరం మంచి పనులే చేయాలి. సద్భావనలను సదా ధ్యానించాలి. దైవమంటే భావన కల్పితం కాదు. అది ఆశలకు స్ఫూర్తి కేంద్రం. మనోసీమలను చైతన్యపరిచే వెలుగు. దైవాన్ని మదిలో నిలుపుకుంటే చెడుకు తావుండదు. □

ఆధ్యాత్మికం


## ఆరోగ్య భాగ్యం

## టి.బి. లింఫాడినైటిస్- 2



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**వ్యాధి లక్షణాలు :** ఎర్రని వాపుతో, నొప్పి లేకుండా లింఫ్ గ్రంథులు ఉబ్బి ఉంటాయి. వళ్ళునొప్పులు, జ్వరం, దగ్గు, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, నీరసం అలసట. కఫంలో రక్తం పడడం, రాత్రిళ్ళు చెమటలు పట్టడం,కొన్నిసార్లు గట్టిగా, నొప్పిగా ఉండే లింఫ్ గ్రంథులు వాపు ఉంటుంది. **ఇది 5 దశలుగా తయారవుతాయి.** **మొదటి దశ :** నాన్: స్పెసిఫిక్ రియాక్టివ్ హైపర్ ప్లాసియా వల్ల లింఫ్ గ్రంథులు గట్టిగా ఉండి కదులుతాయి. **రెండవ దశ :** లింఫ్నగ్రంథులు పెరిగి రబ్బర్ లాగా ఉండి ఉట్టు ఉన్న కణజాలానికి అత్తుక్కొని ఉంటాయి. దీన్నే పెరి ఎడినైటిస్ దశ అంటారు. **మూడవ దశ:** లింఫ్ గ్రంథి మధ్య భాగంలో మెత్తబడి అబ్సెస్ తయారుకావడం. దీన్నే కొల్డ్ అబ్సెస్ అని అంటారు. **నాల్గవ దశ :** కాలర్‌స్టడ్ అబ్సెస్ తయారుకావడం.. **ఐదవ దశ :** సైపస్ ట్రాక్ట్ (రంధ్రం) ఏర్పడడం, చీము, రక్తం కారడం వంటి లక్షణాలుంటాయి. **రిస్క్ ఫ్యాక్టర్స్ :** హెచ్ఐవి. పోషకాహారలోపం. ఇమ్యూనిటీని తగ్గించే మందులు,కార్టికోస్టేరాయిడ్స్ వాడేవారు. **కేన్సర్:,** ఆటో ఇమ్యూన్. వ్యాధులుండే వారిలో, కీమోథిరపీ వాడేవారిలో రిస్క్ ఎక్కువ. **కాంప్లికేషన్స్ : సైనస్** ప్రివెన్షన్: బిసిజి వాక్సినేషన్ వేయడం ద్వారా టి.బి. లింఫా డినైటిస్ వ్యాధిని ఆరికట్టవచ్చు. నీడిల్ ఆస్పిరేషన్, బయాప్సీ సిటీ స్కాన్, కళ్ళ పరీక్ష రక్త పరీక్షలు, కల్చర్ టెస్ట్‌లు, స్కానింగ్ బి.బి.టెస్ట్‌లు, ఆసిడ్‌ఫాస్ బాసిల్లస్ టెస్ట్, ఎక్స్‌రే ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చు. **చికిత్స :** మెడికల్ థిరపీ ద్వారా వ్యాధిని 3 నెలలు (30-40%) లేదా 6 నెలలు (80%) వ్యాధిని నయం చేయవచ్చు. రెండు ప్రక్కలా (50% కేసుల్లో) వచ్చే కేసుల్లో వ్యాధి నిరోధకతను పెంచే పోషకాహారాన్ని ఇస్తూ సర్జరీ ద్వారా తీసివేయ వచ్చు. **హోమియో చికిత్స :** డా.పటేల్ బయో కాంబినేషనర్ 22 స్పూపులా 4 మాత్రలు చొప్పున మూడుపూటలా వేసుకోవాలి. **బైరటాకార్బ్ :** 30 సర్వైకల్, మిసెంట్రిక్ లింఫ్ గ్రంథుల వాపున్న స్క్రోపులా తత్వం ఉన్న పిల్లలకిది మంచి మందు. టాన్సిల్స్, ఎడినాయిడ్ వాపుతో చెవుడు, ఎదుగుదల లోపం ఉంటుంది. **కాలీ అయోడ్:** ఇంగ్వైనయల్, సర్వైకల్ లింఫాయిడైటిస్‌కిది మంచి మందు. దగ్గు,కఫం. చీము వంటి కఫం వల్ల ఊపిరాడకపోవడం చర్మంపై పొక్కులున్న వారికిది మంచి మందు. **మెర్క్‌సాల్ :** మాంసనరగంథులి వాపు, సైనస్, అబ్సెస్ పగిలి దుర్వాసన గల స్రావాలు వెలువడడం, నోరు దుర్వాసన లాలాజల గ్రంథులు టాన్సిల్స్ వాచి ఉంటాయి. గుటక వేయడం కష్టంగా ఉండడం. గుజ్జలలోని మాంసగ్రంథులు వాచి చీము పట్టేవారికిది మంచి మందు. **స్పాంజియా :** పిల్లలు, స్త్రీలలో థైరాయిడ్ వ్యాధులు రావడం మాంస గ్రంథులు వాచి గట్టిపడడం, జలుబుతో కూడిన శ్లేష్మరోగాలు, మాట బొంగురుగా ఉంటుంది. ఆయాసంతో వచ్చే దగ్గుకిది మంచి మందు. ఇవేగాక కాల్కేరియా కార్బ్, సల్ఫర్, సైలీషియా గ్రాఫైటిస్, సెపియా అయోడియం, ఫాస్ఫరస్, బ్రోమియం, సిస్టక్ కావడెన్సిస్, థెరియాడన్ మందుల్ని వైద్య పర్యవేక్షణలో లక్షణాల్ని బట్టి వాడుకోవచ్చు. ప్రివెంటివ్‌గా 8 సంవత్సరాల మగ పిల్లలకి కాల్కేరియా కార్బ్ 30, ట్యూబర్‌కునయలినమ్ 200, సైలీషియా 6 ఇన్‌టు ఇవ్వాల్సి ఉంటుంది 15 సంవత్సరాల మగ పిల్లలకి సైలిషియా 200, ట్యూబర్‌క్యులినమ్ 200, సైలీషియా 6 ఇన్‌టు ఇవ్వాల్సి ఉంటుంది. 24 సంవత్సరాల స్త్రీలకి ఫాస్ఫరస్ 30, ట్యూబర్‌క్యులినమ్ 200 , కాల్కేరియా ఫాస్ 6 ఇన్‌టు మందుల్ని వైద్య పర్యవేక్షణలో లక్షణాల్ని బట్టి వయస్సుని బట్టి ఇవ్వాల్సి ఉంటుంది. □



## ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో..

# అత్యధిక రన్స్ చేసిన హీరో?

## టాప్ ప్లేయర్ల రేస్‌లో భారత్

### ఇప్పటి వరకూ జరిగిన మ్యాచ్‌ల్లో టాప్‌లో డకెట్



బెన్ డకెట్


రచిన్ రవీంద్రా



విరాట్ కోహ్లీ



శ్రేయస్ అయ్యర్


టామ్ లాథమ్


కేన్ విలియమ్సన్

**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ-2025 మరో 36 గంటల్లో జరిగే ఫైనల్ మ్యాచ్‌తో ముగియనుంది. ఈ నెల 9వ తేదీన జరిగే ఈ ఫైనల్ మ్యాచ్‌లో భారత్, న్యూజిలాండ్ పోటీ పడనున్నాయి. ఇక ఈ రెండు జట్ల మధ్య పోటీతో ఛాంపియన్స్ ట్రోఫీ ఎవరిదో తేలిపోనుంది. దీంతో ఈ ట్రోర్నమెంట్‌లో అత్యధిక రన్స్ చేసిన ప్లేయర్ల రేసులో హీరో ఎవర నేది కూడా వెల్లడికానుంది. అయితే ఇప్పటి వరకూ జరిగిన ఈ ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో అత్యధిక రన్స్ చేసిన టాప్ ప్లేయర్లలో భారత్ ఆటగాళ్లు సైతం ఉన్నారు. అయితే ఈ టోర్నీలో అత్యధిక రన్స్ చేసిన ప్లేయర్‌గా నిలిచే ఛాన్స్ ఎవరికి ఉంద నేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటి వరకు అయితే అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్ అగ్రస్థానంలో ఉన్నాడు. 3మ్యాచ్‌ల్లో కలిపి డకెట్ 227 పరుగులు చేశాడు. అతని తర్వాత న్యూజిలాండ్ యువ సంచలనం, మన భారత సంతతికి చెందిన ఆటగాడు రచిన్ రవీంద్రా ఉన్నాడు. రచిన్ 3 మ్యాచ్‌ల్లో 226 పరుగులు చేసి సెకండ్ ప్లేస్‌లో ఉన్నాడు. రచిన్‌కు ఎలాగో టీమిండియాపై మంచి రికార్డ్ ఉండటంతో ఫైనల్ రెండు రన్స్ చేసినా డకెట్‌ను దాటేస్తాడు. కానీ మరిన్ని పరుగులు చేస్తే తన టీమ్‌లో ఉన్న ప్లేయర్లతో టీమిండియా ఆటగాళ్ల కంటే ముందు ఉంటాడు. ఇక టీమిండియా సూపర్ స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సైతం ఈ లిస్ట్‌లో దూసుకెళ్తున్నాడు. పాకిస్థాన్‌పై సెంచరీ, ఆస్ట్రేలియాపై 84 పరుగులు క్వాలిటీ ఇన్నింగ్స్‌తో ప్రస్తుతానికి కోహ్లీ 217 పరుగులతో నాలుగో స్థానంలో ఉన్నాడు. న్యూజిలాండ్‌తో ఫైనల్‌లో రచిన్ తక్కువ పరుగులకు అవుటై, అతన్ని కోహ్లీ బీట్ చేస్తే ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్‌గా కోహ్లీ నిలుస్తాడు. విరాట్ కోహ్లీ సొంత టీమ్ నుంచే గట్టి పోటీ ఉంది. అది కూడా తన తర్వాత ఆర్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ నుంచి. అయ్యర్ ఇప్పటి వరకు 4 మ్యాచ్‌ల్లో 195 పరుగులు చేశాడు. కోహ్లీ కంటే జస్ట్ 22 పరుగులు మాత్రమే వెనుకబడి ఉన్నాడు. అవి దాటి ఆ తర్వాత మరిన్ని పరుగులు చేస్తే అయ్యర్ ఫస్ట్ ప్లేస్‌కి చేరే ఛాన్స్ ఉంది. ఇక అయ్యర్ తర్వాత న్యూజిలాండ్ ఆటగాళ్లు టామ్ లాథమ్, కేన్ విలియమ్సన్ కూడా అత్యధిక పరుగులు చేసిన ఆటగాడి ప్లేస్ సాధించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. లాథమ్ 193, విలియమ్సన్ 189 పరుగులతో ఉన్నారు. సౌతాఫ్రికాతో జరిగిన సెమీ ఫైనల్‌లో కేన్ మామ సూపర్ సెంచరీతో మంచి టచ్‌లో కనిపిస్తున్నాడు. ఇండియాపై కూడా బాగా ఆడితే నంబర్ ప్లేస్ చేరుకుంటాడు.

లాస్ట్ బట్ నాట్ లీస్ట్ టీమిండియా యంగ్ గన్ శుభమ్‌మన్ కూడా ఈ లిస్ట్‌లో నేనున్నాను అంటున్నాడు. కానీ, గిల్ కచ్చితంగా ఫైనల్‌లో సెంచరీ చేస్తేనే మిగతా అందర్నీ దాటుకొని ఫస్ట్ ప్లేస్‌కి వెళ్లే అవకాశం ఉంది. గిల్ సెంచరీ చేయడంతో పాటు రచిన్, కోహ్లీ లాంటి టాప్‌లో ఉన్న ఆటగాళ్లు తక్కువ స్కోర్‌కే పరిమితం అవ్వాలి. అప్పుడే గిల్ నంబర్ వన్ ప్లేస్‌కి వెళ్తాడు. వీరే కాకుండా రోహిత్ శర్మలాంటి వాళ్లు ఏ డబుల్ సెంచరీ బాదేసి నంబర్ ప్లేస్‌లోకి వచ్చినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. ఎప్పుడు ఎవరు ఎలా ఆడతాడరో చెప్పలేం. అదే క్రికెట్‌లోని అసలు మజా.

## ఫుట్‌బాల్ దిగ్గజం

# సునీల్ ఛెత్రి యూటర్న్



**న్యూఢిల్లీ:** భారత ఫుట్‌బాల్ దిగ్గజం సునీల్ ఛెత్రి మళ్లీ టీమిండియా జెర్సీలోమెరవనున్నాడు. తన రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకుంటున్నట్లు ఈ ఫుట్‌బాల్ కింగ్ ప్రకటించాడు. ఈ విషయాన్ని ఆలిండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (ఏఐఎఫ్‌ఎఫ్) సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. 'సునీల్ ఛెత్రి జట్టులోకి తిరిగొచ్చాడు. భారత ఫుట్‌బాల్ దిగ్గజం, కెప్టెన్ సునీల్ ఛెత్రి మార్చిలో ఫిఫామ్యాచ్‌లు ఆడేందుకు సిద్ధమవుతున్నాడు అని ఏఐఎఫ్‌ఎఫ్ తమ సోషల్ మీడియా ఖాతాల్లో పేర్కొంది. కాగా 40 ఏళ్ల సునీల్ ఛెత్రి గతేడాది జూన్‌లో అంతర్జాతీయ ఫుట్‌బాల్ కెరీర్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. ఇంటర్నేషనల్ కెరీర్‌కు వీడ్కోలు పలికినా, ఇండియన్ సూపర్ లీగ్‌లో కొనసాగుతున్నాడు. తాజా సీజన్‌లో అతను 12 గోల్స్ నమోదు చేశాడు. అత్యుత్తమ ఫామ్‌లో ఉన్న9 సునీల్ ఛెత్రి ఏఐఎఫ్‌ఎఫ్ విజ్ఞప్తి మేరకు రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇక 2005లో అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లోకి అరంగేట్రం చేసిన సునీల్ ఛెత్రీ.. 151 మ్యాచ్‌ల్లో 94 గోల్స్ నమోదు చేశాడు.

## మహిళల ప్రీమియర్ లీగ్‌లో..

# ప్లే ఆఫ్స్‌కు చేరువైన ముంబై



**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్ 2025లో ముంబై ఇండియన్స్ నాలుగో విజయాన్ని నమోదు చేసింది. గురువారం యూపీ వారియర్స్‌తో జరిగిన మ్యాచులో 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో ప్లే ఆఫ్స్‌కు మరింత చేరువైంది. ఇక హ్యాట్రిక్ ఓటములు నమోదు చేసిన యూపీ వారియర్స్ ప్లే ఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. లక్నోలోని ఏకనా స్టేడియంలో జరిగిన ఈ మ్యాచులో టాస్ గెలిచిన ముంబై ఇండియన్స్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. దీంతో మొదట బ్యాటింగ్‌కు దిగిన యూపీ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 150 పరుగులు చేసింది. జార్జియా వోల్ (33 బంతుల్లో 55; 12 ఫోర్లు) డబ్ల్యూ పీఎల్లో తొలి అర్ధశతకంతో ఆకట్టుకోగా, గ్రేస్ హ్యారిస్ (28; 3 ఫోర్లు, 1 సిక్స్), కెప్టెన్ దీప్తిశర్మ (27; 2 ఫోర్లు) ఫర్వాలేదనిపించారు. కిరణ్ నవ్గిరె (0), షినెల్ హెన్రీ (6), శ్వేత సెహ్రావత్ (0), ఉమా ఛెత్రీ (1) విఫలమయ్యారు. ముంబై ఇండియన్స్ బౌలర్లలో అమేలియా కెర్ 38 పరుగులిచ్చి 5 వికెట్లతో అదరగొట్టగా, ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ హేలీ మాథ్యూస్ (2 వికెట్లు; 68 పరుగులు) ఆల్రౌండ్ ప్రదర్శనతో మెరిపించింది. ఓపెనర్లు రాణించడంతో ఒక దశలో 7.5 ఓవర్లలో 74 పరుగులు చేసిన వారియర్స్ ఆ తర్వాత అదే జోరు కొనసాగించలేకపోయింది. అమేలియా విజృంభణతో వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయ బ్రంట్ (23 బంతుల్లో 37; 7 ఫోర్లు) రాణించారు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 58 బంతుల్లోనే 92 పరుగులు జోడించడంతో ముంబై సునాయాసంగా లక్ష్యాన్ని ఛేదించింది.



# మహిళల వన్డేలో .. న్యూజిలాండ్ విక్టరీ

## 78 పరుగుల తేడాతో శ్రీలంకపై గెలుపు

**న్యూఢిల్లీ:** మహిళల వన్డేలో సొంత గడ్డమీద న్యూజిలాండ్ శ్రీలంకను చిత్తుగా ఓడించి. న్యూజిలాండ్, శ్రీలంక మహిళా జట్ల మధ్య ఇవాళ శుక్రవారం వన్డే మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో శ్రీలంకను 78 పరుగుల తేడాతో న్యూజిలాండ్ చిత్తు చేసింది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ మిడిలార్డర్ బ్యాటర్ మ్యాడీ గ్రీన్ అద్భుత సెంచరీతో (100) కదం తొక్కడంతో నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 245 పరుగులు చేసింది. న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో గ్రీన్ మినహా ఎవరూ పెద్ద స్కోర్లు చేయలేకపోయారు. జార్జియా ప్లిమ్మర్ 28, ఇసబెల్లా గేజ్ 19, జెస్ కెర్ 38, పోల్లీ ఇంగ్లిస్ 34 (నాటౌట్) పరుగులు చేశారు. ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ 46 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. కెప్టెన్ సూజీ బేట్స్ 5, ఎమ్మా మెకిలియోడ్ 6, బ్రూక్ హ్యాల్లీడే 6 పరుగులకు ఔటయ్యారు. ఈ దశలో జార్జియా ప్లిమ్మర్ కొద్దిసేపు సంయమనంతో బ్యాటింగ్ చేసింది. తదుపరి ప్లిమ్మర్ 54 బంతులు ఎదుర్కొని 28 పరుగులు చేసి ఔటైంది. అనంతరం గ్రీన్, గేజ్, కెర్, ఇంగ్లీస్ సహకారంతో సెంచరీ పూర్తి చేసుకుంది. అయితే తదుపరి గ్రీన్ చివరి బంతికి రనౌటైంది. లంక బ్యాటర్లలో చమారి ఆటపట్టు 2 వికెట్లు పడగొట్టగా, అచిని కులసూరియ, ఇనోషి ప్రియదర్శిని, కవిశ దిల్హరి తలో వికెట్ దక్కించుకున్నారు. దీంతో 246 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన శ్రీలంక 46.4 ఓవర్లలో 167 పరుగులకే చాప చుట్టేసి ఓటమిపాలైంది. కివీస్ బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేసి శ్రీలంక బ్యాటింగ్ లైనప్‌ను కుప్పకూల్చారు. హన్నా రోవ్ 4, బ్రీ లింగ్, ఏడెన్ కార్సన్ 2, సూజీ బేట్స్ ఓ వికెట్ తీశారు. జెస్ కెర్ వికెట్ తీయకపోయినా అత్యంత పొదుపుగా బౌలింగ్ చేసింది. శ్రీలంక ఇన్నింగ్స్‌లో హర్షిత సమరవిక్రమ (59) ఒక్కరే అర్ధ సెంచరీతో రాణించారు. కవిష దిల్హరి 25, నీలాక్షి డిసిల్వ 20, అనుష్క సంజీవని 13 (నాటౌట్), కుగంధిక కుమారి, కెప్టెన్ ఆటపట్టు తలో 11 పరుగులు చేశారు. మనుడి ననయక్కార, ఇనోషి ప్రియదర్శిని డకౌట్లు కాగా, మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితమయ్యారు. ఈ గెలుపుతో న్యూజిలాండ్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది.

## ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్‌లో..

# భారత్‌కు తొలి ఓటమి

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ మాస్టర్స్ టీ20 లీగ్‌లో ఇండియా మాస్టర్స్ జోరుకు ఆస్ట్రేలియా మాస్టర్స్ కళ్లెం వేసింది. వడోదర వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో 95 పరుగుల తేడాతో భారత్ ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో వికెట్ నష్టానికి 269 పరుగుల భారీ స్కోర్ సాధించింది. ఆసీస్ బ్యాటర్లలో కెప్టెన్ షేన్ వాట్సన్, స్టార్ బ్యాటర్ బెన్ డంక్ విధ్వంసకర సెంచరీలతో చెలరేగారు. భారత బౌలర్లను ఊచకోత కోశాడు. ఈ దిగ్గజ క్రికెటర్లు ఇద్దరూ రెండో వికెట్‌కు 236 పరుగుల ఆజేయ భాగస్వామ్యం నెలకొల్పారు. ఇక భారత బౌలర్లలో పవన్ నేగి ఒక్కడే ఓ వికెట్ పడగొట్టాడు. మిగిలిన బౌలర్లందరూ దారుణంగా విఫలమయ్యారు. అనంతరం 270 పరుగుల భారీలక్ష ్యంతో బరిలోకి దిగిన భారత్ నిర్ణీత ఓవర్లలో 174 పరుగులకు ఆలౌటైంది. భారత బ్యాటర్లలో కెప్టెన్ సచిన్ టెండూల్కర్ అద్భుతమైన హాఫ్ సెంచరీతో చెలరేగాడు. మాస్టర్ బ్లాస్టర్ క్రీజులో ఉన్నంతసేపు తన ట్రేడ్ మార్క్ షాట్లతో అభిమానులను అలరించాడు..369సచిన్ కేవలం 33 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లతో 64 పరుగులు చేసి ఔటయ్యాడు. ఆతర్వాత యూసఫ్ పఠాన్ 25 పరుగులు చేయగా, మిగితా బ్యాటర్లంతా పేలవ ప్రదర్శన చేశారు.

# వాణిజ్యం

# నయారా 2.59 కోట్ల షేర్ల బైబ్యాక్..

**ముంబై, మార్చి 7:** ప్రైవేట్ రంగంలోని దిగ్గజ చమురు మార్కెటింగ్ కంపెనీల్లో ఒకటైన నయారా ఎనర్జీ కీలక ప్రకటన చేసింది. తన మైనార్టీ వాటాదారుల నుంచి షేర్ల బైబ్యాక్ చేయనున్నట్లు తెలిపింది. దాదాపు 2.59 కోట్ల షేర్లను తిరిగి కొనుగోలు (బైబ్యాక్) చేయనున్నట్లు తెలిపింది. ఇందు కోసం ఒక్కో షేరుకు రూ.731 చొప్పున చెల్లిస్తామని ఆఫర్ ఇచ్చింది. మైనార్టీ వాటాదారులకు తమ వాటాదారులకు ఇది మంచి అవకాశంగా కంపెనీ పేర్కొంది. ఎక్కువ రేటుకు తమ వాటాను విక్రయించుకునేందుకు ఇది ఒక మంచి ఛాన్స్‌గా సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఇంతకు ముందు నయారా ఎనర్జీ కంపెనీ పేరు ఎస్సార్ ఆయిల్‌గా ఉండేది. ప్రస్తుతం నయారా ఎనర్జీగా చమురు మార్కెటింగ్ రంగంలో తమ వ్యాపార విస్తరణ వేగవంతం చేసింది. ఈ కంపెనీకి దేశవ్యాప్తంగా ప్రముఖ నగరాల్లో పెట్రోల్ బంకులు ఉన్నాయి. ఈ కంపెనీ షేర్లు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్, జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో ట్రేడ్ అయ్యేవి. అయితే, 2016 ఫిబ్రవరి 17వ తేదీన ఈ రెండు ఎక్స్ఛేంజీల నుంచి ఈక్విటీ షేర్లను స్వచ్ఛందంగా కంపెనీ డీలిస్ట్ చేసింది. అంటే ప్రస్తుతం నయారా ఎనర్జీ అన్‌లిస్టెడ్ కంపెనీల జాబితాలో ఉంటుంది. ప్రస్తుతం ప్రకటించిన షేర్ల బైబ్యాక్ పాలసీ మైనార్టీ వాటాదార్లు తమ వాటా విక్రయించి, కంపెనీ నుంచి బయటకు వెళ్లే అవకాశాన్ని కల్పిస్తుందని నయారా ఎనర్జీ తెలిపింది. ఇందు కోసం మొత్తం 2,59,08,262 షేర్లను తిరిగి కొనుగోలు చేస్తామని తెలిపింది. ఒక్కో షేరుకు రూ. 731 చొప్పున వెచ్చించి కొనుగోలు చేయనున్నట్లు పేర్కొంది. 2025, మార్చి 3వ తేదీన నయారా ఎనర్జీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఈ షేర్ల బైబ్యాక్ కోసం కంపెనీ దాదాపు రూ.1894 కోట్ల వరకు వెచ్చించాల్సి రావచ్చని సంస్థ సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. అయితే, ఈ కంపెనీ స్టాక్ మార్కెట్లలో ఉండదు. ప్రస్తుతం కంపెనీలో పెట్టుబడులు పెట్టిన మైనార్టీ షేర్ హోల్డర్ల నుంచి షేర్లు కొనుగోలు చేయనుంది.




# ఓపెన్‌ఏఐ నుంచి ఏఐ ఏజెంట్స్..

**ముంబై, మార్చి 7:** చాట్‌జీపిటి మాతృ సంస్థ ఓపెన్‌ఏఐ త్వరలో మరిన్ని ఏఐ ఏజెంట్లను తీసుకురానుంది. ఏఐ ఏజెంట్ సేవల్ని ఇప్పటికే పరిచయం చేసిన సంస్థ, ఈ సారి కొత్త తరహా ఏఐ ఏజెంట్లను తీసుకొస్తోంది. అయితే ఇప్పటికే అందిస్తున్న ఏఐ సంస్థ మూడు రకాల ఏఐ ఏజెంట్లను తీసుకురావాలని భావిస్తోంది. ఇందులో ఒక ఏఐ ఏజెంట్ సంస్థలో కీలక వ్యక్తిగా వ్యవహరిస్తుంది. సంబంధిత అంశంపై లోతైన జ్ఞానం కలిగి ఉంటుంది. విమర్శనాత్మక ఆలోచన, వ్యూహాత్మక ప్రణాళిక, సొంతంగా నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం దీని సొంతం. ఈ ఏజెంట్ ధర నెకు రూ.1.74 లక్షలుగా ఉంటుందని తెలుస్తోంది. సాఫ్ట్‌వేర్ డెవలపర్‌గా పనిచేసే మరో రకం ఏఐ ఏజెంట్ ప్రస్తుతం అభివృద్ధి దశలో ఉన్నట్లు తెలిసింది. దీని ధర నెలకు రూ.8.7 లక్షలుగా ఉండనుంది. కోడింగ్, డీబగ్గింగ్, బగ్ ఫిక్సింగ్, కోడ్ డెవలప్‌మెంట్ వంటి విధులను ఈ ఏజెంట్ నిర్వర్తిస్తుంది. అయితే ఇదే సామర్థ్యంతో అమెరికాకు చెందిన టెక్ కంపెనీ కాగ్నిషన్‌కు చెందిన కృత్రిమ మేధ ఆధారంగా రూపొందించిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ 'డెవిన్' సబ్‌స్క్రిప్షన్ ధర రూ.45,500 కంటే చాలా ఎక్కువ. ఇక మూడో రకం ఏఐ ఏజెంట్ పిహెచ్‌డి స్థాయి పరిశోధన చేసే సామర్థ్యంతో వస్తోంది. దీని ధర నెలకు 20వేల డాలర్లు. అంటే మన దేశ కరెన్సీ ప్రకారం అక్షరాలా రూ.17 లక్షలుగా ఉండనుందని తెలిసింది. మరో వైపు గూగుల్ తన జెమినీ డీప్ రీసెర్చ్ ఫీచర్‌ని అందిస్తోంది. ఒక అంశాన్ని పరిశీలించి సమగ్రంగా నివేదికలు రూపొందిస్తుంది. నెలకు రూ.1950 చెల్లించి జెమిని అడ్వాన్స్‌డ్ ప్లాన్‌ను వాడుతున్న వారికి ఈ సదుపాయం లభిస్తుంది. ఓపెన్ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ల మాదిరిగా కాకుండా, కంపెనీల కోసం వీటిని ప్రత్యేక ధరలో తీసుకురావాలని చూస్తోందని తెలిసింది. నిర్దిష్టమైన విభాగంలో ప్రత్యేక నైపుణ్యం కలిగిన ఈ ఏజెంట్లను వినియోగించాలంటే ధర కాస్త ఎక్కువ వెచ్చించాల్సి ఉంటుందని నివేదికలు పేర్కొంటున్నాయి.



# రూ.1,100 కోట్ల లాభం: ఓయో అంచనా

**న్యూఢిల్లీ, మార్చి 7:** రానున్న ఆర్థిక సంవత్సరం 2025-26లో రూ.1,100 కోట్ల నికర లాభం ఆర్జించగలమని ట్రావెల్ టెక్ స్టార్టప్ ఓయో అంచనా వేసింది. ఈ బాటలో రూ.2వేల కోట్ల నిర్వహణ లాభం (ఇబిటా) సాధించగలమని భావిస్తున్నట్లు యూనికార్న్ సంస్థ ఓయో వ్యవస్థాపకుడు రితేష్ అగర్వాల్ పేర్కొన్నారు. ఇందుకు ఆదాయంలో వృద్ధి దోహదపడగలదని అభిప్రాయపడ్డారు. ఇటీవల కొనుగోలు చేసిన మోటెక్ 6 తాజా అంచనాలకు దన్నుగా నిలవనున్నట్లు తెలియచేశారు. ఈ కాలంలో మోటెల్ 6 ఇబిటా రూ.630 కోట్లకు చేరగలదని ఓయో ఊహిస్తోంది. ఓయో కొనుగోలు చేశాక తొలిసా మోటెక్ 6 పూర్తి యేడాది పనితీరును వెల్లడించనుంది. వెరసి ఓయో సంయుక్త ఇబిటారూ.2వేల కోట్లను తాకను న్నట్లు సంబంధిత వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ యేడాది మూడవ త్రైమాసికంలో ఓయో రూ.166 కోట్ల నికర లాభం ఆర్జించింది. గతేడాది ఇదే కాలంలో నమోదైన రూ.25 కోట్లతో పోలిస్తే నికర లాభం ఆరు రెట్లు పెరిగింది. వెరసి ఈ ఆర్థిక సంవత్సరం తొలి 9 నెలల్లో రూ.457 కోట్ల నికర లాభం ప్రకటించింది. గతేడాది ఇదే కాలంలో రూ.111 కోట్ల నష్టం ప్రకటించింది.




# డిబిఎస్ గ్రూప్ హోల్డింగ్స్ సిఇఒ వేతనం రూ.115 కోట్లు

**ముంబై, మార్చి 7:** డిబిఎస్ గ్రూప్ హోల్డింగ్స్ లిమిటెడ్ భారత సంతతికి చెందిన సీఈవో పియూష్ గుప్తా జీతం గత సంవత్సరం 56 శాతం పెరిగి 2024లో 17.58 మిలియన్ డాలర్లు సింగపూర్ డాలర్లకు చేరుకుంది. దీని ధర భారత కరెన్సీలో రూ.115 కోట్లు. నవంబర్ 2009 నుండి డీబీఎస్ గ్రూప్‌తో అనుబంధం కలిగి ఉన్న పియూష్ గుప్తా ఈ నెలలో తన పదవిని వీడుతున్నారు. ఆయన స్థానంలో కొత్త సీఈవోగా టాన్‌సు షాన్ నియమితులయ్యారు. 2023లో డిజిటల్ బ్యాంకింగ్ అవకతవకల కారణంగా అతని జీతం 27 శాతం తగ్గి సింగపూర్ 11.2 మిలియన్ డాలర్లకు చేరుకుంది. బ్యాంక్ రికార్డు పనితీరు కారణంగా అతని జీతం 2022లో సింగపూర్ 15.4 మిలియన్ డాలర్లు నుండి 2024లో 14 శాతం పెరుగుతుంది. అద్భుతమైన పనితీరు, సాంకేతికతలో గణనీయమైన మెరుగుదల కారణంగా బోర్డు ఈ అంచనా వేసిందని డీబీఎస్ బ్యాంక్ తన నివేదికలో తెలిపింది. 2024 సంవత్సరానికి పియూష్ గుప్తా జీతం ప్యాకేజీలో 6.6 మిలియన్ సింగపూర్ డాలర్ల నగదు బోనస్, ప్రత్యేక బహుమతిగా 2.5మిలియన్ సింగపూర్ డాలర్లు ఉన్నాయి. దీనితో అతను ప్రపంచంలోనే రెండవ అత్యధిక జీతం పొందుతున్న బ్యాంకర్ అయ్యాడు. మొదటి పేరు స్టాండర్డ్ చార్టర్డ్ సీఈవో బిల్ వింటర్స్ పేరు మీద వచ్చింది. ఆయన 2024లో 3.8 మిలియన్ డాలర్లు సంపాదించారు. గత 15 సంవత్సరాలలో డీబీఎస్ బ్యాంక్ మార్కెట్ క్యాప్ విపరీతంగా పెరిగింది. 2009లో బ్యాంక్ మార్కెట్ క్యాప్ 35 బిలియన్ సింగపూర్ డాలర్లు కాగా, 2024 నాటికి ఇది 124 బిలియన్ సింగపూర్ డాలర్లకు పెరుగుతుందని అంచనా. దీనితో ఇది 100 బిలియన్ డాలర్ల మార్కును దాటిన సింగపూర్ లిస్టెడ్ కంపెనీల జాబితాలో చేరింది. పియూష్ గుప్తా ప్రకారం.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) వేగంగా మానవుల స్థానాన్ని భర్తీ చేస్తున్నందున రాబోయే మూడు సంవత్సరాలలో బ్యాంక్ 4,000 మంది కాంట్రాక్ట్, తాత్కాలిక ఉద్యోగులను తగ్గించాలని యోచిస్తోంది. 2024లో బ్యాంక్ సిఇఒ జీతం పెరగడమే కాకుండా, సీనియర్ మేనేజ్‌మెంట్ జీతం కూడా 93.8 మిలియన్ సింగపూర్ డాలర్లకు చేరుకుందని నివేదికలు చెబుతున్నాయి.



# 100 రైల్వే స్టేషన్లలో స్విగ్గీ ఫుడ్ డెలివరీ సేవలు

**న్యూఢిల్లీ, మార్చి 7:** ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ, రైళ్లలో ఆహారాన్ని అందించే సదుపాయాన్ని మరిన్ని స్టేషన్లకు విస్తరించింది. ఐఆర్‌సిటిసితో కలిసి ఇప్పటికే పలు చోట్ల ఈ సేవలు అందిస్తున్న విషయం విదితమే. తాజాగా ఆ సంఖ్యను 20 రాష్ట్రాల పరిధిలోని 100 స్టేషన్లకు విస్తరించింది. రానున్న రోజుల్లో మరిన్ని చోట్ల ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తెస్తామని ఆ కంపెనీ ఒప్రకటనలో తెలిపింది. భారర సంస్కృతిలో రైల్వే ప్రయాణం అంతర్భాగం. ప్రయాణం సౌకర్యవంతం కావడంలో ఆహారం తప్పనిసరి. ఇందులో భాగంగానే ప్రయాణికులకు ఆహారాన్ని అందించేందుకు 100 స్టేషన్లకు సేవలు విస్తరించాం అని స్విగ్గీ ఫుడ్ మార్కెట్ ప్లేస్ వైస్ ప్రెసిడెంట్ దీపక్ మాలూ తెలిపారు. రైల్వే ప్రయాణికులకు ఆహార పదార్థాలను అందించేందుకు ఐఆర్‌సిటిసితో 2024 మార్చిలో స్విగ్గీ ఒప్పందం కుదుర్చుకుంది. తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన పాయింట్లలో ఫుడ్ డెలివరీ చేస్తోంది. మరో ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో కూడా ఇదే తరహా సేవలను రైల్వే స్టేషన్లలో అందిస్తోంది. ప్రస్తుతం ఈ రెండు ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లు కలిపి రోజుకు సుమారు లక్షలకుపైగా ఆర్డర్లు డెలివరీ చేస్తున్నట్లు అంచనా.




# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 7:** రెండ్రోజుల వరుస లాభాల తర్వాత దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం ఫ్లాట్‌గా ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు మన మార్కెట్లపైనా ప్రభావం చూపాయి. దీంతో ఉదయం ఓ మెస్తరు లాభాల్లో కదలాడిన సూచీలు చివరికి పోగొట్టుకున్నాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ 3శాతం లాభపడగా, ఐటి, ప్రైవేటు బ్యాంకు స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలను పడేశాయి. మిడ్‌క్యాప్ షేర్లు స్వల్ప నష్టాల్లో ట్రేడవగా, స్మాల్‌క్యాప్ షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. నిఫ్టీ 22,550 పాయింట్ల ఎగువన ముగిసింది. ఇంట్రాడేలో 74,586.43 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరిన సూచి, చివరికి 7.51 పాయింట్లు నష్టపోయి 74,332.58 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 7.80పాయింట్లు పెరిగి 22,552 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో విలువ 22 పైసలు పెరిగి రూ.86.90 వద్ద ఉంది. రిలయన్స్ ఇండస్ట్రీస్, నెస్లే ఇండియా, టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. జొమాటో, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎన్‌టిపిసి, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.